# భవిష్యత్ ప్రజాపాలన

మా వార్త రేపటి భవిష్యత్తుకు నిదర్శనం

తెలుగు దినపత్రిక

bhavishyatprajapalana.in / epaper.bhavishyatprajapalana.in

ASN NEWS

ఎడిటర్ : చిట్ల విజయ్‌కుమార్ రెడ్డి తెలంగాణ - రంగారెడ్డి సంపుటి : 01 సంచిక : 208 గురువారం , ఆగస్టు 27, 2026 , పేజీలు - 12 వెల : 1 /-


పెట్టుబడులను ఆకర్షించేలా

## ఇన్వెస్ట్ తెలంగాణ

నిపుణులతో కమిటీల ఏర్పాటు

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



2లో

## కెఎన్‌ఎస్ యూతో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఎంఓయూ

- మంత్రి వాకిటి శ్రీహరికి సీఎం అభినందనలు



**హైదరాబాద్,ఆగస్టు 26 :** యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ, ప్రపంచంలోనే అత్యున్నత పని తీరు కలిగిన క్రీడలకు ప్రముఖ సంస్థల్లో ఒకటైన కొరియా నేషనల్ స్పోర్ట్ యూనివర్సిటీ (కెఎన్‌ఎస్ యూ) తో ఎంఓయూ కుదుర్చుకుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన బుధవారం ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. గతంలో తన దక్షిణ కొరియా పర్యటనలో కొరియా నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీ అధ్యక్షులు మూన్ వోన్-జే తో సహా ఉన్నత ప్రతినిధి బృందాన్ని కలిశానని గుర్తు చేశారు. ప్రతిపాదిత యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, కెఎన్ ఎస్ యూమధ్య భాగస్వామ్యం కోసం తాము వివరంగా చర్చించినట్టు తెలిపారు. ఈ భాగస్వామ్యం ఇప్పుడు కేవలం ఒక ఎంఓయూ కంటే ఎక్కువ. ఇది తెలంగాణ క్రీడా ప్రతిభకు, అథ్లెట్ శిక్షణ, స్పోర్ట్స్ సైన్స్,

మిగతా2లో...



2లో

## నేపాల్‌లో ఆకస్మిక వరదలు

- వరదల్లో వందలాది మంది గల్లంతు
- అందులో 105 మంది భారతీయులున్నట్లు అంచనా
- టిబెట్‌లో భారీ వర్షాలతో ఉప్పొంగిన కోశీనది
- బురదమయంగా మారిన కొండతీర ప్రాంతం

## ఉత్కంఠ రేపుతున్న కాంగ్రెస్ రాజకీయాలు

- భట్టితో కొండా మురళి, రాజగోపాల్ భేటీ
- మామూలుగానే కలిశామని వ్యాఖ్యలు
- సుష్మిత వ్యాఖ్యలతో సంబంధం లేదన్న కొండా మురళి



**హైదరాబాద్,ఆగస్టు 26 :** కాంగ్రెస్‌లో రాజకీయాలు ఉత్కంఠ రేపుతున్నా యి. క్రమశిక్షణ కమిటీ నివేదిక అందిన తరవాత కొండామురళి రంగంలోకి దిగారు. నేరుగా ఆయన డిప్యూటి సిఎం భట్టిని కలిశారు. అయితే సుస్మిత చేసిన వ్యాఖ్యలపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో తాను ఎలాంటి చర్చ చేయలేదని కాంగ్రెస్ నేత కొండా మురళి స్పష్టం చేశారు. అయితే, సుస్మిత వ్యాఖ్యలు ఆమె వ్యక్తిగతమని కొండా సురేఖ స్పష్టం చేశారు. తాము కాంగ్రెస్‌ను వీడేది లేదని మంత్రి కొండా సురేఖ భర్త , ఆ పార్టీ నేత కొండా మురళి అన్నారు. ప్రజాభవన్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, కొండా మురళి సమావేశమయ్యారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న తాజా పరిణామాల మిగతా2లో...

## ఇందిరమ్మ ఇండ్లు.. ఫైనల్ బిల్లులను మేమే చెల్లిస్తాం: పొంగులేటి



**హైదరాబాద్,ఆగస్టు 26 :** పేదవాడి సొంతింటి కలను సాకారం చేయడంలో కేంద్ర ప్రభుత్వం సహకరించక పోయినా రాష్ట్ర ప్రజా ప్రభుత్వం వెనక్కి తగ్గదని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల పథకానికి కేంద్రం నుంచి మిగతా2లో...

## కోదాడ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

ఆగివున్న లారీని

ఢీకొన్న ట్రావెల్ బస్సు

ప్రమాదంలో ఆరుగురు ప్రయాణికుల దుర్మరణంమృతులంతా ఎపికి చెందిన వారిగా గుర్తింపు - ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి

వ్యక్తం చేసిన సిఎం రేవంత్

తక్షణ సహాయక చర్యలకు ఆదేశం...



2లో



2లో

## వృద్ధులు లక్ష్యంగా సైబర్ మోసాలు

- సోషల్ ఇంజనీరింగ్ నాటకాలకు తెర
- అప్రమత్తంగా ఉండాలన్న సిపి సజ్జన్నార్


## నిజామాబాద్‌లో ఘనంగా మిలాద్ ఉన్ నబీ ఉత్సవాలు

- కులమతాలకు అతీతంగా ఐక్యంగా ముందుకు సాగాలి
- గంగా జమునా తహజీబ్‌ను కాపాడాలి
- ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ , టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్



**నిజామాబాద్, ఆగస్టు 26 :** నిజామాబాద్‌లో ఘనంగా మిలాద్ ఉన్ నబీ ఉత్సవాలు జరిగాయి. కులమతాలకు అతీతంగా ఐక్యంగా ముందుకు సాగాలని, గంగా జమునా తహజీబ్‌ను కాపాడాలని పిలుపునిచ్చారు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్. ఉత్సవాల్లో భాగంగా ఖిలా రోడ్డు నుంచి ప్రారంభమైన మిలాద్ ఉన్ నబీ ర్యాలీ ఉత్సాహభరితంగా కొనసాగింది. అనంతరం ఖిలా రోడ్డు, నెహ్రూ పార్క్‌లో ఏర్పాటు చేసిన సభలో మహమ్మద్ అలీ షబ్బీర్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలిపిన షబ్బీర్ అలీ, మహేష్ కుమార్ గౌడ్‌లు మహమ్మద్ ప్రవక్త బోధించిన ప్రేమ, శాంతి, సోదరభావం, మానవత్వం వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. మతాల మధ్య ఐక్యతే తెలంగాణ బలం: సభలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ. మనిషిని మనిషిగా గౌరవించడం, ప్రేమించడం, కష్టాల్లో ఒకరికొకరు అండగా నిలవడమే నిజమైన మానవత్వం అని అన్నారు. కులం, మతం, ప్రాంతం పేరుతో మనుషుల మధ్య విభేదాలు

మిగతా2లో...



## అమెరికా ఘోర రోడ్డు ప్రమాదం

చెట్టును ఢీకొన్న కారు....ముగ్గురు దుర్మరణం

నిజామాబాద్‌కు చెందిన నవీన్ ఉన్నట్లు సమాచారం

**నిజామాబాద్, ఆగస్టు 26 :** అమెరికాలోని ఫ్లోరిడాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తెలుగు యువకుడు మృతిచెందాడు. మృతుడిని నిజామాబాద్‌లోని గోపన్‌పల్లికి చెందిన రాహుల్‌గా గుర్తించారు. బుధవారం తెల్లవారు జామున 3 గంటలకు కుటుంబసభ్యులకు

మిగతా2లో...

## 22ఎను వెంటనే తొలగించాలి

లేకుంటే సచివాలయం ముట్టడిస్తాం

భూకబ్జాల హైదరాబాద్ బ్రాండ్‌కు దెబ్బ

రేవంత్ ప్రభుత్వం భూ అమ్మకాలతో బిజీ

బిఆర్‌ఎస్ నేత హరీస్ రావు విమర్శలు



2లో

గురువారం , ఆగస్టు 27 , 2026

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక



# నేపాల్‌లో ఆకస్మిక వరదలు

**ఖాట్మండు ఆగస్టు 26 :** నేపాల్‌లో మెరుపు వరదలు భీభత్సం సృష్టించడంతో భారీగా ఆస్తి, ప్రాణనష్టం జరిగింది. ఈ ఘటనలో కనీసం 95 మంది మృతి చెందినట్టు నిర్ధారణ కాగా, 400 మందికి పైగా గల్లంతయ్యారు. వీరిలో కనీసం 133 మంది భారతీయులున్నారు. అనేక భవనాలు, వాహనాలు, ప్రాజెక్టులు కొట్టుకుపోయాయి. బురదలో ఇంకా అనేక మంది కూరుకుపోయినట్టు అంచనా వేస్తున్నారు. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. అయితే, భూకంపం, ఆపై కొండచరియలు విరిగిపడటంతోనే భోటెకోశీ నది ప్రళయానికి కారణమని నేపాల్ విదేశాంగ శాఖ శిశిర్ ఖనాల్ వెల్లడించింది. ఉదయం ఎనిమిదిన్నర గంటల సమయంలో భూకంపం వచ్చిందని, దాంతో భారీగా కొండచరియలు విరిగిపడ్డాయని చెప్పారు. నదీ ప్రవాహానికి కొండచరియలు అడ్డుపడటం ఆకస్మిక వరదలకు కారణమైనట్టు తెలుస్తోందని చెప్పారు. అధికారుల సమాచారం ప్రకారం, బుధవారం ఉదయం 9 గంటల సమయంలో టిబెట్ వైపు నుంచి వచ్చిన ఉధృతి భోటేకోశి నదిలోకి చేరింది. దీంతో టిమురే, స్యాఫ్రు బేస్ ప్రాంతాలు తీవ్రంగా ప్రబావితమయ్యాయి. గ్యిరాంగ్ సరిహద్దు క్రాసింగ్ సమీపంలోని టిబెట్ ప్రాంతంలో కూడా కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో పలువురు మృతి చెందగా, మరికొందరు గల్లయంతయ్యారని చైనా ప్రభుత్వ ఆధ్వర్యంలోని జిన్హువా వార్త సంస్థ తెలిపింది. నేపాల్-టిబెట్ సరిహద్దుకు చైనా వైపు ఏర్పాటు చేసిన భద్రతా కమెరాల్లో భారీగా రాళ్లు, నీటితో కూడిన వరద ప్రవాహం ఈ ప్రాంతాన్ని ముంచెత్తడానికి కొన్ని క్షణాల ముందు ప్రజలు పరుగులు తీస్తున్న దృశ్యాలు నమోదయ్యాయి. అనంతరం ఆ వరద భవానాలు, వాహనాలను ధ్వంసం చేసిన పలువురు ప్రాణాలను బలిగొంది.కొండ చరియలు విరిగిపడడానికి కచ్చితమైన కారణం ఇంకా తెలియనప్పటికీ.. జర్మన్ రీసెర్ట్ సెంటర్ ఫర్ జియోసైన్స్ (జీఎఫ్‌జడ్) ఆసక్తికరమైన విషయం వెల్లడించింది. భద్రతా కెమెరాలో దృశ్యాలు కనిపించిన సమయానికి సుమారు ఏడు నిమిషాలకు ముందు 4.4 తీవ్రతో భూము కంపించినట్టు జీఎఫ్‌జడ్ తెలిపింది. భూకంపం అనంతరం కొండచరియలు విరిగిపడటం, టిబెట్ నుంచి వచ్చిన ఉధృతి భోటెకోశి నదిలోకి చేరడంతో నేపాల్‌లో భారీ విలయం సంభవించిందని చెబుతున్నారు. మెరుపు వరదలకు సంబంధించి ముందస్తు వార్నింగ్ ఇవ్వడంలో చైనా విఫలమైందనే ఆరోపణలు నేపాల్‌లో వినిపిస్తున్నాయి.

# ఉత్కంఠ రేపుతున్న కాంగ్రెస్ రాజకీయాలు

(మొదటి పేజీ తరువాయి)

నేపథ్యంలో కీలక నేతలు భేటీ కావడం సర్వత్రా ఆసక్తికరంగా మారింది. ఇప్పుడే వీరంతా ఎందుకు భేటీ అయ్యారన్నది చర్చ జరుగుతోంది. అనంతరం కొండా మురళి మీడియాతో మాట్లాడారు. కొండా సురేఖ అంశం, తాజా రాజకీయ పరిణామాలపై ఈ సమావేశంలో చర్చించలేదు. సోనియాగాంధీ, రాహుల్, ప్రియాంకపై సంపూర్ణ విశ్వాసం ఉంది. మా కుమార్తె సుస్మిత వ్యాఖ్యలతో మాకు సంబంధం లేదు. నా బిడ్డ వ్యాఖ్యలు చేసింది. ఎ-లాన్-బి ఏమిటో నాకు తెలియదు. మంత్రి సురేఖ మంగళవారం వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. నేడు కూడా మరో కార్యక్రమానికి హాజరయ్యారు. క్రమశిక్షణ కమిటీ నిర్ణయం వెలువడే వరకు ఏమీ మాట్లాడను' అని కొండా మురళి వ్యాఖ్యానించారు. సుస్మితకు స్వతంత్రంగా తన అభిప్రాయాలను వ్యక్తం చేసే హక్కు ఉందని తెలిపారు. ఆమె వ్యాఖ్యలపై ప్రశ్నించే హక్కు తమకు లేదన్నారు. సుస్మిత తనకు నచ్చినట్లు తాను ఉంటుందని, ఎవరి అభిప్రాయాలు వారికి ఉంటాయని కొండా మురళి పేర్కొన్నారు. ఆమె చేసిన వ్యాఖ్యలు పూర్తిగా వ్యక్తిగతమని అన్నారు. 'మా బిడ్డ చేసిన వ్యాఖ్యలతో మాకేం సంబంధం?' అని వ్యాఖ్యానించారు. కమిటీకి చెప్పాల్సిన విషయాలన్నీ ఇప్పటికే వివరించామని తెలిపారు. తాను కాంగ్రెస్‌లోనే కొనసాగుతానని కొండా మురళి స్పష్టం చేశారు. ఉత్తమ్ కూడా ఎలాంటి వ్యాఖ్యలు చేయకుండా వెళ్లిపోయారు. తాను సిఎంకు, పార్టీకి వ్యతిరేకంగా ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదని రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఇదిలావుంటే వరంగల్ జిల్లా పరకాలలో కొండా సురేఖ జన్మదిన వేడుకల్లో సుస్మితా పటేల్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ కాంగ్రెస్‌లో చర్చకు దారితీశాయి. సీఎం హామీలు నెరవేర్చడంలో విఫలమయ్యారని ఆమె విమర్శించారు. రేవూరి ప్రకాశ్‌రెడ్డికి పరకాల టికెట్ ఎలా ప్రకటిస్తారని ప్రశ్నిస్తూ.. తనకు టికెట్ ఇవ్వకపోతే స్వతంత్రంగా పోటీ చేస్తానని ప్రకటించారు. సుస్మిత వ్యాఖ్యలపై తెలంగాణ కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆమెపై చర్యలకు సిద్ధమవుతున్నట్లు తెలిపింది.

# నిజామాబాద్‌లో ఘనంగా మిలాద్ ఉన్ నబీ ఉత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)

సృష్టించుకోవద్దని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ సమాజం ఎప్పటి నుంచో కులమతాలకు అతీతంగా కలిసి జీవించే గొప్ప సంస్కృతిని కలిగి ఉందని, ఈ సామరస్యాన్ని భవిష్యత్ తరాలకు కూడా అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.తెలంగాణలో ప్రతి పౌరుడు ప్రశాంతంగా, గౌరవంగా జీవించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ఖిలా రోడ్డు నుంచి ప్రారంభమైన ర్యాలీలో వేలాది గా ,ముస్లిం సోదరులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్. నుడచైర్మన్ కేశ వెను, శేఖర్ గౌడ్, నరాల రత్నాకర్ ,
జావిద్ అక్రమ్, కూద్దూస్, హారున్, కార్పొరేటర్లు సజ్జాద్ రహీల్, నయీమ్ షారాన్, అబ్దుల్ కరీం, అబుద్ బిన్ హందన్, అన్వార్, మొహమ్మద్ అహ్మద్, కో ఆప్షన్ మెంబెర్ మహేందర్ సింగ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మొయిన్, మత పెద్దలు, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, కార్యకర్తలు, వివిధ వర్గాల ప్రజలు పాల్గొన్నారు.

# 22ఏను వెంటనే తొలగించాలి

**హైదరాబాద్,ఆగస్టు 26 :** కేసీఆర్ పాలన ప్రజల కేంద్రంగా సాగితే.. రేవంత్ పాలన భూముల కేంద్రంగా నడుస్తోందని మాజీ మంత్రి హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను రేవంత్ ప్రభుత్వం దెబ్బతీసిందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనలో ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ లేదని హరీశ్‌రావు విమర్శించారు. ప్రభుత్వం మెడలు వంచి బాధితులకు న్యాయం చేసే బాధ్యత తమపై ఉందని తెలిపారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సెక్షన్ 22ఏను తొలగింపజేస్తామని స్పష్టం చేశారు. మా పోరాటం ప్రజల కోసం.. రాజకీయాల కోసం కాదు అని అన్నారు. భేషరతుగా సెక్షన్ 22ఏ జాబితాలోని భూములన్నీ తొలగించకుంటే సెక్రటేరియట్ ముట్టడిస్తామని హెచ్చరించారు. పార్కులు, ప్లాట్లు, ప్రభుత్వ స్థలాలు.. ఎక్కడ భూమి కనిపిస్తే అక్కడ అమ్మేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రభుత్వ భూములన్నీ అమ్ముకుంటూ.. భావి తరాలకు జాగా లేకుండా చేస్తున్నారని హరీశ్‌రావు ఆరోపించారు. ప్రజల ఆస్తులనేమో 22-ఏ నిషేధిత జాబితాలోకి.. ప్రభుత్వ భూములనేమో రేవంత్ సోదరుల చేతుల్లోకి నెడుతున్నారని ఆక్షేపించారు. లక్షల ఎకరాల అసైన్డ్ భూములను లాక్కొని పారిశ్రామికవేత్తలకు కమీషన్లకు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. ఎప్పుడు హైడ్రా వస్తుందో.. ఎప్పుడు 22-ఏ కింద భూమి లాక్కుంటారోనని ప్రజలు భయపడుతున్నారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కోటి ఎకరాలను, హైదరాబాద్‌లోనే లక్షలాది ఆస్తులను రేవంత్ ప్రభుత్వం 22-ఏలో చేర్చిందని హరీశ్‌రావు మండిపడ్డారు. ఈ ప్రభుత్వం చేసిన తప్పుకు ప్రజలను ఆఫీసుల చుట్టూ తిప్పుతూ 30 శాతం కమీషన్లు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. సెప్టెంబర్ 7వ తేదీ నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల్లో 22-ఏ అంశంపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని అన్నారు. బ్రోకర్లకు ఎవరూ ఒక్క రూపాయి ఇవ్వొద్దని.. ప్రజల ఆస్తులను కాపాడే బాధ్యత బీఆర్ఎస్‌దేనని హరీశ్‌రావు పేర్కొన్నారు. కూకట్‌పల్లిలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో సెక్షన్ 22ఏ బాధితుల సమావేశం జరిగింది.

కేపీహెచ్‌బీ ఎస్ఆర్ఎస్ఏ కమ్యూనిటీ హాలులో జరిగిన ఈ సమావేశంలో బాధితులతో హరీశ్‌రావు ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఏ ఉద్దేశంతో సెక్షన్ 22ఏ తీసుకొచ్చిందని ప్రశ్నించారు. కేసీఆర్ పాలనలో ప్రజలు కేంద్రంగా పరిపాలన కొనసాగిందని తెలిపారు. అదే రేవంత్ పాలనలో భూములు కేంద్రంగా పరిపాలన కొనసాగుతోందని విమర్శించారు. ప్రజలకు ఏం కావాలో ఆలోచించిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. రాష్ట్రంలో ప్రతి ఇంటికీ తాగునీరు, 24 గంటల కరెంటు అందించారని అన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలని కేసీఆర్ తపన పడ్డారని చెప్పారు. కేసీఆర్ హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచారని అన్నారు. తెలంగాణను కోటి ఎకరాల మాగాణిగా మార్చారని తెలిపారు. దేశానికే తెలంగాణను అన్నపూ ర్ణగా మార్చారని పేర్కొన్నారు. ధాన్యం ఉత్పత్తిలో పంజాబ్, హరియాణాలను తలదన్ని, దేశంలోనే అగ్రగామిగా నిలిపారని గుర్తుచేశారు. పైసా పైసా కూడబెట్టి ఇల్లు కట్టుకుంటే కాజేస్తారా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. రాత్రికి రాత్రి భూములన్నీ నిషేధిత జాబితాలో పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు గుండెమీద చెయ్యేసుకుని ప్రశాంతంగా నిద్రపోయే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎప్పుడు హైడ్రా వస్తదో.. ఎప్పుడు సెక్షన్ 22ఏ వస్తదో అని భయంలో బతుకుతున్నారని తెలిపారు. కేసీఆర్ పాలనలో హైదరా బాద్‌లో అద్భుతమైన అభివృద్ధి జరిగిందని హరీశ్‌రావు కొనియాడారు. యావత్ దేశం హైదరాబాద్ వైపు చూసేలా కేసీఆర్ చేశారని అన్నారు. రేవంత్ రెడ్డి వచ్చాక హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ మంటగలిసి పోయిందని మండిపడ్డారు.

రేవంత్ రెడ్డివి తుగ్లక్ నిర్ణయాలు అని విమర్శించారు. అవసరం పడి అమ్ముకుందామంటే ఎవరైనా కొనే పరిస్థితి ఉందా అని ప్రశ్నించారు. అమెరికాలో ఉన్న మనవాళ్లు ఇక్కడ ఇండ్లు కొనడం ఆపేశారని తెలిపారు. పైసలుంటే అమెరికాలోనే పెట్టుబడులు పెట్టుకుంటున్నారని చెప్పారు.రాష్ట్రవ్యాప్తంగా కోటి ఎకరాలను సెక్షన్ 22ఏ జాబితాలో చేర్చారని హరీశ్‌రావు తెలిపారు. ఒక్క హైదరాబాద్‌లోనే లక్షలాది ఆస్తులను ఈ జాబితాలో పెట్టారని పేర్కొన్నారు. కాలనీలకు కాలనీలు 22ఏ జాబితాలోకి వెళ్లాయని అన్నారు.

# వృద్ధులు లక్ష్యంగా సైబర్ ముఠాలు

**హైదరాబాద్,ఆగస్టు 26 :** హైదరాబాద్ నగరంలో సరికొత్త హైబ్రిడ్ సైబర్ ఫ్రాడ్ ముఠాల పట్ల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాల ని సీపీ సజ్జనర్ హెచ్చరించారు. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, రద్దీగా ఉండే ఆర్టీసీ బస్సులు, బహిరంగ ప్రదేశాల్లో సీనియర్ సిటిజన్లు, సాంకేతిక పరిజ్ఞానం తక్కువగా ఉన్న అమాయకులను లక్ష్యంగా చేసుకుని ఈ ముఠాలు ఫోన్లను దొంగిలిస్తున్నట్లు తెలిపారు. స్మార్ట్‌ఫోన్లు వాడుతున్న వృద్ధులు, అమాయకులను మొ దట గుర్తిస్తారని.. స్క్రీన్ లాక్ ఎలా ఓపెన్ చేస్తున్నారో వెనుక నిలబడి నిశితంగా గమనించి అనంతరం చోరీ చేస్తున్నట్లు తమ విచారణలో తేలిందన్నారు. ఒకవేళ ఫోన్ లాక్ అయి.. పాస్‌వర్డ్ తెలియకపోతే వీరు అత్యంత చాకచక్యంగా 'సోషల్ ఇంజినీరింగ్' నాటకాలకు తెరలేపుతారని సీపీ చెప్పారు. బాధితుడు తన పోయిన ఫోన్‌కు కాల్ చేయగానే నిందితులు లిఫ్ట్ చేసి.. తాము బస్సు కండక్టర్/ డ్రైవర్ అని, ఫోన్ బస్సులో దొరికిందని చెబుతారు. వచ్చే స్టాప్‌లో ఇచ్చేస్తామని నమ్మిస్తారు. ఆ తర్వాత వివరాలు సరిచూడాలనే నెపంతో బాధితుడితోనే స్క్రీన్ లాక్ పాస్‌వర్డ్ చెప్పించుకుంటారు. మరికొన్ని సందర్భాల్లో రోడ్డుపై ఫోన్ దొరికిందని.. వేరొకరు కూడా ఆ ఫోన్ తమదే అని కెయిమ్ చేస్తున్నారని చెబుతారు. ఫోన్ మీదే అని రుజువు కావాలంటే స్క్రీన్ పాస్‌వర్డ్ చెప్పాలని నమ్మించి అన్‌లాక్ వివరాలు రాబడతారు. ఒకవేళ ఫోన్ పోయినట్లయితే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే సంబంధిత టెలికాం సర్వీస్ ప్రొవైడర్‌ను సంప్రదించి సిమ్ కార్డును బ్లాక్ చేయించాలి. వెంటనే బ్యాంక్ కస్టమర్ కేర్‌కు కాల్ చేసి నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, యూపీఐ సేవలను తాత్కాలికంగా ఫ్రీజ్ చేయించాలి. కేంద్ర ప్రభుత్వానికి చెందిన అధికారిక పోర్టల్‌లో మొబైల్ ఎఓఇఎ నంబర్ నమోదు చేసి ఫోన్‌ను వెంటనే బ్లాక్ చేయించాలి. ఒకవేళ ఖాతా నుంచి డబ్బులు కట్ అయినట్లు గుర్తిస్తే వెంటనే జాతీయ సైబర్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కు కాల్ చేయాలి. ముఖ్యంగా ఇంట్లోని యువత తమ కుటుంబాల్లోని సీనియర్ సిటిజన్లు, వృద్ధులకు ఈ తరహా సరికొత్త నేరాల పట్ల అవగాహన కల్పించి, వారు ప్రయాణాల్లో ఫోన్లు వాడేటప్పుడు అప్రమత్తంగా ఉండేలా చూసుకోవాలి' అని సీపీ సూచించారు.

# అమెరికా ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

ఈ సమాచారం అందింది. ఉన్నత చదువుల కోసం మూడు నెలల క్రితం అమెరికా వెళ్లిన కుమారుడు రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో తల్లిదండ్రులు హరిబాబు, నాగమణి కన్నీరుమున్నీరవుతున్నారు. అయితే రోడ్డు ప్రమాదంలో తెలంగాణకు చెందిన యువకులు మృతిచెందారని తెలుస్తోంది.. ఫ్లోరిడాలో చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు చనిపోయారు. మృతుల్లో నిజామాబాద్ జిల్లా నవీపేట్‌కు చెందిన రాహుల్ ఉన్నారు. రాహుల్ సుమారు మూడు నెలల క్రితమే అమెరికాకు వెళ్లాడు. ఉన్నత చదువులు లేదా ఉద్యోగం కోసం అమెరికా వెళ్లిన కొద్దికాలానికే రోడ్డు ప్రమాదంలో అతను ప్రాణాలు కోల్పోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. మంగళవారం రాత్రి మొత్తం ముగ్గురు స్నేహితులు కలిసి కారులో ప్రయాణిస్తున్నారు. ఈ క్రమంలో కారు చెట్టును ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందినట్లు రాహుల్ కుటుంబ సభ్యులకు సమాచారం అందింది. ఈ ఘటనపై స్థానిక పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. రాహుల్ మృతితో నవీపేట్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి.మూడు నెలల క్రితమే అమెరికా వెళ్లిన యువకుడు ఇలా అనూహ్యంగా మృత్యువాత పడటంతో కుటుంబ సభ్యులు, స్నేహితులు కన్నీరుమున్నీరవుతున్నారు. రాహుల్ మృతదేహాన్ని స్వస్థలానికి తీసుకువచ్చేందుకు కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది.

# కోదాడ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**సూర్యాపేట,ఆగస్టు 26 :** సూర్యాపేట జిల్లా కోదాడ మండలం ద్వార కుంట శివారులో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాద్ నుంచి ఏలూరు వెళ్తున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సు.. ఆగి ఉన్న లారీని వెనుక నుంచి ఢీ కొట్టింది. ఈ ఘటనలో ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందారు. 20 మందికి తీవ్ర గాయాల య్యాయి. ప్రమాద సమయంలో బస్సులో 42 మంది ప్రయాణికులు ఉన్నారు. మృతుల్లో ఐదుగురు మహిళలు, ఒక పురుషుడు ఉన్నారు. క్షతగాత్రులను కోదాడ ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతి చెందిన వారు ఎన్టీఆర్ జిల్లా తేలప్రోలుకు చెందిన యాసారపు చిన్ని (32), విజయవాడకు చెందిన మేరీ జ్యోత్స్న (29), నాగేంద్రబాబు (21), సురవరపు షకీనా, భావన, లక్ష్మిగా గుర్తించారు. ఐరన్ సామగ్రితో రహదారిపై ఆగి ఉన్న లారీని బస్సు వెనుక నుంచి ఢీకొనడంతో.. ఐరన్ షీట్స్ బస్సులోకి చొచ్చుకెళ్లాయి. దీంతో నిద్రమత్తులో ఉన్న ప్రయాణికుల తలలో గుచ్చుకోవడంతో ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. డ్రైవర్ నిద్రమత్తు, అతివేగమే ప్రమాదానికి కారణమని పోలీసులు భావిస్తున్నారు. ప్రమాద ఘటన తర్వాత బస్సు డ్రైవర్ మల్లికార్జున అక్కడి నుంచి పరారయ్యాడు. ఉదయం 9గంటలకు ఏలూరు చేరుకోవాల్సిన బస్సు తెల్లవారుజామున 4 గంటల సమయంలో ప్రమాదానికి గురైంది. ఆరుగురి మృతదేహాలు ప్రస్తుతం కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆదేశాలతో సూర్యాపేట కలెక్టర్, జిల్లా ఎస్పీ కోదాడ ఆసుపత్రికి చేరుకుని క్షతగాత్రులను పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు చేపట్టారు. కోదాడ వద్ద జరిగిన రోడ్డు ప్రమాద ఘటనపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని సీఎస్‌ను ఆదేశించారు. రోడ్డు ప్రమాదంలో ఆరుగురు మరణించడం పట్ల క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్టు చెప్పారు. ప్రయాణికుల భద్రతే ప్రాధాన్యతగా బస్సుల యాజమాన్యం వ్యవహరించాలని సూచించారు.

# పెట్టుబడులను ఆకర్షించేలా ఇన్వెస్ట్ తెలంగాణ

**హైదరాబాద్,ఆగస్టు 26 :** తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2026-ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్‌ను పెట్టుబడులను ఆకర్షించేలా ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. తక్షణమే ప్రత్యేక వార్ రూమ్‌ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్ కోసం అతిథులకు ఆహ్వాన పత్రాలను ఏమాత్రం ఆలస్యం చేయకుండా త్వరగా పంపించే ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. హైదరాబా ద్‌లోని మహా త్మా జోతిబా ఫూలే ప్రజాభవన్‌లో భట్టి విక్రమార్క అధ్యక్షతన మంత్రివర్గ ఉపసంఘం సమావేశాన్ని నిర్వహించారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల, ప్రభుత్వ ప్రధా న కార్యదర్శి సంజయ్ జాజు సహా పలువురు అధికారులు పాల్గొన్నారు. సీనియర్ అధికారి ఆధ్వర్యంలో ఈ వార్ రూమ్ పర్యవేక్షణ బాధ్యతలను సీఎస్ పటిష్టం చేయాలని భట్టి సూచించారు. సమ్మిట్ కోసం ఏర్పాటు చేసిన వివిధ కమిటీలలో అవసరమైన నిపుణులను కీలక అధికారులను తీసుకోవాలని ఆయన చెప్పారు. గతంలో జరిగిన గ్లోబల్ సమ్మిట్ సందర్భంగా కుదుర్చుకున్న అవగా హన ఒప్పం దాల ప్రస్తుత పురోగతిపై సమగ్ర విశ్లేషణ చేసేందుకు ప్రత్యేకంగా కమిటీకి బాధ్యతలు అప్పగిం చాలన్నారు. డిసెంబర్‌లో జరిగే సమ్మిట్ కోసం దేశీయంగా, అంతర్జాతీయంగా విస్తృతంగా రోడ్‌షో లు నిర్వహి ంచి పెట్టుబడిదారులను ఆకర్షించాలని చెప్పారు. సమ్మిట్ పనుల పురోగతిపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రోజుకు కనీసం ఒక గంట కేటాయించి రోజువారీ సమీక్షలు నిర్వహిం చాలనీ, ప్రతి కమిటీకి కేటాయించిన బాధ్యతలను సయమపాలన ప్రకారం పూర్తి చేయాలని భట్టి స్పష్టం చేశారు.

# కెఎన్‌ఎస్ యూతో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఎంఓయూ

(మొదటి పేజీ తరువాయి)

హై-పెర్ఫార్మెన్స్ ఎడ్యుకేషన్ లో ప్రపంచ ఉత్తమ విధానాలకు మధ్య ఒక వారధి అని ఆయన పేర్కొన్నారు.కెఎన్‌ఎస్ యూలో శిక్షణ పొందిన అథ్లెట్లు పారిస్ ఒలింపిక్స్ లో దక్షిణ కొరియా సాధించిన 32 పతకాలలో 16 పతకాలను అందించారు. అలాంటి శ్రేష్టమైన సంస్కృతిని తెలంగాణకు తీసుకురావాలని తాము కోరుకున్నట్టు ఆయన తెలిపారు. అలాంటి కార్యక్రమాన్ని ముందుకు నడిపించి, మన యువ అథ్లెట్లు ప్రపంచ క్రీడా శ్రేష్టత నుంచి నేర్చుకునేందుకు కొత్త మార్గాలను తెరిచిన రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరికి, క్రీడా మంత్రిత్వ శాఖ అధికారులకు, స్పోర్ట్స్ యూనివర్సిటీకి అభినందనలు తెలిపారు. దీంతో మన గ్రామాలు, పట్టణాల నుండి ఒలింపిక్ పోడియం వరకు తెలంగాణ ఈ ప్రయాణానికి సిద్ధమవుతోందని చెప్పారు. భారత్ 2036 ఒలింపిక్స్ వైపు చూస్తున్న తరుణంలో, తెలంగాణ సిద్ధంగా ఉండాలని నిశ్చయించుకుందని స్పష్టం చేశారు.

# ఇందిరమ్మ ఇండ్లు.. ఫైనల్ బిల్లులను మేమే చెల్లిస్తాం: పొంగులేటి

(మొదటి పేజీ తరువాయి)

రావాల్సిన నిధుల కోసం ఏడాదిగా ఎదురుచూశామని, పలుమార్లు విజ్ఞప్తి చేసినా ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా కేంద్రం నుంచి విడుదల కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రానికి కేంద్ర మంత్రి వచ్చిన సందర్భంలో, రెండు వారాల క్రితం పార్లమెంట్ సభ్యులతో కలిసి తాను స్వయంగా కేంద్ర మంత్రిని కలిసి విజ్ఞప్తి చేశానని మంత్రి పొంగులేటి తెలిపారు.

అయినప్పటికీ కేంద్రం నుంచి సానుకూల స్పందన రాలేదన్నారు. కేంద్రం నుంచి నిధులు వస్తాయని ఆశ పెట్టుకుని పేద ప్రజలను ఇంకా ఎన్నాళ్లు ఇబ్బంది పెట్టాలని ఆయన ప్రశ్నించారు.

ఇల్లు పూర్తి చేసుకున్న లబ్ధిదారుడు చివరి బిల్లు కోసం ఎదురు చూస్తుంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకున్న 15,475 మంది లబ్ధిదారులకు రూ.185 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని మంత్రి పొంగులేటి వెల్లడించారు.

మార్చి 31వ తేదీ వరకు ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకున్న అర్హులైన లబ్ధిదారులకు చివరి బిల్లుల మొత్తాన్ని వారి బ్యాంకు ఖాతాల్లో గురువారం జమ అవుతాయని ఆయన తెలిపారు. మిగిలిన వారికి కూడా విడతల వారీగా నిధులు చెల్లిస్తామన్నారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జూన్ 2న ఆదిలాబాద్‌లో ప్రారంభించారని, సెప్టెంబర్ 15వ తేదీలోగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేస్తామని మంత్రి పొంగులేటి వెల్లడించారు.

# ప్రశాంతి హిల్స్ డివిజన్ 58 యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా వరికుప్పల శివ

- **పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేసిన శివకు కీలక బాధ్యతలు**
- **యువతను ఏకం చేసి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తా: వరికుప్పల శివ**

**రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన :** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ప్రశాంతి హిల్స్ డివిజన్ 58 యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా వరికుప్పల శివ నియమితులయ్యారు. గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని, పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్న వరికుప్పల శివ సేవలను పార్టీ అధిష్ఠానం గుర్తించింది. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి మంగళవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసి వరికుప్పల శివను ప్రశాంతి హిల్స్ డివిజన్ 58 యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమించారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని బాధ్యతగా స్వీకరించిన వరికుప్పల శివకు నియామకం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు. డివిజన్ పరిధిలో యువతను పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీతో అనుసంధానం చేస్తూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాలని పలువురు ఆకాంక్షించారు.

**పార్టీ నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటా**

ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన ప్రశాంతి హిల్స్ డివిజన్ 58 యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వరికుప్పల శివ మాట్లాడుతూ తనపై నమ్మకంతో కీలకమైన



బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలిపారు. యువజన కాంగ్రెస్ అధ్యక్ష పదవి తనకు దక్కడం ఎంతో సంతోషంగా ఉందని, తనపై పార్టీ ఉంచిన నమ్మకాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వమ్ము చేయకుండా మరింత అంకితభావంతో పనిచేస్తానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు యువత సమస్యలను ప్రభుత్వం, పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు. డివిజన్‌లోని ప్రతి యువకుడిని కలుపుకొని యువజన కాంగ్రెస్‌ను బలోపేతం చేస్తానని, పార్టీ కార్యక్రమాల్లో యువత భాగస్వామ్యాన్ని మరింత పెంచుతానని చెప్పారు. తనకు ఈ బాధ్యత అప్పగించిన తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నాగేందర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి సంతోష్ గౌడ్, మహేశ్వరం నియోజకవర్గ అధ్యక్షులు సుభాన్ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి సామిడి చరణ్ రెడ్డిలకు వరికుప్పల శివ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా తన రాజకీయ ప్రస్థానంలో అండగా నిలిచి, ప్రోత్సహించిన మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి కేఎల్ఆర్, తెలంగాణ పీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డిలకు ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

**యువతకు పెద్దపీట.. పార్టీ కోసం సమష్టిగా పనిచేస్తాం**


ప్రశాంతి హిల్స్ డివిజన్‌లో యువతను ఏకతాటిపైకి తీసుకురావడంతో పాటు కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే తన ప్రధాన లక్ష్యమని శివ పేర్కొన్నారు. యువతలో రాజకీయ చైతన్యం పెంచేందుకు, ప్రజా సమస్యల పరిష్కారంలో యువత భాగస్వామ్యాన్ని పెంచేందుకు కృషి చేస్తానన్నారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు లభించేలా నాయకత్వంతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతానని తెలిపారు. డివిజన్‌లో యువజన కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేసి, రాబోయే రోజుల్లో పార్టీకి అండగా నిలిచే బలమైన యువజన శక్తిని తయారు చేస్తానని చెప్పారు.

**నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు**

తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, మహిళా నాయకులు, ఎన్ఎస్‌యూఐ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరికీ వరికుప్పల శివ కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకం వ్యక్తిగత బాధ్యతగా కాకుండా పార్టీ కోసం నిరంతరం పనిచేసే ప్రతి కార్యకర్తకు దక్కిన గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. "పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుంది. నాపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రశాంతి హిల్స్ డివిజన్‌లో యువజన కాంగ్రెస్‌కు కొత్త ఉత్సాహాన్ని తీసుకువస్తాను. యువతను కలుపుకొని పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తాను" అని వరికుప్పల శివ స్పష్టం చేశారు. వరికుప్పల శివ నియామకంతో ప్రశాంతి హిల్స్ డివిజన్‌లో యువజన కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొంది. పార్టీ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత బాధ్యతలు చేపట్టాలని ఆకాంక్షించారు.

# బంజారా సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక తీజ్ పండుగ

- **బడంగ్‌పేట్‌లో ఘనంగా తీజ్ వేడుకలు నిర్వహించాలి**
- **అత్యంత వైభవంగా పండుగ నిర్వహించేందుకు బంజారా సోదరులు, యువత సమష్టిగా కృషి చేయాలి: తెలంగాణ రాష్ట్ర బంజారా సేవాదళ్ జనరల్ సెక్రెటరీ హనుమంతు నాయక్**



**మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన :** బంజారా గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలకు ప్రతీకగా నిలిచే తీజ్ పండుగను బడంగ్‌పేట్ మున్సిపాలిటీ పరిధిలోని బంజారా సోదరులు అత్యంత వైభవంగా, సంప్రదాయ బద్ధంగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర బంజారా సేవాదళ్ జనరల్ సెక్రెటరీ హనుమంతు నాయక్ పిలుపునిచ్చారు. తీజ్ పండుగ బంజారా సమాజానికి కేవలం ఒక పండుగ మాత్రమే కాదని, తరతరాలుగా వస్తున్న సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించే గొప్ప సాంస్కృతిక వారసత్వమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా హనుమంతు నాయక్ మాట్లాడుతూ బంజారా సమాజం తమ ప్రత్యేకమైన సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలను ప్రపంచానికి చాటిచెప్పే విధంగా తీజ్ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. బడంగ్‌పేట్ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న బంజారా కుటుంబాలు, యువత, మహిళలు, పెద్దలు, సంఘాల ప్రతినిధులు సమష్టిగా పాల్గొని పండుగను విజయవంతం చేయాలని కోరారు.

**తరతరాలకు సంస్కృతిని అందించాలి**

తీజ్ పండుగకు బంజారా సమాజంలో ఎంతో విశిష్టమైన స్థానం ఉందని హనుమంతు నాయక్ తెలిపారు. పూర్వీకుల నుంచి కొనసాగుతున్న ఆచారాలను, సంప్రదాయాలను, పండుగ విశిష్టతను నేటి తరం యువత తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆధునిక జీవన విధానంలో యువత ఎంత ముందుకు వెళ్లినా తమ మూలాలను, సంస్కృతిని, సంప్రదాయాలను ఎప్పటికీ మరచిపోకూడదని సూచించారు. "మన సంస్కృతి మన గుర్తింపు.. మన సంప్రదాయం మన గౌరవం.. తీజ్ పండుగ మన బంజారా జాతి ఆత్మగౌరవానికి ప్రతీక" అని హనుమంతు నాయక్ పేర్కొన్నారు.బంజారా సమాజం యొక్క ప్రత్యేకతను భవిష్యత్ తరాలకు అందించాలంటే ఇలాంటి సాంస్కృతిక పండుగలను ప్రతిఒక్కరూ బాధ్యతగా తీసుకుని నిర్వహించాలని అన్నారు.

**మహిళలు, యువత భాగస్వామ్యం కీలకం**

తీజ్ వేడుకల్లో బంజారా మహిళలు, యువతుల పాత్ర ఎంతో ముఖ్యమని ఆయన అన్నారు. సంప్రదాయ దుస్తులు ధరించి, బంజారా సంప్రదాయ పాటలు, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో వేడుకలకు మరింత శోభ తీసుకురావాలని కోరారు. యువతీ యువకులు ఉత్సాహంగా పాల్గొని బంజారా సంస్కృతి వైభవాన్ని చాటాలని పిలుపునిచ్చారు. బడంగ్‌పేట్ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి బంజారా కుటుంబాలు పెద్ద సంఖ్యలో ఒకచోట చేరి తీజ్ పండుగను కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులతో కలిసి ఆనందోత్సాహాల మధ్య నిర్వహించాలని ఆయన సూచించారు. పండుగ సందర్భంగా ఐక్యత, సోదరభావం, ఆత్మీయతను చాటుతూ ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.

**ఐక్యతకు ప్రతీకగా తీజ్ వేడుకలు**

బంజారా సమాజంలో ఐక్యతను మరింత బలోపేతం చేయడంలో తీజ్ పండుగలు కీలక పాత్ర పోషిస్తాయని హనుమంతు నాయక్ అన్నారు. వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న బంజారా సోదరులు, సంఘాల నాయకులు, యువజన నాయకులు, మహిళా నాయకులు సమన్వయంతో పనిచేసి పండుగను విజయవంతం చేయాలని సూచించారు. తీజ్ పండుగను కేవలం ఆచారంగా కాకుండా బంజారా సమాజం యొక్క సంస్కృతి, సంప్రదాయం, ఐక్యత, ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి పరిచయం చేసే వేదికగా తీర్చిదిద్దాలని ఆయన ఆకాంక్షించారు. బడంగ్ పేట్ ప్రాంతంలో నిర్వహించే తీజ్ వేడుకలు ఇతర ప్రాంతాలకు ఆదర్శంగా నిలిచేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**యువతకు స్ఫూర్తినిచ్చేలా వేడుకలు**

నేటి యువత విద్య, ఉద్యోగ, వ్యాపార, సాంకేతిక రంగాల్లో ప్రపంచస్థాయిలో ముందుకు సాగుతున్నారని, అదే సమయంలో తమ బంజారా సంస్కృతి, సంప్రదాయాల పట్ల కూడా గర్వభావాన్ని కలిగి ఉండాలని హనుమంతు నాయక్ అన్నారు. తీజ్ పండుగ ద్వారా యువతకు తమ పూర్వీకుల జీవన విధానం, సంస్కృతి, ఆచారాలపై అవగాహన కల్పించవచ్చన్నారు. "ప్రపంచం నలుమూలలా బంజారా యువత తమ ప్రతిభను చాటుతున్నా.. తమ సంస్కృతిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత. తీజ్ పండుగ మన మూలాలను గుర్తు చేసే గొప్ప సాంస్కృతిక పండుగ. అందరం కలిసికట్టుగా దీనిని అత్యంత వైభవంగా నిర్వహిద్దాం" అని హనుమంతు నాయక్ పిలుపునిచ్చారు. బడంగ్‌పేట్ మున్సిపాలిటీ పరిధిలో తీజ్ పండుగను ఘనంగా నిర్వహించేందుకు బంజారా సోదరులు, మహిళలు, యువత, సంఘాల ప్రతినిధులు, పెద్దలు సమన్వయంతో ముందుకు రావాలని ఆయన కోరారు. బంజారా సంస్కృతి వైభవం ప్రతిబింబించేలా, ఐక్యతకు నిదర్శనంగా, భావితరాలకు స్ఫూర్తినిచ్చేలా తీజ్ పండుగ వేడుకలను నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర బంజారా సేవాదళ్ జనరల్ సెక్రెటరీ హనుమంతు నాయక్ పిలుపునిచ్చారు.

## చరిత్ర చెత్తకుప్పలో! దేవరకొండ ఖిల్లా శిల్ప సంపదకు అవమానం

# అధికారుల నిర్లక్ష్యంపై భగ్గుమంటున్న చరిత్ర ప్రేమికులు

- **దేవతా విగ్రహాలపై మూత్ర విసర్జన.. ఫిరంగి చెత్తలో! దేవరకొండ ఖిల్లా వారసత్వం మంటగలుస్తోంది**
- **దొంగల నుండి కాపాడి ప్రభుత్వ కార్యాలయంలో భద్రపరిచిన విగ్రహాలు మూలన - జిల్లా పార్కులో ఏర్పాటు చేయాలని డిమాండ్**

**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వద్య :** రాజుల వైభవానికి సాక్ష్యాలను కాపాడేది ఇలానా? చారిత్రక సంపద మురికి కూపంలో రాచరిక పాలనకు దర్పణంగా నిలిచి, శతాబ్దాల చరిత్రను తనలో దాచుకున్న దేవరకొండ ఖిల్లా దుర్గం శిల్పకళా సంపద నేడు మురికి కూపంలో దర్శనమిస్తూ ఆవేదన కలిగిస్తోంది. ఆనాటి రాజులు పూజించిన అపురూప దేవతా విగ్రహాలు, యుద్ధ సమయంలో శత్రువుల గుండెల్లో గుబులు పుట్టించిన ఫిరంగి నేడు ఓ ప్రభుత్వ కార్యాలయంలో చెత్త, చెదారం మధ్య అనాథలుగా పడి ఉన్నాయి. ఫోటోల్లో చూస్తున్న ఈ దయనీయ దృశ్యం దేవరకొండ ఖిల్లా పరిరక్షణ తీరుకు అద్దం పడుతోంది. బుధవారం పట్టణానికి చెందిన ఖిల్లా చరిత్ర ప్రేమికుడు పున్న శ్రీనివాసులు ఈ విగ్రహాలను చూసి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. "దొంగల బారి నుండి రక్షించడం కోసం తెచ్చి ప్రభుత్వ కార్యాలయంలో భద్రపరిచారు. కానీ భద్రపరచడం పేరుతో మూలన పడేయడంతో అక్కడే కొందరు మూత్ర విసర్జన చేస్తున్నారు. దేవతా విగ్రహాలకు ఇంతకంటే అవమానం ఏముంటుంది? యుద్ధానికి మూలమైన ఫిరంగి కూడా రూపం కోల్పోయే పరిస్థితిలో ఉంది" అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. శతాబ్దాల చరిత్ర కలిగిన ఈ శిల్పాలను ఇలా నిర్లక్ష్యం చేయడం చరిత్రను అవమానించడమేనని చరిత్ర ప్రేమికులు మండిపడుతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి, ఈ విలువైన శిల్పకళా సంపదను, ఫిరంగిని శుభ్రం చేసి జిల్లా పార్క్ లో లేదా ఒక మ్యూజియంలో భద్రపరిచి, దేవరకొండ ఖిల్లా చారిత్రక నేపథ్యాన్ని రాబోయే తరాలకు తెలియజేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.







# టాలీవుడ్ పెద్దలపై 'ఓ అందాల రాక్షసి' దర్శకుడి న్యాయపోరాటం!

- **దిల్ రాజు, సురేష్ బాబు, ఫిల్మ్ ఛాంబర్ వైస్ ప్రెసిడెంట్లు నాగవంశీ, భరత్ భూషణ్, సెక్రటరీ అశోక్ కుమార్, ట్రెజరర్ ప్రసన్న కుమార్‌లకు ఫైనల్ లీగల్ నోటీసులు**
- **PVR INOXకు చెందిన అజయ్ బిజిలీ, మేనేజర్ మహేష్, ఏసియన్ సినిమాస్ (Asian Cinemas) ఎండీ సునీల్ నారాజ్, మేనేజర్ ప్రశాంత్లకు కూడా ఫైనల్ లీగల్ నోటీసులు**
- **ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేసిన షిరాజ్ మెహది**
- **చిన్న సినిమాలను బతకనివ్వడం లేదు..**
- **వందలో 2-3 సినిమాలనే ప్రాజెక్ట్ చేస్తున్నారు**
- **నా సినిమా వరకు నేను ఓడిపోను..**
- **న్యాయం జరిగే వరకు పోరాటం ఆపను': షిరాజ్ మెహది**

**హైదరాబాద్:** తెలుగు సినీ పరిశ్రమలో చిన్న సినిమాలకు ఎదురవుతున్న ఇబ్బందులు, నెపోటిజం, మోనోపోలీపై 'ఓ అందాల రాక్షసి' నటుడు, దర్శకుడు షిరాజ్ మెహది (Sheraz Mehdi) తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తన సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి ఎదురైన ఇబ్బందులే తనను న్యాయపోరాటం వైపు నడిపించాయని చెప్పారు. తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ప్రతినిధులతో పాటు ప్రముఖ నిర్మాత దిల్ రాజు, PVR INOX ప్రతినిధులకు ఫైనల్ లీగల్ నోటీసులు పంపించినట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రికి కూడా ఫిర్మాదు చేసినట్టు తెలిపారు. స్పందన రాకపోతే తదుపరి న్యాయపరమైన చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు. తెలుగు పరిశ్రమలో నెపోటిజం, గుత్తాధిపత్యం పెరిగిపోయిందని షిరాజ్ మెహది ఆరోపించారు. కొత్తవారికి, చిన్న సినిమాలకు సరైన అవకాశాలు దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. "100 సినిమాలు వస్తే అందులో రెండు, మూడు సినిమాలను మాత్రమే సెలెక్ట్ చేసి.. అవే హిట్ సినిమాలు, పెద్ద బడ్జెట్ సినిమాలు, విజయవంతమైన సినిమాలు అని చూపిస్తున్నారు. మరి మిగిలిన 97 సినిమాల పరిస్థితి ఏంటి? వాటిని ఎవరు పట్టించుకుంటారు?" అని ప్రశ్నించారు. కొన్ని సినిమాల చుట్టూనే థియేటర్లు, ప్రచారం, బిజినెస్ అవకాశాలు తిరుగుతున్నాయని, మిగిలిన చిన్న సినిమాలు ప్రేక్షకుల దగ్గరకు వెళ్లే అవకాశమే లేకుండా పోతున్నాయని ఆయన అన్నారు. చిన్న సినిమాలు మనుగడ సాగించాలంటే ప్రత్యామ్నాయ బిజినెస్ వ్యవస్థను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని షిరాజ్ మెహది సూచించారు. ప్రతి సినిమాకు కనీసం ఒక చిన్న ఓటీటీ ప్లాట్‌ఫామ్, ఒక శాటిలైట్ ఛానల్ అందుబాటులో ఉండాలని అన్నారు. అలాగే ఇతర భాషల్లో ఉన్న తరహాలో చిన్న సినిమాలకు సబ్సిడీలు, విక్రయ అవకాశాలు కల్పించాలని కోరారు. చిన్న నిర్మాతలు, దర్శకులు తమ చిత్రాలను నేరుగా విక్రయించుకునే మార్గం ఉండాలని అభిప్రాయపడ్డారు. ఈ వ్యవస్థను రూపొందించడంలో తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కీలక పాత్ర పోషించాల్సి ఉందని చెప్పారు. ఛాంబర్ చొరవ తీసుకుంటే చిన్న సినిమాలకు ప్రత్యామ్నాయ మార్గాలు అందుబాటులోకి వస్తాయని అన్నారు.

**ఫిల్మ్ ఛాంబర్‌కు ఫైనల్ నోటీసులు**

తన డిమాండ్లపై స్పందన లేకపోవడంతో తెలుగు ఫిల్మ్ ఛాంబర్‌కు చెందిన పలువురు ప్రతినిధులకు లీగల్ నోటీసులు పంపినట్లు షిరాజ్ మెహది వెల్లడించారు. ప్రముఖ నిర్మాత సురేష్ బాబుతో పాటు ఛాంబర్ వైస్ ప్రెసిడెంట్లు నాగవంశీ, భరత్ భూషణ్, సెక్రటరీ అశోక్ కుమార్, ట్రెజరర్ ప్రసన్న కుమార్‌లకు తొలుత లీగల్ నోటీసులు ఇచ్చామని, స్పందన రాకపోవడంతో తాజాగా ఫైనల్ నోటీసులు పంపించినట్లు తెలిపారు. కేసు దాఖలు చేసి సమన్లు వెళ్లే పరిస్థితి వస్తే సంబంధిత వ్యక్తులు కోర్టుకు వచ్చి సమాధానం చెప్పాల్సి ఉంటుందని చెప్పారు.

**దిల్ రాజుకు కూడా ఫైనల్ నోటీసు**

ప్రముఖ నిర్మాత దిల్ రాజుకు కూడా తొలుత నోటీసు ఇచ్చామని, తాజాగా ఫైనల్ లీగల్ నోటీసు పంపించామని షిరాజ్ మెహది తెలిపారు. చిన్న సినిమాలకు పరిశ్రమలో సమానమైన అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత పెద్దలపై ఉందని, తమ సినిమా ఎదుర్కొన్న సమస్యలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు.



**PVR INOX ఇచ్చిన రెండు మూడు షోలతో ఏం సరిపోతుంది?**

'ఓ అందాల రాక్షసి'కు థియేటర్లలో తగినన్ని షోలు ఇవ్వలేదని షిరాజ్ మెహది ఆరోపించారు. ౖాం= ×చీూశకు చెందిన అజయ్ బిజిలీ, మేనేజర్ మహేష్‌లకు కూడా ఫైనల్ లీగల్ నోటీసులు ఇచ్చినట్లు చెప్పారు. "సినిమా విడుదలైనప్పుడు హైదరాబాద్ సిటీలో రెండు మూడు షోలు ఇచ్చారు. రెండు మూడు షోలతో ఒక చిన్న సినిమా ప్రేక్షకుల వద్దకు ఎలా వెళ్తుంది? సినిమా బాగుందా? ప్రేక్షకులు చూస్తారా? అనే అవకాశం కూడా ఇవ్వకుండా ఎలా నిర్ణయిస్తారు?" అని ప్రశ్నించారు. తన సినిమా విషయంలో మాత్రమే కాకుండా చిన్న సినిమాలన్నింటికీ ఇదే సమస్యగా మారిందని ఆయన అభిప్రాయపడ్డారు.

**'నోటీసులు ఇచ్చినా స్పందన ఎందుకు లేదు?'**

గత ఏడాది కాలంగా ఈ అంశంపై పలుమార్లు ప్రెస్‌మీట్లు నిర్వహిస్తున్నప్పటికీ, తాను ఆరోపిస్తున్న వ్యక్తులు, సంస్థల నుంచి బహిరంగ స్పందన రాకపోవడంపై షిరాజ్ మెహది ప్రశ్నలు సంధించారు. "గత ఏడాది నుంచి ఇన్ని ప్రెస్‌మీట్లు జరుగుతున్నాయి. ఇప్పుడు నోటీసులు కూడా వెళ్తున్నాయి. అయినా ఒక్కరు కూడా ముందుకు వచ్చి మాట్లాడటం లేదు. ఎందుకు? వీళ్ల వెనకాల ఎవరున్నారు? ఆ నలుగురే ఉన్నారా? ఇంకా ఎవరున్నారు?" అని ఆయన ప్రశ్నించారు. తన ఆరోపణలపై సంబంధిత వ్యక్తులు స్పందించి వాస్తవాలు ప్రజలకు చెప్పాలని కోరారు.

**'డబ్బు, హోదా ఇచ్చిన మత్తులో ఉన్నారు'**

పరిశ్రమలో కొందరు డబ్బు, హోదా, పలుకుబడితో తమకు ఎవరూ ఏమీ చేయలేరన్న ధీమాతో వ్యవహరిస్తున్నారని షిరాజ్ మెహది ఆరోపించారు. "మనిషిని మనిషిలా చూడని పరిస్థితి ఉంది. కోర్టుకు వెళ్తే అడ్వకేట్ మాట్లాడతారు, ఏదో ఒకటి పే చేసి బయటపడతామనే ధోరణిలో ఉన్నారు. డబ్బు, హోదా ఇచ్చిన పవర్‌తో భూమి కనిపించకుండా ఆకాశంలో ఉన్నట్టుగా వ్యవహరిస్తున్నారు" అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అయితే తన పోరాటం వ్యక్తిగత కక్ష కోసం కాదని, చిన్న సినిమాలకు ఒక వ్యవస్థ ఏర్పడాలన్నదే తన ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు.

**సీఎం రేవంత్ రెడ్డికి కూడా సమాచారం**

తెలుగు చిత్ర పరిశ్రమలో చిన్న సినిమాలు ఎదుర్కొంటున్న సమస్యలు, తాను చేపట్టిన న్యాయపరమైన పోరాటం గురించి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కూడా సమాచారం పంపినట్లు షిరాజ్ మెహది తెలిపారు. తన ఫిర్యాదు, నోటీసులకు సంబంధించిన వివరాలను సీఎం కార్యాలయానికి పంపించామని, ముఖ్యమంత్రి బృందం వాటిని స్వీకరించిందని చెప్పారు. త్వరలోనే అక్కడి నుంచి స్పందన వచ్చే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**'చాలామంది ఇప్పటికే నష్టపోయారు'**

పరిశ్రమలోని ఈ పరిస్థితుల వల్ల ఎంతోమంది తీవ్రంగా నష్టపోయారని షిరాజ్ మెహది ఆవేదన వ్యక్తం చేశారు. "ఎవరో ఒక్కరు అయినా స్ట్రాంగ్‌గా నిలబడాలి అనుకుని నేను నిలబడ్డాను. నేను కూడా అలిసిపోయాను. నా వల్ల కూడా కావడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో ఇక సినిమాలు చేయకూడదని కూడా ఒక దశలో నిర్ణయించుకున్నాను. కానీ నేను తీసిన సినిమాకు మాత్రం న్యాయం జరగాలి" అని అన్నారు. తన సినిమా ప్రమోషన్ పూర్తి చేసి, ఇక సినిమాలు చేయకుండా పరిశ్రమకు దూరంగా ఉండాలనే ఆలోచన కూడా వచ్చిందని తెలిపారు. అయితే 'ఓ అందాల రాక్షసి' విషయంలో మాత్రం వెనక్కి తగ్గబోనని స్పష్టం చేశారు.

**'ఒక సినిమాను ఇలా చంపేయలేరు'**

'ఓ అందాల రాక్షసి' సినిమాకు న్యాయం జరిగే వరకు తన పోరాటాన్ని కొనసాగిస్తానని షిరాజ్ మెహది తేల్చిచెప్పారు. "ఒక సినిమాను ఇలా చంపేయలేరు. ఒక మంచి సినిమా తీశాను. ఆ సినిమాకు ప్రేక్షకుల ముందుకు వెళ్లే అవకాశం రావాలి. ఈ సినిమా వరకు అయితే నేను ఓడిపోను. నాకు 'ఓ అందాల రాక్షసి'కి జస్టిస్ కావాలి. న్యాయం జరిగే వరకు నా పోరాటం ఆపను" అని స్పష్టం చేశారు.

**'సినీ పెద్దల్ని మీడియా ప్రశ్నించాలి'**

తన పోరాటానికి మీడియా మద్దతు ఇవ్వాలని షిరాజ్ మెహది విజ్ఞప్తి చేశారు. చిన్న సినిమాల సమస్యను కేవలం ఒక సినిమా సమస్యగా కాకుండా, మొత్తం పరిశ్రమలోని వ్యవస్థకు సంబంధించిన అంశంగా చూడాలని కోరారు. "మీడియా మిత్రులు ఈ విషయాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ఇంతకాలం స్పందించకుండా ఉన్నవారు ముందుకు వచ్చి మాట్లాడేలా ప్రశ్నించాలి. ఎంత ఆకాశంలో ఉన్నా సరే కిందికి రావాలి. మీ సపోర్ట్ ఉంది కాబట్టే ఇంత కష్టమైన పరిస్థితుల్లో కూడా నేను ధైర్యంగా నిలబడగలుగుతున్నాను" అని అన్నారు. తన న్యాయపోరాటం 'ఓ అందాల రాక్షసి' సినిమాకు మాత్రమే పరిమితం కాదని, భవిష్యత్‌లో చిన్న సినిమాలు, కొత్త దర్శకులు, నటులు ఎదుర్కొనే సమస్యలకు ఒక పరిష్కారం రావాలన్నదే తన లక్ష్యమని షిరాజ్ మెహది స్పష్టం చేశారు.

# దుర్గా నగర్ కాలనీలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

- **సమస్యల పరిష్కారమే లక్ష్యంగా 'సమస్యలపై సమరం'**

**హైదరాబాద్:** ఖైరతాబాద్ నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మన్నె గోవర్ధన్ రెడ్డి చేపట్టిన 'సమస్యలపై సమరం' కార్యక్రమం కొనసాగుతోంది.

ఇందులో భాగంగా ఎర్రమంజిల్ డివిజన్ పరిధిలోని దుర్గా నగర్ కాలనీలో గురువారం ఉదయం సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. దుర్గా నగర్ కాలనీలో గత రెండు, మూడు నెలలుగా స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకున్న మన్నె గోవర్ధన్ రెడ్డి మూడు నెలల క్రితం కాలనీలో పాదయాత్ర నిర్వహించి ప్రజల



కాలనీలో పాదయాత్ర నిర్వహించి ప్రజలసమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారులతో సమన్వయం చేశారు.

ఈ మేరకు జీహెచ్ఎంసీ ఎస్ఈ విజయ్ కుమార్, ఏఈ భరత్‌తో మాట్లాడి సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.30 లక్షల నిధులు మంజూరు చేయించడంలో కృషి చేశారు.

తాజాగా రూ.30 లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం కావడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. తమ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేసిన మన్నె గోవర్ధన్ రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో నాయకులు రామ్మూర్తి (లల్లు), నిశాంత్ ముదిరాజ్, వెంకటేష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# తండాల్లో “రెడ్డిల రాజ్యం” నడుస్తోందా..?

## గిరిజనుల రాజకీయ ఎదుగుదలకు అడ్డంకులు..!

**రంగారెడ్డి జిల్లా, మాడ్గుల మండలం, భవిష్యత్ ప్రజాపాలన, సీనియర్ జర్నలిస్ట్ వినోద్ కుమార్ :** గుడి తండా, కాట్రం తండా, కోర్ర తండా తదితర గ్రామపంచాయతీ తండాల్లో రాజకీయ ఆధిపత్యంపై తీవ్ర చర్చ జరుగుతోంది. “తండాల్లో ప్రజాస్వామ్యం కంటే రెడ్డి నాయకుల పెత్తనమే ఎక్కువగా కనిపిస్తోంది..ఇక్కడ రెడ్డిల రాజ్యం నడుస్తోంది”అంటూ కొందరు తండావాసులు తీవ్రస్థాయిలో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానికుల ఆరోపణల ప్రకారం..తండాల్లో గిరిజన నాయకత్వం బలపడకుండా, రాజకీయంగా ఎదగకుండా




కొందరు ప్రభావశీల నాయకులు అడ్డుపడుతున్నారని విమర్శలు ఉన్నాయి. తాను మండల అధ్యక్షుడినని, పటేల్‌నని చెప్పుకుంటూ “నేను చెప్పిందే వేదం”అన్నట్టుగా వ్యవహరిస్తున్నారని కొందరు స్థానికులు ఆరోపిస్తున్నారు. తండాల్లో ఎవరైనా రాజకీయంగా ప్రశ్నించినా, ప్రజా సమస్యలపై గొంతెత్తినా వారిని అణచివేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, కేసులు పెట్టడం, వ్యక్తిగత విషయాల్లో జోక్యం చేసుకోవడం, మానసికంగా ఇబ్బందులకు గురిచేయడం వంటి చర్యలకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**80 ఏళ్ల స్వాతంత్య్రం తర్వాత కూడా ఇదే పెత్తనమా?**

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి దాదాపు 80 సంవత్సరాలు గడుస్తున్నా.. తండాల్లో మాత్రం రాజకీయ పెత్తనాలు కొనసాగుతున్నాయా? అనే ప్రశ్నలు తండావాసుల్లో వ్యక్తమవుతున్నాయి. రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించినప్పుడు, గిరిజన యువత రాజకీయంగా ఎదిగి తమ గ్రామాల అభివృద్ధి కోసం పనిచేయకుండా అడ్డంకులు సృష్టించడం ఎంతవరకు సమంజసం? అని వారు ప్రశ్నిస్తున్నారు. “మా తండాల్లో ఎవరు నాయకులుగా ఎదగాలి, ఎవరు ఎదగకూడదు అనే నిర్ణయం బయట నుంచి ఎందుకు రావాలి?”అని గిరిజన యువత ప్రశ్నిస్తోంది. ప్రజలు ఎన్నుకున్న నాయకత్వమే తండాల భవిష్యత్తును నిర్ణయించాలి తప్ప.. కొందరు వ్యక్తుల రాజకీయ పెత్తనం కాదని వారు అంటున్నారు.

**అభివృద్ధికి కూడా రాజకీయ అడ్డంకులేనా?**

తమకు అనుకూలంగా ఉన్న కొందరిని ప్రోత్సహిస్తూ, ప్రశ్నించే వారిని దూరం పెడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీని కారణంగా గ్రామపంచాయతీ తండాల అభివృద్ధి కూడా ప్రభావితమవుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తండాలకు రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, విద్య, ఉపాధి, మౌలిక




వసతులు వంటి సమస్యలు ఉన్నప్పటికీ రాజకీయ ఆధిపత్య పోరాటాల కారణంగా ప్రజా సమస్యలు పక్కకు నెట్టబడుతున్నాయని వారు ఆరోపిస్తున్నారు.

**గిరిజనుల రాజకీయ స్వేచ్ఛకు అడ్డుకట్ట వేయొద్దు**

తండాల్లో గిరిజనులు స్వతంత్రంగా రాజకీయంగా ఎదగడానికి అవకాశం కల్పించాలని, ప్రశ్నించే హక్కును ఎవరూ కాలరాయకూడదని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.రెడ్డిల రాజ్యం కాదు రాజ్యాంగం రాజ్యం నడవాలి. తండాల్లో వ్యక్తుల పెత్తనం కాదు,ప్రజల నిర్ణయమే చెల్లాలి”అని వారు స్పష్టం చేస్తున్నారు. జిల్లా అధికారులు ఈ ఆరోపణలను సీరియస్‌గా తీసుకుని తండాల్లో జరుగుతున్న రాజకీయ పరిణామాలపై నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలని, ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘిస్తే చర్యలు తీసుకోవాలని తండావాసులు కోరుతున్నారు. తండాలు ఎవరి జాగీరు కావు.. ప్రజలవి. గిరిజనుల భవిష్యత్తును నిర్ణయించేది ఏ ఒక్క నాయకుడి పెత్తనం కాదు.. ప్రజాస్వామ్యమే కావాలనే డిమాండ్ ఇప్పుడు తండాల్లో బలంగా వినిపిస్తోంది.

# మాడుగుల తహసీల్దార్ కార్యాలయంలో భూ వ్యవహారాలపై ఆరోపణలు..

## "ఏసీబీ"అధికారులు నిఘా పెట్టాలని స్థానికుల డిమాండ్

**రంగారెడ్డి జిల్లా,మాడుగుల మండలం, భవిష్యత్ ప్రజాపాలన, సీనియర్ జర్నలిస్ట్ వినోద్ కుమార్ :** రంగారెడ్డి జిల్లా మాడుగుల మండల తహసీల్దార్ కార్యాలయంలో భూ వ్యవహారాలకు సంబంధించి అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయంటూ పలువురు స్థానికులు, భూ యజమానులు ఆరోపిస్తున్నారు. తమ భూములకు సంబంధించిన రికార్డుల్లో అవకతవకలు జరుగుతున్నాయని, ఒకరి భూమిని మరొకరి పేరుపై నమోదు చేయడం, తప్పుడు పత్రాలు సృష్టించడం, తప్పుడు పంచనామా పత్రాలు తయారు చేయడం వంటి వ్యవహారాలు జరుగుతున్నాయని వారు వాపోతున్నారు. కొంతమంది రాజకీయ నాయకుల అండతో, పోలీసు వ్యవస్థను కూడా




ఉపయోగించుకుంటూ భూములపై అక్రమంగా హక్కులు సాధించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని కొందరు భూ యజమానులు ఆరోపిస్తున్నారు. అయితే ఈ ఆరోపణలపై సంబంధిత అధికారులు పూర్తి స్థాయిలో వివరణ ఇవ్వాల్సి ఉంది. భూ రికార్డుల మార్పులు, పత్రాల తయారీ, పంచనామాల వ్యవహారాలపై సమగ్ర విచారణ జరిపించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఇటీవల రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం ఆర్డీఓ కార్యాలయంలో ఏసీబీ తనిఖీలు జరిగిన నేపథ్యంలో, అదే తరహాలో మాడుగుల తహసీల్దార్ కార్యాలయంలోనూ అవినీతి ఆరోపణలపై ఏసీబీ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని వారు కోరుతున్నారు. భూ యజమానుల నుంచి వస్తున్న ఫిర్యాదులను పరిశీలించి, అవసరమైతే రికార్డులు, పాత పత్రాలు, పంచనామాలు, భూ బదలాయింపులకు సంబంధించిన ఫైళ్లను సమగ్రంగా తనిఖీ చేయాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.




“నిజాయితీగా భూమి హక్కులు కాపాడుకునే సామాన్యులకు అన్యాయం జరగకుండా చూడాలి. మాడుగుల మండలంపై ఏసీబీ అధికారులు ఎప్పటికప్పుడు నిఘా ఉంచి, అవినీతి ఆరోపణలపై స్వతంత్రంగా విచారణ చేపట్టాలి”అని స్థానికులు కోరుతున్నారు. అయితే,ఇక్కడ ప్రస్తావించిన ఆరోపణలు స్థానికులు,భూ యజమానులు చేసిన ఆరోపణలు మాత్రమే; వాటి వాస్తవాలను సంబంధిత అధికారుల విచారణ ద్వారా నిర్ధారించాల్సి ఉంది. ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, నిరాధారమైతే వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు.

# మైసిగండి ప్రాంతంలో అత్యంత వైభవంగా తీజ్ పండుగ నిమజ్జనం

- **గిరిజన బంజారా సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టిన తీజ్ వేడుకలు**
- **భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదుచౌహాన్ ఆధ్వర్యంలో ఘనంగా ముగిసిన తీజ్ పండుగ.. భారీగా తరలివచ్చిన కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు, అభిమానులు**



**రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన :** గిరిజన బంజారా సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలకు అద్దం పట్టే తీజ్ పండుగను తెలంగాణ రాష్ట్రంలోని మైసిగండి ప్రాంతంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. బంజారా సమాజానికి ఎంతో ప్రత్యేకమైన తీజ్ పండుగలో భాగంగా చౌహాన్ పరివార్ ఆలయంలో నిర్వహించిన నిమజ్జన కార్యక్రమం భక్తిశ్రద్ధలు, సంప్రదాయబద్ధమైన ఆచారాలతో ఘనంగా జరిగింది. భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదుచౌహాన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు, అభిమానులు, ఆత్మీయులు పెద్ద సంఖ్యలో హాజరై తీజ్ పండుగకు ఘనంగా ముగింపు పలికారు. తీజ్ పండుగ బంజారా గిరిజన సమాజంలో తరతరాలుగా కొనసాగుతున్న గొప్ప సాంస్కృతిక సంప్రదాయానికి ప్రతీకగా నిలుస్తోంది. పచ్చదనం, ప్రకృతి, కుటుంబ బంధాలు, సోదరభావం, మహిళల ఆత్మీయత, సమాజ ఐక్యతను ప్రతిబింబించేలా ఈ పండుగను బంజారా ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు. పండుగ రోజులలో ప్రత్యేకంగా పెంచిన తీజ్ మొక్కలను సంప్రదాయ పద్ధతుల్లో పూజించి, చివరి రోజు నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. మైసిగండి ప్రాంతంలో జరిగిన తీజ్ వేడుకల్లో బంజారా సంప్రదాయ దుస్తులు ధరించిన మహిళలు, యువతులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సంప్రదాయ ఆభరణాలు, రంగురంగుల వస్త్రధారణతో మహిళలు పాల్గొనడంతో వేడుకలకు మరింత శోభ చేకూరింది. సంప్రదాయ బంజారా పాటలు, నృత్యాలు, డప్పుల మోతతో కార్యక్రమ ప్రాంగణం సందడిగా మారింది. చిన్నారుల నుంచి పెద్దల వరకు ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పాల్గొని తమ సంస్కృతి పట్ల ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. చౌహాన్ పరివార్ ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం తీజ్ మొక్కలను సంప్రదాయబద్ధంగా నిమజ్జనానికి తరలించారు. ఈ సందర్భంగా బంజారా సంస్కృతికి సంబంధించిన పాటలు, నృత్యాలతో మహిళలు, యువతులు సందడి చేశారు. నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యుల సుఖసంతోషాలు, ఆరోగ్యం, అభివృద్ధి, సమాజంలో ఐక్యత కోసం ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదుచౌహాన్ మాట్లాడుతూ “తీజ్ పండుగ మన బంజారా గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు జీవనాడి లాంటిది. పూర్వీకుల నుంచి మనకు అందిన ఆచారాలను కేవలం పండుగలకే పరిమితం చేయకుండా భావితరాలకు అందించాలి. మన సంస్కృతిని మనమే కాపాడుకున్నప్పుడే మన ప్రత్యేకతను ప్రపంచానికి చాటగలం. తీజ్ పండుగ బంజారా సమాజంలో ఐక్యత, ఆత్మీయత, కుటుంబ బంధాలను మరింత బలోపేతం చేస్తుంది” అని అన్నారు. మైసిగండి ప్రాంతంలో తీజ్ పండుగను అత్యంత వైభవంగా నిర్వహించడం పట్ల బంజారా సమాజానికి చెందిన పలువురు హర్షం వ్యక్తం చేశారు. పండుగ ద్వారా తమ సంస్కృతి, సంప్రదాయాలను ప్రజలకు పరిచయం చేయడంతో పాటు యువతలో కూడా తమ మూలాలపై అవగాహన పెరుగుతుందని పేర్కొన్నారు. “సంస్కృతి మనకు పూర్వీకులు ఇచ్చిన సంపద.. సంప్రదాయం మన భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత” అనే సందేశంతో తీజ్ పండుగ నిమజ్జన వేడుకలు సాగాయి. బంజారా సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణకు ప్రతీకగా నిలిచిన ఈ కార్యక్రమం మైసిగండి ప్రాంతంలో అత్యంత వైభవంగా, కన్నులపండువగా ముగిసింది. ఈ కార్యక్రమంలో చౌహాన్ పరివార్ కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు, అభిమానులు, భగవాన్ ఫౌండేషన్ ప్రతినిధులు, బంజారా సమాజ పెద్దలు, మహిళలు, యువత, చిన్నారులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పటాన్‌చెరులో ఘనంగా మిలాద్‌ఉన్ నబీ ర్యాలీ

- **భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా పటాన్‌చెరు..**
- **ర్యాలీలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకుడు, ఎండీర్ ఫౌండేషన్ సహ వ్యవస్థాపకుడు మాద్రి పృథ్వీరాజ్**




**పటాన్‌చెరు:** జష్నే ఈద్ మిలాద్‌ఉన్ నబీ పర్వదినాన్ని పురస్కరించుకుని పటాన్‌చెరు పట్టణంలో మిలాద్‌ఉన్ నబీ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ర్యాలీ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు, యువత పాల్గొనడంతో పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. ఉత్సాహంగా సాగిన ర్యాలీలో బీఆర్ఎస్ నాయకుడు, ఎండీర్ ఫౌండేషన్ సహ వ్యవస్థాపకుడు మాద్రి పృథ్వీరాజ్ పాల్గొని ముస్లిం సోదరులకు మిలాద్‌ఉన్ నబీ శుభాకాంక్షలు తెలిపారు.

**ర్యాలీకి ఎండీర్ ఫౌండేషన్ సేవలు**

ర్యాలీలో పాల్గొన్న వారికి వెంకటేశ్వర థియేటర్




వద్ద ఎండీర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తాగునీరు, శీతల పానీయాలు అందించారు. ఎండను సైతం లెక్కచేయకుండా ర్యాలీలో పాల్గొన్న యువత, ముస్లిం సోదరులకు ఫౌండేషన్ ప్రతినిధులు సేవలు అందించారు. ర్యాలీ సందర్భంగా ప్రజలకు అవసరమైన తాగునీరు, శీతల పానీయాలు అందిస్తూ సేవా కార్యక్రమం నిర్వహించడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

**ఐక్యతకు ప్రతీకగా పటాన్‌చెరు**

ఈ సందర్భంగా మాద్రి పృథ్వీరాజ్ మాట్లాడుతూ.. పటాన్‌చెరు నియోజకవర్గం భిన్నత్వంలో ఏకత్వానికి చక్కటి నిదర్శనంగా నిలుస్తోందన్నారు. వివిధ మతాలు, వర్గాలకు చెందిన ప్రజలు



పరస్పర గౌరవం, సహనం, సోదరభావంతో కలిసి మెలిసి జీవించడం పటాన్‌చెరు ప్రత్యేకత అని అన్నారు. మిలాద్‌ఉన్ నబీ వంటి పర్వదినాలు సమాజంలో ప్రేమ, సోదరభావం, పరస్పర గౌరవాన్ని పెంపొందించేందుకు దోహద పడతాయని పేర్కొన్నారు. శాంతి, ఐక్యత, మానవత్వం, సమానత్వం వంటి విలువలను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.

**సోదరభావం మరింత బలోపేతం కావాలి**



మిలాద్‌ఉన్ నబీ పర్వదినం సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న ముస్లిం సోదరులు, యువతకు మాద్రి పృథ్వీరాజ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. పండుగలు కేవలం ఆధ్యాత్మిక వేడుకలకే పరిమితం కాకుండా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలను ఒక్కతాటిపైకి తీసుకురావాలని ఆకాంక్షించారు. పటాన్‌చెరులో మత సామరస్యం, సోదరభావం, సామాజిక ఐక్యతకు ఈ మిలాద్‌ఉన్ నబీ ర్యాలీ మరోసారి ప్రతీకగా నిలిచింది. వివిధ వర్గాల ప్రజలు పరస్పరం గౌరవించుకుంటూ శాంతియుత వాతావరణంలో ముందుకు సాగాలని మాద్రి పృథ్వీరాజ్ ఆకాంక్షించారు.

# ప్రచారంలో భాగంగా రాష్ట్ర స్థాయి జానపద కళా కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది

**హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ స్టాప్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ ఆగస్ట్ 26 :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా హెచ్ఐవి/ఎయిడ్స్ అవగాహన పై కొనసాగుతున్న క్యాంపెయిన్‌లో భాగంగా తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఈరోజు హైదరాబాద్‌లోని నాంపల్లిలోని లలిత కళాతోరణంలో రాష్ట్ర స్థాయి జానపద కళా కార్యక్రమాన్ని నిర్వహించింది.ఈ కార్యక్రమంలో తెలంగాణలోని వివిధ ప్రాంతాల నుండి 20 జానపద బృందాలు పాల్గొన్నాయి, సుమారు 100 మంది జానపద కళాకారులు ఈ






కార్యక్రమంలో పాల్గొన్నారు.జానపద బృందాలు హెచ్ఐవి/ఎయిడ్స్ నివారణ, అవగాహన, చికిత్స, కళంకం తగ్గింపు హెచ్ఐవికి సంబంధించిన సేవల లభ్యతపై ముఖ్యమైన సందేశాలతో కూడిన సాంప్రదాయ పల్లె సుద్దులు ప్రదర్శనలను ప్రదర్శించాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిజిఎస్ఎసిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ కె. విద్యాసాగర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డివిజన్, అధికారులు మరియు సిబ్బంది కూడా పాల్గొని కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. సమావేశాన్ని ఉద్దేశించి ప్రాజెక్ట్ డైరెక్టర్ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జానపద కళాకారుల భాగస్వామ్యాన్ని ప్రశంసించారు స్పష్టమైన ప్రభావవంతమైన ఎయిడ్స్ అవగాహన సందేశాలతో గ్రామీణ మరియు పట్టణ వర్గాల ప్రజలను చేరుకోవడానికి సాంప్రదాయ జానపద మాధ్యమాన్ని ఉపయోగించడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. పాల్గొనే జానపద బృందాలు తదనంతరం క్యాంపెయిన్‌లో భాగంగా తెలంగాణ వ్యాప్తంగా జిల్లా స్థాయి జానపద ప్రదర్శనలను నిర్వహిస్తాయి. ఈ కార్యక్రమాలు హెచ్ఐవి/ఎయిడ్స్ అవగాహన సందేశాలను అట్టడుగు స్థాయికి తీసుకెళ్లడం మరియు నివారణ చర్యలను అనుసరించేలా ప్రజలను ప్రోత్సహించడం, హెచ్ఐవి పరీక్ష చికిత్స సేవలను పొందడం మరియు కళంకం మరియు వివక్షను తగ్గించడంలో దోహద పడటంపై దృష్టి సారిస్తాయి. కమ్యూనిటీ-ఆధారిత కమ్యూనికేషన్‌ను బలోపేతం చేయడానికి అవగాహన సందేశాలు సాంస్కృతికంగా తగిన ఆకర్షణీయమైన కమ్యూనికేషన్ పద్ధతుల ద్వారా సమాజంలోని ప్రతి వర్గానికి చేరేలా చూసేందుకు యొక్క నిరంతర ప్రయత్నాలలో రాష్ట్ర-స్థాయి జానపద కళా కార్యక్రమం భాగం.

# అత్యంత వైభవంగా తీజ్ వేడుకలు..

## బంజారా సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా పండుగ

- **కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం మైసిగండి గ్రామపంచాయతీలో**
- **సంప్రదాయ దుస్తుల్లో మహిళలు, యువతుల సందడి.. పాటలు, నృత్యాలతో మార్మోగిన తీజ్ వేడుకలు**
- **కుటుంబ సభ్యులు, బంధువులు, గిరిజన కుటుంబాలు భారీగా పాల్గొని ఘనంగా నిర్వహణ**



**రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన :** బంజారా గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే తీజ్ పండుగ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. తీజ్ పండుగ సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, గిరిజన కుటుంబాలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను కన్నుల పండువగా జరుపుకున్నారు. సంప్రదాయ ఆచారాలు, పూజలు, పాటలు, నృత్యాలతో పండుగ ప్రాంగణం సందడిగా మారింది. తీజ్ పండుగ బంజారా సమాజంలో ఎంతో ప్రత్యేకమైన పండుగగా భావిస్తారు. పూర్వీకుల నుంచి కొనసాగుతున్న ఆచారాలు,సంప్రదాయాలను పాటిస్తూ తీజ్ వేడుకలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ సందర్భంగా మహిళలు, యువతులు సంప్రదాయ బంజారా వస్త్రధారణలో ప్రత్యేకంగా ముస్తాబై తీజ్ వేడుకల్లో పాల్గొన్నారు. రంగురంగుల దుస్తులు, ఆభరణాలతో అలంకరించుకుని సంప్రదాయ పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా సంబరాలు చేసుకున్నారు. కుటుంబ సభ్యులు, బంధువులు ఒకచోట చేరి పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు ప్రతి ఒక్కరూ తీజ్ వేడుకల్లో భాగస్వాములై పండుగను ఘనంగా జరుపుకున్నారు. గిరిజన కుటుంబాల సమిష్టి భాగస్వామ్యంతో వేడుకలకు మరింత శోభ చేకూరింది. తీజ్ సందర్భంగా ప్రత్యేకంగా తీజ్ మొక్కలను సంప్రదాయబద్ధంగా అలంకరించి పూజలు నిర్వహించారు.మహిళలు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాల్లో పాల్గొని కుటుంబ సభ్యుల సుఖసంతోషాలు, ఆరోగ్యం, శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేశారు. పంటలు సమృద్ధిగా పండాలని, ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. వేడుకల సందర్భంగా బంజారా సంస్కృతిలోని ప్రత్యేకతలు ప్రతిబింబించేలా సంప్రదాయ పాటలు, నృత్యాలు నిర్వహించారు. యువత సైతం ఉత్సాహంగా పాల్గొంటూ తమ పూర్వీకుల సంస్కృతి, సంప్రదాయాలపై గర్వాన్ని చాటుకున్నారు.తీజ్ వేడుకలు కేవలం పండుగకే పరిమితం కాకుండా బంజారా సమాజంలోని ఐక్యత, ఆత్మీయత, కుటుంబ బంధాలను మరింత బలోపేతం చేసే వేదికగా నిలిచాయి.

**భావితరాలకు సంస్కృతి, సంప్రదాయాలను అందించాలి**

బంజారా గిరిజనుల ప్రత్యేక సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పలువురు పేర్కొన్నారు. ఆధునిక కాలంలోనూ పూర్వీకుల నుంచి వస్తున్న సంప్రదాయాలను కొనసాగిస్తూ తీజ్ వంటి పండుగలను ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. పిల్లలు, యువతకు బంజారా సంస్కృతి గొప్పతనాన్ని తెలియ జేసేందుకు ఇలాంటి వేడుకలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. తీజ్ వేడుకల్లో కుటుంబ సభ్యులు, బంధువులు, గిరిజన కుటుంబాలు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో పండుగ వాతావరణం నెలకొంది. సంప్రదాయ దుస్తుల్లో మహిళలు, యువతుల సందడి, బంజారా పాటలు, నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుంటూ, శుభాకాంక్షలు తెలుపుకుంటూ తీజ్ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. “తీజ్ పండుగ బంజారా గిరిజనుల ఆత్మగౌరవానికి, ఐక్యతకు, సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిబింబం. తరతరాలుగా వస్తున్న ఆచారాలను కాపాడుకుంటూ భావితరాలకు అందించడమే మన బాధ్యత. కుటుంబ సభ్యులు, బంధువులు, గిరిజనులంతా కలిసి పండుగను ఘనంగా జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉంది” అని పలువురు అభిప్రాయపడ్డారు. తీజ్ వేడుకలతో ఆయా ప్రాంతాల్లో పండుగ సందడి నెలకొనగా, బంజారా సంస్కృతి సంప్రదాయాల వైభవం మరోసారి చాటిచెప్పినట్లయింది.

# సింగరేణిని కాపాడుకుంటూ.. లాభాల బాటలో నడిపిస్తాం

- బిఎస్ఎన్ఎల్‌లా మారకుండా సింగరేణికి ఉజ్వల భవిష్యత్తు కై క్రిటికల్ మినరల్స్ వైపు అడుగులు!
- బొగ్గుకే పరిమితం కాకుండా బంగారం, లిథియం మైనింగ్‌లోకి సింగరేణి
- ఎన్‌టీపీసీ స్థాయిలో సింగరేణిని నిలబెట్టడమే మా ప్రభుత్వ ధ్యేయం: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- భట్టి విక్రమార్క సమర్థవంతమైన నాయకత్వంలో సింగరేణి మరింత బలోపేతం అవుతుంది

**మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి**

**హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ ఆగస్టు 26:** సింగరేణి ఉజ్వల భవిష్యత్ కోసం పాటుపడుతున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కని సన్మానించిన సింగరేణి యూనియన్ నాయకులు, తెలంగాణ రాష్ట్రానికి ఆత్మ లాంటి అత్యుత్తమ ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణిని కాపాడుకుంటూ, భవిష్యత్ తరాలకు కూడా లాభదాయక సంస్థగా అందించడమే తమ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు స్పష్టం చేశారు. సింగరేణి ఉజ్వల భవిష్యత్ కోసం దిశా నిర్దేశం చేస్తూ కంపెనీ మనుగడకు కీలకమైన బొగ్గు బ్లాకులు సాధించడంలో సంపూర్ణ సహకారం అందిస్తున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లుకు సింగరేణిలోని గుర్తింపు, ప్రాతినిధ్య, అధికార సంఘాల నాయకులు సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో కొత్త బొగ్గు బ్లాక్‌లను తీసుకోకపోవడం, ఉన్న గనులను మూసివేయడం వల్ల సింగరేణికి తీవ్ర నష్టం జరిగిందన్నారు. ఐదారు సంవత్సరాల్లో సంస్థ మూతపడే పరిస్థితి రాకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, క్యాబినెట్ మంత్రులు గట్టి పట్టుదలతో నైని కోల్ బ్లాక్‌ను సాధించామని చెప్పారు. 2013లో యూపీఏ ప్రభుత్వం సింగరేణికి రీ-అసైన్ చేసిన తాడిచర్ల-2 కోల్ బ్లాక్ విషయాన్ని కేంద్రంతో మాట్లాడి మైనింగ్ లీజు దక్కించుకోవడంలో ప్రభుత్వం సఫలమైందని తెలిపారు. అంతేకాకుండా జెన్కోను ఒప్పించి, సింగరేణికి వేలంలో మణుగూరు డిప్ సైడ్ బ్లాక్ -2 దక్కేలా కృషి చేశామన్నారు. ఒడిశాలోని 'నైనీ' బ్లాక్ సమస్యల పరిష్కారానికి స్వయంగా వెళ్లి స్థానిక ప్రజాప్రతినిధులతో మాట్లాడి మార్గం సుగమం చేశామని వెల్లడించారు. ప్రపంచవ్యాప్తంగా విద్యుత్ ఉత్పత్తిలో సోలార్, విండ్ వంటి ప్రత్యామ్నాయ మార్గాలు అందుబాటులోకి వస్తుండటంతో భవిష్యత్తులో థర్మల్ పవర్ డిమాండ్, బొగ్గు వినియోగం తగ్గే అవకాశం ఉందన్నారు. కేవలం బొగ్గుపైనే ఆధారపడితే సింగరేణి కూడా ఒకప్పటి లా వెనుకబడిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అందుకే ప్రపంచ మార్పులకు అనుగుణంగా కాపర్, గ్రాఫైట్, లిథియం, కోబాల్ట్ వంటి 'క్రిటికల్ మినరల్స్' (కీలక ఖనిజాలు) మైనింగ్ వైపు సింగరేణిని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ?అంతర్జాతీయ అవకాశాలను అధ్యయనం చేసేందుకు సౌత్ ఆఫ్రికా, బ్రెజిల్, ఆస్ట్రేలియా, చిలీ వంటి దేశాల కోసం అంతర్జాతీయ కన్సల్టెంట్లను నియమించామని డిప్యూటీ సీఎం చెప్పారు. ఇప్పటికే కర్ణాటకలోని ఒక గోల్డ్ మైన్ వేలంలో పాల్గొని సాధించామని, ఆ గని ద్వారా భవిష్యత్ లో అక్కడ మైనింగ్ చేస్తే సింగరేణికి నిరంతరం రాయల్టీ లేదా ఆదాయం వస్తుందన్నారు. ప్రస్తుతం సింగరేణిలో 43,000 నుండి 45,000 మంది శాశ్వత ఉద్యోగులు, మరో 30,000 మంది కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ సిబ్బంది పనిచేస్తున్నారని గుర్తుచేశారు. రాష్ట్రంలో, దేశంలో, ప్రపంచంలో ఎక్కడైనా సరే మైనింగ్ బ్లాక్‌లను దక్కించుకునేలా ముందుకు వెళ్లాలన్నారు. 100 ఏళ్లకు పైగా అనుభవం ఉన్న సింగరేణి సంస్థను అంతర్జాతీయ స్థాయిలో అత్యుత్తమ సంస్థగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. ప్రతీ ఒక్కరూ సమష్టిగా పనిచేసి కంపెనీని ఉన్నతస్థాయిలో నిలపడానికి సహకరించాలన్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమర్థవంతమైన, డైనమిక్ నాయకత్వంలో సింగరేణి సంస్థ కొత్త గనుల ప్రారంభం, వ్యాపార విస్తరణ మరియు నూతన ప్రాజెక్టులతో శరవేగంగా ముందుకు సాగుతోందని సాగునీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి కొనియాడారు. భవిష్యత్తులో సింగరేణిని దేశంలోనే అత్యుత్తమ ప్రభుత్వ రంగ సంస్థల్లో ఒకటిగా నిలిపేందుకు తమ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని మంత్రి తెలిపారు. సింగరేణి గొప్పతనాన్ని ఎన్నో వేదికలపై ప్రశంసించానని ఆయన గుర్తుచేసుకున్నారు. సింగరేణి మనమందరం గర్వపడాల్సిన ప్రతిష్టాత్మకమైన సంస్థ అని అభివర్ణించారు. సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షులు శ్రీ వాసిరెడ్డి, ప్రాతినిధ్య కార్మిక సంఘం సెక్రటరీ జనరల్ శ్రీ జనక్ ప్రసాద్, అధికారుల సంఘం అధ్యక్షులు శ్రీ లక్ష్మీపతి గౌడ్ లు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సింగరేణి కోసం అతికీలకమైన నైనీ బొగ్గు బ్లాక్ సాధన కోసం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క స్వయంగా ఒడిశా వెళ్లి అక్కడ ముఖ్యమంత్రిని, స్థానిక ప్రజా ప్రతినిధులను, ప్రజలను కలిసి వారందరినీ ఒప్పించి అన్ని అనుమతులు సాధించారని కొనియాడారు. ఆయన కృషి ఫలితంగా గత ఏడాది నైనీ బొగ్గు బ్లాక్ నుంచి ఉత్పత్తి ప్రారంభమైందని, రాష్ట్ర ఇంధన అవసరాల కోసం ఈ నెలలో తొలి బొగ్గు రేకును సింగరేణికి కూడా రవాణా చేయడం సాధ్యమైందన్నారు. అదే సమయంలో 2013లో యూపీఏ ప్రభుత్వ కేటాయించిన తాడిచెర్ల -2 బొగ్గు బ్లాక్‌కు మైనింగ్ లీజు సాధించడంలోనూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ప్రత్యేక కృషి చేశారని ప్రశంసించారు. అదే సమయంలో బొగ్గు గనుల వేలంలో పాల్గొనకుండా గత బీఆర్ఎస్ పాలకులు సింగరేణిని అడ్డుకోవడం వల్ల కంపెనీ మనుగడకు కీలకమైన రెండు కీలక గనులను సంస్థ చేజార్చుకుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వంలో సింగరేణిలో బొగ్గు బ్లాక్‌ల వేలంలో పాల్గొనడానికి సింగరేణికి అనుమతి ఇవ్వడం వల్ల ఇటీవలే మణుగూరు డిప్‌సైడ్ -2 బ్లాక్‌ను సింగరేణి చేజిక్కించుకుందని వారు వివరించారు. బొగ్గు ఉత్పత్తికి పరిమితమైన సింగరేణి సంస్థను కీలక ఖనిజ రంగం వైపు తీసుకెళ్తు అంతర్జాతీయ సంస్థగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముందుకు వెళు న్నారని పేర్కొన్నారు. కర్ణాటకలో బంగారం, రాగి ఖనిజ అన్వేషణ లైసెన్స్ కూడా సింగరేణి దక్కించుకోవడంలో ప్రజా ప్రభుత్వంలో సింగరేణి సాధించిన మరో విజయమన్నారు. అదే సమయంలో కార్మికుల సంక్షేమానికి అనేక చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. కాంట్రాక్టు కార్మికులకు బోనస్ పంపిణీ చరిత్రాత్మకమన్నారు. డిపెండెంట్ ఉద్యోగాల్లో గరిష్ట వయో పరిమితిని 35 ఏళ్ల నుంచి 40 ఏళ్లకు పెంచడం వల్ల వందల మంది లబ్ధిపొందారన్నారు. ఈ ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షులు శ్రీ వాసిరెడ్డి సీతారామయ్య, జనరల్ సెక్రటరీ శ్రీ రాజ్ కుమార్, ప్రాతినిధ్య కార్మిక సంఘం సెక్రటరీ జనరల్ శ్రీ జనక్ ప్రసాద్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ నర్సింహారెడ్డి, అధికారుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు శ్రీ లక్ష్మీపతి గౌడ్, శ్రీ పెద్ది నర్సింహులు, అన్ని ఏరియాలకు సంబంధించిన గుర్తింపు, ప్రాతినిధ్య, అధికార సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.












## సూర్యాపేట జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ భవిష్యత్ ప్రజా పాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ ఆగస్టు 26 :** కోదాడ మండలం ద్వారకుంట దగ్గర కంటైనర్‌ను ఢీకొట్టిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన సీఎం. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని సీఎస్ ను ఆదేశించిన సీఎం.

## ఈనెల 27న,28న పెద్ద చింతరేవుల దేవాలయ ఆవరణలో ప్రత్యేక యాగపూజలు, వరలక్ష్మి వ్రతాలు....







- 27న ఉడిపి పాలిమర్ పీఠాధిపతి శ్రీ1008 శ్రీ విద్యా దిశ శ్రీపాదుల వారి 70వ జన్మదినోత్సవ యాగ పూజలు
- 28న శ్రావణ పౌర్ణమి నాడు వరలక్ష్మీ వ్రతాలు, రక్షాబంధన్.

**ఆలయ ప్రధాన అర్చకులు ఆద్య చక్రవర్తి కేశవ చార్యులు**

**జోగులాంబ గద్వాల: భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ :** జిల్లా ధరూర్ మండల పరిధిలోని జూరాల డ్యాం సమీపం పెద్ద చింతరేవుల దేవాలయ ప్రాంగణంలోనీ శ్రీ ఆంజనేయస్వామి అన్నప్రసాద ట్రస్ట్ భవనంలో ఈనెల 27న, 28న గురు,శుక్రవారాలలో ప్రత్యేకంగా యాగాలు, హోమాలు, వరలక్ష్మి వ్రతాలు పూజలు నిర్వహిస్తున్నట్లు శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు ఆద్య చక్రవర్తి కేశవాచార్యులు తెలిపారు. ఉడిపి పాలిమర్ మఠం పీఠాధిపతులు శ్రీ 1008 శ్రీ విద్యాదిశ శ్రీపాదుల వారు యొక్క 70వ వసంతాల జన్మదినోత్సవ శాంతి యాగం ,ఇతర పూజలు ఉదయం 9గంటల నుండి ఉడిపి వేద పండితులచే శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈనెల 28న శుక్రవారం శ్రావణ పౌర్ణమి పురస్కరించుకొనీ ఉడిపి పాలిమార్ పీఠాధిపతులు శ్రీ 1008 శ్రీ విద్యాదిశ శ్రీపాదుల వారు, శ్రీ 1008 విద్యా రాజేశ్వర శ్రీపాదలవారు సన్నిధిలో వరమహాలక్ష్మి (వరలక్ష్మి) వ్రతాలు, యజుర్వేద ఉపకర్మ, హయగ్రీవ స్వామి జయంతి ఉత్సవం, యజ్ఞోపవీతధారణ, రక్షాబంధన్, శ్రావణ పౌర్ణమి ప్రవీతో పావనం, పీఠాధిపతుల చే భక్తులకు ఆశీర్వచనం, పీఠాధిపతులకు పాద పూజలు, ప్రతిరోజు నిర్వహించే నవగ్రహ హోమాలు, పవన హోమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు పెద్ద చింతరేవుల ఆంజనేయ స్వామి అన్నప్రసాద ట్రస్ట్ వారిచే అన్న ప్రసాద వసతి కల్పించనున్నట్లు తెలిపారు. పై పూజలలో భక్తులు స్వయంగా పాల్గొనుటకు సెల్ నెంబర్ 9959251123, 9949789241, 9440807109, 9440770020, లలో సంప్రదించవచ్చునని తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ ఆంజనేయస్వామి స్వామివారి కృపా కటాక్షాలు, పీఠాధిపతుల ఆశీర్వచనం పొందాలని ఆయన కోరారు.

## అర్ధరాత్రి పిలుపు... వెంటనే స్పందించిన మానవత్వం

- యూత్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కన్వీనర్ దామగట్ల కుమార్


**నాగర్‌కర్నూల్ : భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ :** ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గణేష్ (16 సంవత్సరాలు) అనే చెంచు బాలుడికి ప్లేట్లెట్స్ అత్యవసరంగా అవసరమైన నేపథ్యంలో, రాత్రి 11 గంటలకు యూత్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కన్వీనర్ దామగట్ల కుమార్ చేసిన అత్యవసర రక్తదాతల అభ్యర్థనకు పలువురు వెంటనే స్పందించారు. ఈ అత్యవసర పిలుపునకు స్పందించి సహకరించిన గట్టు నెల్లికుదురు డిప్యూటీ సర్పంచ్ శ్రీ బాలస్వామి, అలాగే వైద్య ఆరోగ్య శాఖలో లెప్రసీ అధికారిగా విధులు నిర్వహిస్తున్న శ్రీ సుకుమార్ సేవా స్ఫూర్తిని ప్రదర్శించారు. రాత్రి వేళలో కూడా ఒక చెంచు బాలుడి ప్రాణరక్షణ కోసం ముందుకు రావడం వారి మానవత్వానికి నిదర్శనం అని పలువురు అభినందించారు. యూత్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కన్వీనర్ దామగట్ల కుమార్ అభ్యర్థనకు వెంటనే స్పందించిన శ్రీ బాలస్వామి, శ్రీ సుకుమార్‌కి యూత్ రెడ్ క్రాస్ సొసైటీ, నాగర్‌కర్నూల్ తరపున ప్రత్యేక అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సేవా కార్యక్రమంలో యూత్ రెడ్ క్రాస్ స్టేట్ మేనేజింగ్ కమిటీ సభ్యులు శ్రీ సి. రమేష్ రెడ్డి గారు, యూత్ రెడ్ క్రాస్ జిల్లా కన్వీనర్ శ్రీ దామగట్ల కుమార్ గారు బాలస్వామి, సుకుమార్ గారి సేవా స్ఫూర్తిని ప్రత్యేకంగా అభినందించారు. అత్యవసర సమయంలో స్పందించిన మీ సేవకు హృదయపూర్వక ధన్యవాదాలు. తెలిపారు





## 40 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రాణాలకు తెగించిన టీబీజేపీ చీఫ్ 15,000 కోట్ల ఫీజు బకాయిలపై 2 రోజుల నిరాహార దీక్ష విజయవంతం





- ఫీజుల బకాయి బీజేపీ లడాయి

**హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 26:** విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఫీజు రీయింబర్స్మెంట్ పేరుతో మోసం చేస్తూ, 40 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తూ 15,000 కోట్ల బకాయిలను పెండింగ్‌లో పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయం ఆహారం, నీళ్లు సైతం తీసుకోకుండా విద్యార్థుల కోసం దీక్ష కొనసాగించడంతో ఆయన ఆరోగ్యం క్షీణించి, రక్తపోటు బిపి 90/60 కి పడిపోయిందనిలి వైద్యులు ధ్రువీకరించారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన ఆయన నిబద్ధత పట్ల పార్టీ శ్రేణులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం 'ఫీజుల బకాయి -బీజేపీ లడాయి' పేరుతో సాగిన ఈ దీక్షను రాజ్యసభ సభ్యులు డా.కె.లక్ష్మణ్, శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి విద్యార్థులతో కలిసి నిమ్మరసం అందించి విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఎమ్మెల్సీ మల్క కొమరయ్య, ప్రధాన కార్యదర్శులు డా. ఎన్. గౌతమ్ రావు తూళ్ల వీరేందర్ గౌడ్, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గంధమల్ల ఆనంద్‌గౌడ్, మహంకాళి సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షులు భరత్‌గౌడ్ వివిధ సంఘాల మోర్చాల నాయకులు, ఓబీసీ మోర్చా నాయకులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని దీక్షను విజయవంతం చేశారు. దీక్ష విరమించి నప్పటికీ, ప్రభుత్వం బకాయిలు పూర్తిగా చెల్లించే వరకు పోరాటం ఆపేది లేదని బీజేపీ నేతలు స్పష్టం చేశారు. ఈ మహోన్నతమైన దీక్ష కార్యక్రమంలో పాల్గొన్న తోలుపునూరి రమేష్ గౌడ్ (బిజెపి ఓబీసీ మోర్చా మహంకాళి సికింద్రాబాదు జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్) సిరిమల్లె ప్రేమ్ కుమార్. (మహంకాళి సికింద్రాబాద్ జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు) పాల్గొని దీక్ష కార్యక్రమానికి మద్దతు తెలపడం జరిగింది.





# హైదరాబాద్ విమోచన చరిత్రను ప్రతి ఇంటికీ చేరుస్తాం

**బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, తెలంగాణ విమోచన కమిటీ చైర్మన్ డా. బూర నర్సయ్య గౌడ్**

**26-08-2026 హైదరాబాద్:** తెలంగాణ ప్రాంతం దశాబ్దాలుగా వివక్షకు, అణచివేతకు గురైందని, దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వస్తే నిజాం నిరంకుశ పాలన, రజాకార్ల రక్తచరిత్ర నుంచి తెలంగాణకు 1948 సెప్టెంబర్ 17నే విమోచనం లభించిందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, తెలంగాణ విమోచన కమిటీ చైర్మన్ డా. బూర నర్సయ్య గౌడ్ స్పష్టం చేశారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నిజాం పాలన కింద ఉన్న కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల్లో సెప్టెంబర్ 17ను ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహిస్తుంటే, పోరాటానికి కేంద్రబిందువైన తెలంగాణలో మాత్రం అమరవీరులకు అధికారిక గుర్తింపు ఇవ్వకపోవడం చారిత్రక అన్యాయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో 1969 తొలిదశ ఉద్యమంలో 369 మంది, మలిదశలో దాదాపు 1,200 మంది బలిదానాలు చేశారని, రాష్ట్రం ఏర్పడి 13 ఏళ్లు గడుస్తున్నా అమరవీరుల స్థూపానికి తాళాలు వేసి ఉండటం, సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేయకపోవడం ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. సుందర్‌లాల్ కమిటీ నివేదిక ప్రకారం విమోచన పోరాటంలో సుమారు 20 వేల మంది ప్రాణాలు కోల్పోయారని, నిజాం పాలన ముగిసినా గడీల రాజకీయ సంస్కృతి కొనసాగుతోందని బూర నర్సయ్య గౌడ్ విమర్శించారు. తెలంగాణ విమోచన పోరాటం ఏ ఒక్క మతానికో సంబంధించింది కాదని, నిజాం అకృత్యాలకు వ్యతిరేకంగా కలం పట్టిన ముస్లిం జర్నలిస్ట్ షోయబుల్లా ఖాన్‌ను రజాకార్లు పొట్టనబెట్టుకున్న ఉదంతమే ఇందుకు నిదర్శనమని గుర్తుచేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఓటు బ్యాంకు, అప్పీజ్మెంట్ రాజకీయాల కోసం ఎంఐఎంకు తలొగ్గి చారిత్రక వాస్తవాలను వక్రీకరిస్తున్నాయని, మరోవైపు కమ్యూనిస్టు పార్టీలు కూడా తమ



అస్తిత్వాన్ని తాకట్టు పెట్టాయని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే అధికారికంగా విమోచన ఉత్సవాలు నిర్వహిస్తోందని, అదే స్ఫూర్తితో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు సూచనల మేరకు విమోచన చరిత్రను ప్రతి గడపకూ చేర్చేందుకు 'తెలంగాణ విమోచన ఉత్సవ కమిటీ' ఆధ్వర్యంలో సమగ్ర కార్యాచరణను రూపొందించినట్లు ప్రకటించారు.

**ఈ సందర్భంగా తెలంగాణ విమోచన సాధన కోసం బీజేపీ తరపున 7 ప్రధాన డిమాండ్లను ఆయన రాష్ట్ర ప్రభుత్వం ముందుంచారు:**

**సెప్టెంబర్ 17ను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవంగా నిర్వహించాలి. విమోచన ప్రదాత సర్దార్ వల్లభభాయ్ పటేల్ భారీ స్మారక చిహ్నం 'స్టాచ్యూ ఆఫ్ లిబరేషన్ - తెలంగాణ'ను హైదరాబాద్‌లో నెలకొల్పాలి. అంతర్జాతీయ ప్రమాణాలతో 'తెలంగాణ విమోచన మ్యూజియం' ఏర్పాటు చేయాలి. ప్రతి జిల్లా కేంద్రంలో 'తెలంగాణ విమోచన స్మృతి కేంద్రం' నిర్మించాలి. తెలంగాణ విమోచన చరిత్రను అధికారిక పాఠ్యపుస్తకాలలో చేర్చాలి. అమరవీరులు, ఉద్యమకారుల సమగ్ర జాబితాను రూపొందించి వారికి, వారి కుటుంబాలకు తగిన గుర్తింపు, గౌరవం ఇవ్వాలి. వీరబైరాన్‌పల్లి, పరకాల (డెక్కన్ జలియన్‌వాలాబాగ్), కడవెండి, జోడేఘాట్, నిర్మల్, నల్గొండ వంటి చారిత్రక ప్రాంతాలను కలుపుతూ 'తెలంగాణ విమోచన పర్యాటక సర్క్యూట్'ను అభివృద్ధి చేయాలి. అదేవిధంగా, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం, ప్రజాస్వామ్య పునరుద్ధరణ కోసం బీజేపీ 5 కీలక ప్రతిజ్ఞలను ప్రకటించిందని తెలిపారు:**

**రజాకార్ రాజకీయ వారసత్వ కలయిక అయిన ఎంఐఎం, కాంగ్రెస్, బీఆర్ఎస్ కూటమికి చరమగీతం పాడటం. శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రమంతటా పన్నులు, చట్టాల అమలులో సమానత్వం ఉండేలా "ఒకే రాష్ట్రం - ఒకే రూల్" విధానాన్ని తీసుకురావడం. తరతరాలుగా కొనసాగుతున్న గడీల, కుటుంబ రాజకీయాలకు ముగింపు పలికి నిజమైన ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పడం. వేల కోట్ల అవినీతి, అరాచకం, అణచివేత పాలన నుంచి తెలంగాణకు విముక్తి కల్పించడం.**

**ఆత్మగౌరవంతో కూడిన సంపూర్ణ అభివృద్ధి చెందిన తెలంగాణను బీజేపీ ద్వారానే సాధించడం.**

ఈ ఉద్యమ కార్యాచరణలో భాగంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా గారు, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ గారు, కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి గారు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ గారు తదితరుల చొరవతో కేంద్ర ప్రభుత్వం పరేడ్ గ్రౌండ్స్‌లో అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవాలను నిర్వహించింది. అదేవిధంగా ఈ ఆగస్టు 27న వీరభైరాన్‌పల్లిలో, సెప్టెంబర్ 2న పరకాల అమరధామంలో అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, సెప్టెంబర్ 17 వరకు రాష్ట్రవ్యాప్తంగా విస్తృత కార్యక్రమాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. సెప్టెంబర్ 17న కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్ ల ఆధ్వర్యంలో పరేడ్ గ్రౌండ్స్‌లో భారీ బహిరంగ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇది నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ పోరాటమని, పార్టీలు, మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఈ చరిత్ర పునరుజ్జీవన యజ్ఞంలో భాగస్వామ్యం కావాలని డా. బూర నర్సయ్య గౌడ్ పిలుపునిచ్చారు.

# బంజారా సంస్కృతి వైభవాన్ని చాటిన తీజ్ పండుగ వేడుకలు

- **సంప్రదాయాలు, ఆచారాలతో కన్నుల పండువగా తీజ్ సంబరాలు.. ముఖ్య అతిథులుగా దూదుచౌహాన్, దశరథ్ నాయక్ హాజరు**

**రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన :** బంజారా గిరిజనుల ఆచారాలు, సంప్రదాయాలు, సంస్కృతికి ప్రతీకగా నిలిచే తీజ్ పండుగ వేడుకలు కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. రామావత్ జ్యోతి-దశరథ్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో తీజ్ పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక వేడుకలు బంజారా సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా కన్నుల పండువగా సాగాయి. మహిళలు, యువతులు సంప్రదాయ దుస్తులు ధరించి తీజ్ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొనగా, కుటుంబ సభ్యులు, బంధువులు, ఆత్మీయుల సందడితో పండుగ వాతావరణం నెలకొంది. ఈ వేడుకలకు భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదుచౌహాన్, లంబాడా హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీటీసీ జరుపుల జె. దశరథ్ నాయక్ ముఖ్య అతిథులుగా హాజరై తీజ్ పండుగ సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రామావత్ జ్యోతి-దశరథ్ కుటుంబ సభ్యులతో కలిసి తీజ్ పండుగ విందులో పాల్గొని



ఆత్మీయంగా ముచ్చటించారు. ఈ సందర్భంగా దూదుచౌహాన్ మాట్లాడుతూ.. "తీజ్ పండుగ బంజారా సమాజానికి కేవలం ఒక పండుగ మాత్రమే కాదు.. తరతరాలుగా వస్తున్న సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలను భవిష్యత్ తరాలకు అందించే గొప్ప సాంస్కృతిక వారధి. మన పూర్వీకుల నుంచి అందిన ఈ సంప్రదాయాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత. బంజారా సంస్కృతి ఎక్కడ ఉన్నా.. మన ఐక్యత, మన సంప్రదాయం, మన ఆత్మగౌరవం చిరస్థాయిగా నిలవాలి" అని అన్నారు. లంబాడా హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీటీసీ జరుపుల జె. దశరథ్ నాయక్ మాట్లాడుతూ.. "తీజ్ పండుగలో మహిళల పాత్ర ఎంతో విశిష్టమైనది. కుటుంబ సౌభాగ్యం, పచ్చని పంటలు, సమాజ శ్రేయస్సు కోసం భక్తిశ్రద్ధలతో నిర్వహించే ఈ వేడుకలు బంజారా జీవన విధానానికి అద్దం పడుతున్నాయి. మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ భావితరాలకు అందించడమే మనందరి కర్తవ్యం" అని పేర్కొన్నారు. తీజ్ పండుగ సందర్భంగా సంప్రదాయ బంజారా వస్త్రధారణ, అలంకరణలు, ఆచార వ్యవహారాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మహిళలు సంప్రదాయ గీతాలు, నృత్యాలతో వేడుకలకు మరింత శోభను తీసుకురాగా.. చిన్నారులు, యువత పాల్గొనడంతో పండుగ సందడి మరింత పెరిగింది. కుటుంబ సభ్యులు పరస్పరం తీజ్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. "సంప్రదాయం మన మూలం.. సంస్కృతి మన బలం.. ఐక్యత మన ఆత్మగౌరవం" అనే సందేశంతో నిర్వహించిన తీజ్ వేడుకలు బంజారా సమాజంలో సాంస్కృతిక చైతన్యాన్ని చాటిచెప్పాయి. పండుగను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన విందులో దూదుచౌహాన్, దశరథ్ నాయక్‌తో పాటు కుటుంబ సభ్యులు, బంధువులు, ఆత్మీయులు పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు. బంజారా గిరిజనుల విశిష్టమైన సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచానికి పరిచయం చేసేలా తీజ్ పండుగ వేడుకలు ఘనంగా జరగడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఆధునికత ఎంత పెరిగినా తమ మూలాలను, పూర్వీకుల ఆచారాలను మరువకుండా యువతరం ముందుకు తీసుకెళ్లాలని ఈ సందర్భంగా పలువురు పిలుపునిచ్చారు.

# తీజ్ పండుగ సందర్భంగా దూదుచౌహాన్‌కు ప్రత్యేక శుభాకాంక్షలు

- **బంజారా సంస్కృతి, సంప్రదాయాల వైభవానికి ప్రతీకగా తీజ్ పండుగ**
- **భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదుచౌహాన్‌ను కలిసి అభినందించిన బంజారా భారత్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జగన్ నాయక్ విస్లావత్, బంజారా నాయకులు**

**రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన:** బంజారా గిరిజనుల సంస్కృతి,సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలకు ప్రతీకగా నిలిచే తీజ్ పండుగను తెలంగాణ రాష్ట్రంలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న సందర్భంగా భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదుచౌహాన్‌కు బంజారా భారత్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జగన్ నాయక్ విస్లావత్‌తో పాటు పలువురు బంజారా నాయకులు ప్రత్యేక తీజ్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దూదుచౌహాన్‌ను ఆత్మీయంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. తీజ్ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయనతో కొద్దిసేపు ఆత్మీయంగా ముచ్చటించారు. బంజారా సమాజానికి తీజ్ పండుగ అత్యంత ప్రత్యేకమైన పండుగ అని బంజారా నాయకులు పేర్కొన్నారు తరతరాలుగా బంజారా గిరిజన సమాజంలో కొనసాగుతున్న సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలను ప్రతిబింబించేలా తీజ్ పండుగను ప్రతి ఏటా భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో బంజారా కుటుంబాలు పెద్ద ఎత్తున తీజ్ వేడుకలను నిర్వహిస్తూ తమ సంస్కృతి వైభవాన్ని చాటుతున్నాయని తెలిపారు.

**బంజారా సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక**

తీజ్ పండుగ సందర్భంగా బంజారా మహిళలు, యువతులు సంప్రదాయ దుస్తులు, ప్రత్యేకమైన ఆభరణాలతో ముస్తాబై వేడుకల్లో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. తీజ్ మొక్కలను సంప్రదాయబద్ధంగా అలంకరించి పూజలు నిర్వహిస్తూ,కుటుంబ సభ్యుల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, కుటుంబ శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేస్తారు. సంప్రదాయ పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ ఆనందోత్సాహాలతో పండుగను జరుపుకోవడం బంజారా సంస్కృతిలో ఎంతో ప్రాధాన్యత కలిగిన సంప్రదాయమని నాయకులు తెలిపారు. తీజ్ పండుగ కేవలం ఒక పండుగ మాత్రమే కాదని, బంజారా సమాజంలోని కుటుంబ బంధాలు, ఆత్మీయత, ఐక్యత, సంప్రదాయాలను ప్రతిబింబించే గొప్ప సాంస్కృతిక వేడుక అని పేర్కొన్నారు. ఈ పండుగ సందర్భంగా దూర ప్రాంతాల్లో ఉన్న కుటుంబ సభ్యులు,



బంధువులు ఒకచోట చేరి పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందాన్ని పంచుకోవడం ప్రత్యేకతగా నిలుస్తుందన్నారు.

**దూదుచౌహాన్‌కు శుభాకాంక్షలు**

ఈ సందర్భంగా బంజారా భారత్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జగన్ నాయక్ విస్లావత్ మాట్లాడుతూ తీజ్ పండుగ సందర్భంగా భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదుచౌహాన్‌కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. తీజ్ పండుగ బంజారా సమాజానికి ఎంతో పవిత్రమైనదని, బంజారా గిరిజనుల ప్రత్యేక సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు పరిచయం చేసే గొప్ప అవకాశం ఈ పండుగ ద్వారా లభిస్తుందని అన్నారు. బంజారా సమాజంలో ఐక్యతను మరింత బలోపేతం చేయడంతో పాటు యువతలో తమ సంస్కృతి పట్ల అవగాహన, గౌరవం పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ఆధునిక జీవన విధానంలో ఎన్ని మార్పులు వచ్చినా పూర్వీకుల నుంచి వస్తున్న గొప్ప ఆచారాలను మరచిపోకుండా వాటిని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.

**భావితరాలకు సంస్కృతి అందించాలి**

బంజారా సంస్కృతి, సంప్రదాయాలు దేశంలోనే ప్రత్యేకమైన గుర్తింపును కలిగి ఉన్నాయని నాయకులు పేర్కొన్నారు. తీజ్, సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి, ఇతర బంజారా సంప్రదాయ పండుగలను ఘనంగా నిర్వహించడం ద్వారా తమ మూలాలను గుర్తు చేసుకోవడంతో పాటు భావితరాలకు సంస్కృతిని అందించవచ్చన్నారు. ప్రస్తుత తరం యువత తీజ్ పండుగ ప్రాధాన్యతను తెలుసుకుని తమ పిల్లలకు కూడా బంజారా ఆచారాలు, సంప్రదాయాలు, సంస్కృతి గురించి వివరించాలని సూచించారు. పండుగలను కేవలం వేడుకలుగా కాకుండా బంజారా సమాజ చరిత్ర, సంస్కృతి, జీవన విధానాన్ని ప్రతిబింబించే సాంస్కృతిక వారసత్వంగా భావించి పరిరక్షించాల్సిన అవసరం ఉందన్నారు.

**ఐక్యత, ఆత్మీయతకు నిలువెత్తు నిదర్శనం**


తీజ్ పండుగ సందర్భంగా దూదుచౌహాన్‌ను కలిసి బంజారా నాయకులు శుభాకాంక్షలు తెలపడం పట్ల కుటుంబ సభ్యులు, బంధువులు, సన్నిహితులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తీజ్ పండుగ శుభాకాంక్షలను పరస్పరం తెలియజేసుకుంటూ బంజారా సమాజం మరింత ఐక్యంగా, అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. "తీజ్ పండుగ బంజారా గిరిజనుల ఆత్మగౌరవానికి, సంస్కృతి సంప్రదాయాలకు, కుటుంబ ఐక్యతకు ప్రతీక. మన పూర్వీకులు అందించిన ఈ గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత. తీజ్ పండుగ ప్రతి బంజారా కుటుంబంలో ఆనందం, సుఖసంతోషాలు, శ్రేయస్సు నింపాలని కోరుకుంటున్నాం" అని బంజారా నాయకులు ఆకాంక్షించారు. తీజ్ పండుగ సందర్భంగా జరిగిన ఈ ఆత్మీయ కలయిక బంజారా సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రతీకగా నిలిచింది. దూదుచౌహాన్‌కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ జగన్ నాయక్ విస్లావత్, బంజారా నాయకులు తీజ్ పండుగను సంప్రదాయ బద్ధంగా ఘనంగా నిర్వహించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ వ్యాప్తంగా బంజారా కుటుంబాలు తీజ్ పండుగను అత్యంత వైభవంగా నిర్వహిస్తూ తమ ప్రత్యేకతను చాటుతున్న వేళ, దూదుచౌహాన్‌కు బంజారా నాయకులు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సందర్భంగా బంజారా సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని వారు ఆకాంక్షించారు.

## సుజయ్ ప్రొడక్షన్స్ & అర్ఎన్ క్రియేషన్స్ నూతన చిత్రం ప్రారంభం!




యష్ తేజ్, జయశ్రీ జంటగా సుజయ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌లో అర్ఎన్ క్రియేషన్స్ సమర్పణలో చందు దర్శకత్వంలో కె గోపాల్, జె రవీందర్ నిర్మాతలుగా తెరకెక్కబోతున్న ప్రేమకథ చిత్రం పూజా కార్యక్రమాలతో ప్రారంభం అయ్యింది. ఈ కార్యక్రమంలో నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ్ కెమెరా స్విచ్ ఆన్ చెయ్యగా ముహూర్తం సన్నివేశానికి దర్శకుడు వివిఎన్ ఆదిత్య క్లాప్ కొట్టారు అలాగే మామిడి హరికృష్ణ స్క్రిప్ట్‌ను చిత్ర యూనిట్‌కు అందజేశారు. ప్రేమించుకొనే యువత తల్లి తండ్రులని దృష్టిలో ఉంచుకుంటే ఏం దృష్టిలో ఉంచుకుంటే ఏం జరుగుతుంది? ప్రేమలో ఉన్న అబ్బాయి అమ్మాయి వారి పేరెంట్స్ గురుంచి ఎలా ఆలోచిస్తారు? వంటి సంఘటనలతో ఈ సినిమా కథాంశం ఉంటుందని దర్శకుడు చందు చెబుతున్నారు. ఒక సరికొత్త ప్రేమను తెరమీద ఆవిష్కరించబోతున్నందుకు ఆనందంగా ఉందని నిర్మాతలు కె గోపాల్, జె రవీందర్ తెలిపారు. ఈ చిత్రానికి ప్రొడక్షన్ డిజైనర్ భూపతి యాదగిరి, సంగీతం నాగ వంశీ, సినిమాటోగ్రఫీ నాని బిశెట్టి, సురేష్ జిల్లా, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ రామకృష్ణ.

## మరోసారి దాతృత్వం చాటుకున్న మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి




- **పేద విద్యార్థినికి ఉన్నత చదువుకు అండగా నిలిచారు**
- **బి.పీ.ఎడ్ కోర్సు మొదటి సంవత్సరం ఫీజు కోసం రూ.32,000/- రూపాయల చెక్కు అందజేత**
- **కోర్సు పూర్తయ్యే వరకు పూర్తి అండగా ఉంటానని హామీ**

**నాగర్‌కర్నూల్: భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ :** మున్సిపాలిటీ పరిధిలోని ఎండబెట్ల గ్రామానికి చెందిన కొంగరి గౌరమ్మ, బాలస్వామి దంపతుల కుమార్తె అయిన రేవతి బి.పీ.ఎడ్ కోర్సులో సీటు సాధించింది,అయితే కుటుంబ ఆర్థిక పరిస్థితుల కారణంగా కళాశాల ఫీజు చెల్లించడం కష్టంగా మారింది.విషయం తెలుసుకున్న మర్రి జనార్దన్ రెడ్డి విద్యార్థిని రేవతి ఉన్నత విద్యను అభ్యసించాలనే లక్ష్యానికి ఆర్థిక ఇబ్బందులు అడ్డంకిగా మారకుండా బి.పీ.ఎడ్ కోర్సు మొదటి సంవత్సరం ఫీజును మాజీ ఎమ్మెల్యే శ్రీ మర్రి జనార్దన్ రెడ్డి తన స్వంత నిధులు 32,000/- రూపాయల చెక్కును అందజేసి అండగా నిలిచారు.విద్యార్థిని రేవతి కోర్సును విజయవంతంగా పూర్తి చేసే వరకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ పూర్తి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా మర్రి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ పేదరికం ఏ విద్యార్థి కలలకు అడ్డంకి కాకూడదు. ఆర్థిక పరిస్థితుల కారణంగా ఏ ఒక్కరి చదువు ఆగిపోకూడదన్నదే నా ఆకాంక్ష. చదువుకోవాలనే తపన ఉన్న ప్రతి పేద విద్యార్థికి నా వంతు సహాయం అందిస్తాను. రేవతి తన కోర్సును విజయవంతంగా పూర్తి చేసి, మంచి భవిష్యత్తును నిర్మించుకునే వరకు అండగా ఉంటాను." అని తెలిపారు.పేద విద్యార్థుల విద్యకు ఆర్థిక సహాయాలు అందిస్తూ, వారి భవిష్యత్తుకు భరోసాగా నిలుస్తున్న మర్రి జనార్దన్ రెడ్డికి విద్యార్థిని తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

## సబేరా కాలనీలో ఘనంగా మిలాద్-ఉన్-నబి వేడుకలు




**ఉప్పల్, ఆగష్టు 26(భవిష్యత్ ప్రజా పాలన):** ఇస్లాం మత ప్రవక్త హజరత్ మహమ్మద్ జన్మదిన పురస్కరించుకొని ముస్లిం సోదరులు పవిత్రంగా జరుపుకునే ఈ పండుగ మిలాద్ నబీ పర్వదిన సందర్భంగా కెసిఆర్ నగర్ సబేరా కాలనీలో ముస్లిం మత పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా అన్న ప్రసాద కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మహమ్మద్ సాదిక్,మహమ్మద్ అశ్వక్, మజార్, ఫారోక్, జాంగిర్ ఖాన్, సత్తార్, లియాక్, అక్బర్, నూర్, గౌస్, మునీర్ సుభాని ఆస్కర్, అయసన్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ అంధుల క్రికెట్ దినోత్సవం



**భవిష్యత్తు ప్రజాపాలన/ రవీంద్ర భారతి :** జాతీయ అంధుల క్రికెట్ దినోత్సవాన్ని తెలంగాణ అందుల క్రికెట్ సంఘం (సిఏబిటి) ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్ రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అర్జున అవార్డు గ్రహీత, అంధ క్రికెటర్ అజయ్ కుమార్ రెడ్డి హాజరై, జ్యోతి ప్రజల చేసి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంధులు అయినప్పటికీ కూడా ఆత్మస్థైర్యంతో క్రికెట్లో ప్రతిభ కనబరచడం ఎంతో అభినందనేయమన్నారు. భవిష్యత్తులో అంధ క్రికెట్ క్రీడాకారులు మరిన్ని అవార్డులు సాధించాలని ఆయన సూచించారు. తెలంగాణ అందుల క్రికెట్ సంఘం (సిఏబిటి) అధ్యక్షులు జి. శ్రీధర్, సెక్రెటరీ కె అనిల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంధ క్రికెటర్లకు మరింత ప్రోత్సాహం కల్పిస్తూ, సౌకర్యాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం తెలంగాణ అంధుల క్రికెట్ సంఘం క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేసి, అభినందించారు. అనంతరం సిఏబిటి బోర్డు సభ్యులను ప్రకటించారు. కార్యక్రమంలో సిఏబిటి కోశాధికారి డాక్టర్ సిహెచ్ హరీష్ కుమార్, జనహిత వెల్ఫేర్ సొసైటీ ఫౌండర్, ప్రెసిడెంట్ ఉమామహేశ్వర్ రెడ్డి, ఉదయ్ ప్రవీణ్, కృష్ణవేణి, అబినాష్ కులకర్ణి, అంతర్జాతీయ న్యాయవాది శ్రీనివాస్ కావేటి తదితరులు పాల్గొన్నారు.

# పెట్టుబడులను ఆకర్షించేలా ఇన్వెస్ట్ తెలంగాణ



- నిపుణులతో కమిటీల ఏర్పాటు

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ ఆగస్టు 26 :** తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2026- ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్ నిర్వహణలో భాగంగా ప్రజాభవన్‌లో తక్షణమే ప్రత్యేక వార్ రూమ్‌ను ఏర్పాటు చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్ కోసం సమ్మిట్ సందర్భంగా కుదుర్చుకున్న అవగాహన ఒప్పందాల ప్రస్తుత పురోగతిపై సమగ్ర విశ్లేషణ చేసేందుకు ప్రత్యేకంగా కమిటీకి బాధ్యతలు అప్పగించాలన్నారు. డిసెంబర్ లో జరగనున్న సమ్మిట్ కోసం దేశీయంగా, అంతర్జాతీయంగా విస్తృతంగా రోడ్ షోలు నిర్వహించి పెట్టుబడిదారులను ఆకర్షించాలని చెప్పారు. ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్ కోసం అతిథులకు ఆహ్వాన పత్రాలను ఏమాత్రం ఆలస్యం చేయకుండా త్వరగా పంపించే ప్రక్రియను



అతిథులకు ఆహ్వాన పత్రాలను ఏమాత్రం ఆలస్యం చేయకుండా త్వరగా పంపించే ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. బుధవారం నాడు మహాత్మా పూలే ప్రజాభవన్ లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన మంత్రివర్గ ఉపసంఘం సమావేశమైంది. ఈ సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సహా పలువురు అధికారులు పాల్గొన్నారు. సీనియర్ అధికారి ఆధ్వర్యంలో ఈ వార్ రూమ్ పర్యవేక్షణ బాధ్యతలను సీఎస్ పటిష్టం చేయాలని సూచించారు. సమ్మిట్ కోసం ఏర్పాటు చేసిన వివిధ కమిటీలలో అవసరమైన నిపుణులను కీలక అధికారులను తీసుకోవలని ఆయన చెప్పారు. గతంలో జరిగిన గ్లోబల్ వేగవంతం చేయాలన్నారు. సమ్మిట్ పనుల పురోగతిపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రోజుకు కనీసం ఒక గంట కేటాయించి రోజువారీ



సమీక్షలు నిర్వహించాలని, ప్రతి కమిటీకి కేటాయించిన బాధ్యతలను టైమ్‌లైన్ ప్రకారం పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు.

# అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక.. రాఖీ



- రక్షాబంధన్ వేళ వెల్లివిరిసే ఆత్మీయతలు
- చేతికి రాఖీ.. గుండెల్లో అనురాగం.. సోదరత్వమే సందేశం

**హైదరాబాద్, ఆగస్టు 26 భవిష్యత్ ప్రజాపాలన స్టేట్ బ్యూరో విజయ్ :** అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ పండుగ వచ్చిందంటే చాలు.. ప్రతి ఇంటా సందడి నెలకొంటుంది. ప్రేమకు ప్రతిరూపంగా సోదరి తన సోదరుడి మణికట్టుకు రాఖీ కట్టి.. అతని ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలను ఆకాంక్షిస్తుంది. సోదరుడు కూడా తన సోదరికి జీవితాంతం అండగా ఉంటానంటూ భరోసా ఇస్తాడు. అందుకే రాఖీ పండుగ కేవలం ఒక సంప్రదాయ వేడుకగా కాకుండా.. కుటుంబ బంధాలను మరింత బలోపేతం చేసే ఆత్మీయ పండుగగా నిలిచింది.

**రాఖీ దారంలో బలమైన బంధం**

చిన్ననాటి నుంచి కలిసి పెరిగిన అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ఎన్నో జ్ఞాపకాలు ఉంటాయి. చిన్న చిన్న విషయాలకే గొడవపడటం.. కాసేపటికే కలిసిపోవడం.. ఒకరిపై మరొకరు అలిగి, మళ్లీ ఆప్యాయంగా మాట్లాడుకోవడం.. ఇలా ఎన్నో మధుర జ్ఞాపకాలకు రాఖీ పండుగ మరోసారి తెరతీస్తుంది. వయసు పెరిగినా.. జీవితంలో ఎన్ని మార్పులు వచ్చినా.. తోబుట్టువుల మధ్య ప్రేమ మాత్రం చెక్కుచెదరదు.

**పల్లె నుంచి పట్టణం వరకు సందడే..**

రాఖీ పండుగ సందర్భంగా పట్టణాలు, పల్లెల్లో సందడి కనిపిస్తుంది. రంగురంగుల రాఖీలు, ప్రత్యేక కానుకలు, మిఠాయిలతో దుకాణాలు కళకళలాడుతాయి. మహిళలు తమ సోదరుల కోసం ఇష్టమైన రాఖీలను ఎంపిక చేసుకుంటారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు కొత్త దుస్తులు ధరించి పండుగను ఆనందంగా జరుపుకుంటారు. ఇంట్లో పూజలు నిర్వహించి, సోదరుడికి తిలకం దిద్ది, హారతి ఇచ్చి రాఖీ కట్టడం సంప్రదాయంగా కొనసాగుతోంది.

**దూరం పెరిగినా.. దారం కలుపుతోంది**

ఉద్యోగాలు, చదువులు, వ్యాపారాల కారణంగా ఎంతోమంది అన్నాచెల్లెళ్లు వివిధ ప్రాంతాల్లో ఉంటున్నారు. ఒకే ఇంట్లో పెరిగిన వారు.. ఇప్పుడు వేర్వేరు నగరాలు, దేశాల్లో జీవిస్తున్నారు. అయినా రాఖీ పండుగ సందర్భంగా వీలైనంత వరకు స్వగ్రామాలకు చేరుకుంటున్నారు. రాలేని వారు కొరియర్ ద్వారా రాఖీలు పంపుతున్నారు. మరికొందరు వీడియో కాల్ ద్వారా రాఖీ వేడుకలను పంచుకుంటున్నారు. సాంకేతికత ఎంత పెరిగినా.. సోదరి చేతితో రాఖీ కట్టించుకోవడంలోని ఆనందానికి సాటిలేదని పలువురు చెబుతున్నారు.

**కానుకల కంటే.. ఆప్యాయతే ముఖ్యం**

రాఖీ సందర్భంగా సోదరులు సోదరీమణులకు వస్త్రాలు, నగలు, పుస్తకాలు, ఇతర కానుకలు అందించడం ఆనవాయితీగా మారింది. అయితే కానుక విలువ కంటే.. ఆ సమయంలో పంచుకునే ప్రేమ, ఆప్యాయతలకే ఎక్కువ ప్రాధాన్యం. సోదరి చేతికి రాఖీ కట్టిన సోదరుడు ఆమె కష్టసుఖాల్లో తోడుగా ఉంటానని చెప్పడం.. సోదరి కూడా సోదరుడి అభివృద్ధి, ఆరోగ్యం కోసం ప్రార్థించడం ఈ పండుగలోని అసలైన భావం.

**సంప్రదాయానికి సరికొత్త రూపం**

కాలానుగుణంగా రాఖీల రూపురేఖలు మారుతున్నాయి. గతంలో సాధారణ దారంతో తయారైన రాఖీలు ఎక్కువగా ఉండేవి. ఇప్పుడు పిల్లలను ఆకట్టుకునే కార్టూన్ బొమ్మలు, పేర్లు, ప్రత్యేక డిజైన్లతో రాఖీలు అందుబాటులోకి వచ్చాయి. పర్యావరణహిత రాఖీలకు కూడా ప్రాధాన్యం పెరుగుతోంది. అయినా రాఖీ వెనుక ఉన్న భావం మాత్రం మారలేదు.

**బంధాలను గుర్తుచేసే పండుగ**

నిత్యం ఉరుకులు పరుగుల జీవితం.. పని ఒత్తిళ్లు.. దూర ప్రాంతాల్లో నివాసం.. ఇలా ఎన్నో కారణాలతో కుటుంబ సభ్యుల మధ్య కలయిక తగ్గుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో రాఖీ పండుగ కుటుంబ బంధాలను గుర్తుచేస్తోంది. ఒకరికొకరు సమయం కేటాయించాలి.. ఆప్యాయతను పంచుకోవాలి.. కష్టాల్లో అండగా నిలవాలి అనే సందేశాన్ని అందిస్తోంది.

**రాఖీ అంటే ఓ దారం కాదు..**
**అన్నాచెల్లెళ్ల మధ్య అనురాగానికి ప్రతీక.**
**రక్షణకు ఇచ్చే మాట మాత్రమే కాదు..**
**జీవితాంతం తోడుగా ఉంటాననే భరోసా.**
**కాలం మారినా.. దూరాలు పెరిగినా..**
**రాఖీ ముడిలో ముడిపడిన బంధం మాత్రం ఎప్పటికీ.**

# ఉప్పల్-నారపల్లి ఎలివేటెడ్ కారిడార్‌కు జాటోతు ఠాను నాయక్ పేరు పెట్టాలి

- సైదాబాద్ స్టీల్ బ్రిడ్జికి సంగం లక్ష్మీబాయి పేరు పెట్టాలి
- బంజారా సేవాదళ్ రాష్ట్ర అధికార ప్రతినిధి సురేష్ నాయక్ ఇస్లావత్ డిమాండ్

**రంగారెడ్డి జిల్లా,మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన:** గిరిజనుల హక్కులు, భూమి, భుక్తి, వెట్టిచాకిరీ విముక్తి కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహా యోధుల త్యాగాలను తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా గుర్తించాలని బంజారా సేవాదళ్ రాష్ట్ర అధికార ప్రతినిధి సురేష్ నాయక్ ఇస్లావత్ డిమాండ్ చేశారు. అణగారిన వర్గాల కోసం పోరాడిన మహనీయుల సేవలు భావితరాలకు స్ఫూర్తిగా నిలిచేలా ప్రజలకు ఉపయోగపడే ప్రధాన నిర్మాణాలకు వారి పేర్లు పెట్టాలని కోరారు. "పోరాట యోధుల త్యాగాలు చరిత్ర పుటల్లోనే మిగిలిపోకూడదు.. ప్రజల నిత్యజీవితంలో కనిపించే నిర్మాణాలపై వారి పేర్లు నిలవాలి" అని ఆయన పేర్కొన్నారు.

**ఠాను నాయక్ త్యాగాలకు గౌరవంగా కారిడార్‌కు నామకరణం**

నిజాం పాలనలో దొరలు, దేశ్‌ముఖ్‌లు, రజాకార్ల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా గిరిజనులు, పేద ప్రజల పక్షాన ధైర్యంగా పోరాడిన లంబాడ మహా పోరాట యోధుడు జాటోతు ఠాను నాయక్ సేవలను ప్రభుత్వం గుర్తించాలని సురేష్ నాయక్ ఇస్లావత్ అన్నారు. గిరిజనుల భూమి, భుక్తి, గౌరవం, స్వేచ్ఛ కోసం సాగిన పోరాటంలో ఆయన చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందని తెలిపారు. ఈ త్యాగానికి గౌరవంగా ఉప్పల్-నారపల్లి ఎలివేటెడ్ కారిడార్‌కు "జాటోతు ఠాను నాయక్ ఎలివేటెడ్ కారిడార్"గా నామకరణం చేయాలని బంజారా సేవాదళ్ తరఫున డిమాండ్ చేశారు. "గిరిజనుల కోసం పోరాడిన యోధుడి పేరు రహదారికి పెట్టడం కేవలం నామకరణం కాదు.. ఒక చారిత్రక పోరాటానికి ప్రభుత్వం ఇచ్చే గౌరవం" అని అన్నారు.

**సంగం లక్ష్మీబాయి సేవలకు గుర్తింపు ఇవ్వాలి**

మహిళా హక్కులు, ప్రజా హక్కులు, సామాజిక న్యాయం కోసం ధైర్యంగా పోరాడిన సంగం లక్ష్మీబాయి సేవలను కూడా ప్రభుత్వం గుర్తించాలని ఆయన కోరారు. మహిళలు సామాజికంగా, రాజకీయంగా ముందుకు రావడానికి ఆమె పోరాట స్ఫూర్తి ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. సైదాబాద్ ప్రాంతంలో ప్రజలకు ఉపయోగకరంగా ఉన్న స్టీల్ బ్రిడ్జికి "సంగం లక్ష్మీబాయి స్టీల్ బ్రిడ్జి"గా పేరు పెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. "మహిళల హక్కుల కోసం పోరాడిన సంగం లక్ష్మీబాయి పేరు ప్రజలు ప్రతిరోజూ చూసే వంతెనపై



నిలిస్తే.. అది తెలంగాణ మహిళా పోరాట చరిత్రకు గౌరవ సూచికగా నిలుస్తుంది" అని తెలిపారు.

**మరుగున పడిన చరిత్రను భావితరాలకు అందించాలి**

తెలంగాణ చరిత్రలో గిరిజనులు, మహిళలు, పేదలు, అణగారిన వర్గాలు చేసిన అనేక పోరాటాలు ఇప్పటికీ పూర్తిస్థాయిలో ప్రజలకు తెలియడం లేదని సురేష్ నాయక్ ఇస్లావత్ అన్నారు. పుస్తకాల్లో సరైన స్థానం దక్కని అనేక మంది యోధుల చరిత్రను మన పెద్దలు చెప్పిన మాటలు, జ్ఞాపకాల ద్వారానే భావితరాలు తెలుసుకుంటున్నాయని తెలిపారు. ప్రభుత్వం చారిత్రక వ్యక్తుల సేవలను గుర్తించి వారి పేర్లను రహదారులు, వంతెనలు, భవనాలు వంటి ప్రజా నిర్మాణాలకు పెట్టడం ద్వారా వారి పోరాట గాథలను శాశ్వతంగా నిలబెట్టవచ్చని అన్నారు.

**రెండు ప్రతిపాదనలను సానుకూలంగా పరిశీలించాలి**

జాటోతు ఠాను నాయక్, సంగం లక్ష్మీబాయి వంటి పోరాట యోధుల సేవలను ప్రభుత్వం అధికారికంగా గుర్తించి తగిన గౌరవం ఇవ్వాలని సురేష్ నాయక్ ఇస్లావత్ కోరారు. ఉప్పల్-నారపల్లి ఎలివేటెడ్ కారిడార్‌కు జాటోతు ఠాను నాయక్ పేరు, సైదాబాద్ స్టీల్ బ్రిడ్జికి సంగం లక్ష్మీబాయి పేరు పెట్టే ప్రతిపాదనలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి త్వరితగతిన నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. "పోరాటం చేసిన వారి పేర్లు మరుగున పడితే చరిత్ర అసంపూర్ణం.. వారి త్యాగాలను గుర్తించి ప్రజా నిర్మాణాలకు పేర్లు పెడితేనే భావితరాలకు మన నిజమైన చరిత్ర చేరుతుంది" అని బంజారా సేవాదళ్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి సురేష్ నాయక్ ఇస్లావత్ స్పష్టం చేశారు.


# పేదవాడి ఇంటి కోసం కేంద్రం నిధులు ఇవ్వకపోయినా వెనక్కి తగ్గం

- గ్రామీణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్ల కోసం కేంద్రం సహాయం అందిస్తుందన్న
- ఆశతో ఎదురు చూశాం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు
- మార్చి 31 వరకు పూర్తయిన ఇందిరమ్మ ఇళ్ల చివరి బిల్లులను రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిస్తుంది
- రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కష్టంగా ఉన్నా పేదల కోసం రూ.185 కోట్లు విడుదల చేశాం
- 15,475 మంది లబ్ధిదారుల ఖాతాల్లో చివరి బిల్లులు జమ చేసాం

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ ఆగస్టు 26:** పేదవాడి సొంతింటి కలను సాకారం చేయడంలో కేంద్ర ప్రభుత్వం సహకరించకపోయినా తెలంగాణ ప్రజా ప్రభుత్వం వెనక్కి తగ్గదని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాలలో ఇందిరమ్మ ఇళ్ల పథకానికి కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధుల కోసం ఏడాదిగా ఎదురుచూశామని, పలుమార్లు విజ్ఞప్తి చేసినా ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా కేంద్రం నుంచి విడుదల కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రాంత ప్రజల ఆశలు ఆకాంక్షలకు అనుగుణంగా 2014-23 వరకు దాదాపు పది సంవత్సరాలలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో పేదల ఇండ్ల నిర్మాణం జరగలేదు. దీంతో ఇండ్ల నిర్మాణానికి ప్రజల నుంచి భారీ ఎత్తున డిమాండ్ ఉంది. దీనిని దృష్టిలో పెట్టుకొని తెలంగాణ రాష్ట్రానికి అవసరమైన ఇండ్లను మంజూరు చేయాలని అనేకమార్లు విజ్ఞప్తి చేయడం జరిగింది. కేంద్రం నుంచి నిధులు వస్తాయన్న నమ్మకంతో ఇప్పటివరకు పూర్తయిన ఇళ్లకు సంబంధించిన చివరి బిల్లుల చెల్లింపును తాత్కాలికంగా నిలిపివేయడం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ని, కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్‌సింగ్‌చౌహాన్ గారిని పలుమార్లు కలిసి తెలంగాణకు ఇల్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రానికి కేంద్ర మంత్రి వచ్చిన సందర్భంలో, రెండు వారాల క్రితం పార్లమెంటు సభ్యులతో కలిసి నేను స్వయంగా కేంద్ర మంత్రి ని కలిసి విజ్ఞప్తి చేశాను. అయినప్పటికీ కేంద్రం నుంచి సానుకూల స్పందన రాలేదు. కేంద్రం నుంచి నిధులు వస్తాయని ఆశ పెట్టుకుని పేద ప్రజలను ఇంకా ఎన్నాళ్లు ఇబ్బంది పెట్టాలి? ఇల్లు పూర్తి చేసుకున్న లబ్ధిదారుడు చివరి బిల్లు కోసం ఎదురు చూస్తుంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు. కేంద్రం తన బాధ్యత నిర్వర్తించకపోయినా పేదవాడి బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం నిర్వర్తిస్తుంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏమాత్రం సహకరించక పోయిన కూడా పేదల సొంతింటి కలను నెరవేర్చడాన్ని ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకున్న 15,475 మంది లబ్ధిదారులకు రూ.185 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని మంత్రి వెల్లడించారు. మార్చి 31వ



తేదీ వరకు ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకున్న అర్హులైన లబ్ధిదారులకు చివరి బిల్లుల మొత్తాన్ని వారి బ్యాంకు ఖాతాల్లో గురువారం నాడు జమ అవుతాయని తెలిపారు. మిగిలిన వారికి కూడా విడతల వారీగా ఇస్తాం . ఇందులో ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని స్పష్టం చేశారు. దేశంలో మరే రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వని విధంగా ఇందిరమ్మ ఇంటికి రూ.5 లక్షల పూర్తి సబ్సిడీ అందిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. పేద కుటుంబాలకు సురక్షితమైన, గౌరవప్రదమైన నివాసాన్ని కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, పేదలకు సొంతింటి కల నెరవేర్చడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సంకల్పమని, ఈ లక్ష్య సాధనలో కేంద్రం సానుకూలంగా స్పందిస్తుందనే ఆశతో ఇప్పటికీ ఉన్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో గృహ నిర్మాణాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. పది సంవత్సరాలలో సంవత్సరానికి కనీసం పదివేల ఇండ్లను కూడా నిర్మించలేదు. పైగా కేంద్ర ప్రభుత్వం నుంచి ఒక ఇల్లు కూడా తీసుకోలేదు. ఈ పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అధికారంలోకి వచ్చిన మా ప్రభుత్వం పేదల ఇండ్ల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. గత ఏడాది రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయగా, ఇప్పటివరకు సుమారు 2 లక్షల ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని చెప్పారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జూన్ 2న ఆదిలాబాద్‌లో ప్రారంభించారని, సెప్టెంబర్ 15లోగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేస్తామని వెల్లడించారు.

# ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ - పూర్తి పారదర్శకంగా లాటరీ

- ఆగస్టు 28 నుంచి 31 వరకు నిర్వహణ
- యూట్యూబ్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం
- వదంతులను నమ్మవద్దు ...మధ్యవర్తులకు ఆస్కారం లేదు

హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ శ్రీ వి.పి గౌతం

**హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ ఆగస్టు 26 :** ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ పథకంలో భాగంగా హైదరాబాద్ పరిధిలో నిర్మించనున్న ఇండ్ల కేటాయింపు లాటరీ ప్రక్రియ ఈ నెల 28 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ప్రతి రోజూ నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాలు చొప్పున 16అసెంబ్లీ నియోజకవర్గాల్లో నాలుగు రోజుల పాటు ఈ ప్రక్రియను చేపట్టనున్నట్లు హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ శ్రీ విపి గౌతం తెలిపారు. ఈ లాటరీ ప్రక్రియనంతటినీ యూట్యూబ్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నామని, ఎటువంటి అనుమానాలు, అపోహలకు తావివ్వకుండా పూర్తి పారదర్శకంగా లాటరీ డ్రా తీసేలా అన్ని చర్యలు తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. స్థలాభావం భద్రతా ఏర్పాట్లు తదితర కారణాల వలన లాటరీ కేంద్రాల్లోకి దరఖాస్తు దారులందరినీ అనుమతించలేమని, అయితే, ఆయా కేంద్రాల వద్ద లాటరీ జరుగుతున్న తీరును ప్రజలందరూ స్క్రీన్లపై వీక్షించేలా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. లాటరీ ప్రక్రియ ప్రత్యక్ష ప్రసారాన్ని tghb.telangana.gov.in వెబ్ సైట్‌లోనూ హౌసింగ్ డిపార్ట్ మెంట్ సోషల్ మీడియా హ్యాండిల్స్ tghd.officialతో ఉన్న ఫేస్ బుక్, ఇన్ స్టా గ్రామ్‌ల ద్వారా చూడవచ్చని ఆయన వివరించారు. ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ పథకం కింద ఇండ్లు కావాలనుకునే వారి నుంచి ఈ నెల 15 వరకు దరఖాస్తులను స్వీకరించిన సంగతి తెలిసిందే. వచ్చిన దరఖాస్తులన్నిటినీ పరిశీలించడమే కాకుండా, అనర్హులుగా గుర్తించిన వారి నుంచి అభ్యంతరాలను కూడా తీసుకుని పరిష్కరించి నట్లుగా వైస్ ఛైర్మన్ విపి గౌతం తెలిపారు.

**లాటరీ షెడ్యూల్**

**ఆగస్టు 28వ తేదీ**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం గండిమైసమ్మ ఫంక్షన్ హాల్ లోనూ, సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోయినపల్లి లోని మల్లారెడ్డి గార్డెన్స్‌లో, రాజేంద్రనగర్ మైలార్ దేవులపల్లికు చెందిన లాటరీని లక్ష్మీగుడ పొదుపు సంఘం హాల్ లోనూ, నాంపల్లి నియోజకవర్గం రెడ్ హిల్స్‌లోని వెట్స్ గార్డెన్ లో నిర్వహిస్తారు.

**ఆగస్టు 29వ తేదీ**

ఖైరతాబాద్ ఎంఎల్యే కాలనీకి సంబంధించిన లాటరీని కుమంరభీం ఆదివాసీ భవన్ సేవాలాల్ బంజారా భవన్ లో నూ, కూకటపల్లి నియోజకవర్గం కెపిహెచ్ బి కమ్యూనిటీ హాల్ లోనూ, అంబర్ పేట నియోజకవర్గం లాటరీని మహారాణా ప్రతాప్ ఫంక్షన్ హాల్ లోనూ, బహదూర్ పుర నియోజకవర్గం లోని ఎస్ డి ఆర్ పెర్ల్ ప్యాలెస్ లో నిర్వహిస్తారు.

**30వ తేదీ**

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని రాయదుర్గం ప్రాజెక్టు లాటరీ ని గచ్చిబౌలిలోని నిర్మిత కేంద్ర ప్రాంగణంలోనూ, మలక్‌పేట నియోజక వర్గానికి చెందిన లాటరీని చంపాపేటలోని సాదియా ఫంక్షన్ హాల్‌లోనూ, ఇబ్రహీంపట్నం



నియోజకవర్గం లాటరీని బండ్లగూడ రాజీవ్ స్వగృహ కమ్యూనిటీ హాల్ లోనూ, మేడ్చల్ నియోజకవర్గం లాటరీని పోచారం స్వగృహ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహిస్తారు.

**31 వ తేదీ**

మల్కాజిగిరి కౌకూర్ ప్రాజెక్టు లాటరీ ప్రక్రియను ఆల్వాల్ విబిఆర్ గార్డెన్స్ లోనూ, సనత్ నగర్ పాటిగడ్డ లాటరీని హెవన్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్ లోనూ, మహేశ్వరం జల్ పల్లి ప్రాజెక్టు లాటరీనీ బడంగిపేట్ ప్రజా భవన్ లోనూ, కార్వాన్ కుల్సుంపుర ప్రాజెక్టు లాటరీని నిర్వహిస్తారు.

**దళారీలకు ఆస్కారం లేదు అపోహలను, వదంతులను నమ్మవద్దు**

ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ పథకంలో సిఫారసులు, మధ్యవర్తుల ప్రమేయం అనేది ఉండదని పూర్తి పారదర్శకంగా ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలకు లోబడే ఫ్లాట్ల కేటాయింపు ప్రక్రియ జరుగుతుందని హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ పథకంలో అన్ని అర్హతలు న్నప్పటికీ లాటరీ లోతమ పేరు రాకున్నా దరఖాస్తుదారులు దిగులు పడవద్దనీ, తదుపరి విడతలో నిర్మించే టవర్స్ అర్హులుగా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ప్రస్తుతం చేపడుతున్నవి పైలట్ ప్రాజెక్టు మాత్రమే అని, మొత్తం లక్ష ఇండ్లను నిర్మిస్తామని ఆయన తెలిపారు. అంతే కాకుండా అనర్హులైన దరఖాస్తు దారులు కూడా, ప్రభుత్వం త్వరలో ప్రకటించే ఎంఐజి హౌసింగ్ పథకంలో దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన సూచించారు. ప్రభుత్వం అన్ని వర్గాల వారికి సొంత ఇండ్లు కల్పించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నదని పేర్కొన్నారు. ఈ పథకంలో లాటరీలో ఇండ్లు రాకున్నా ఇండ్లు ఇప్పిస్తామంటూ కొంత మంది మధ్యవర్తులు చెపుతున్నారని జరుగుతున్న ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేదని ఆయన పేర్కొన్నారు. ఇటువంటి ఆధార రహితమైన ప్రచారాలను నమ్మవద్దనీ, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు కోసం ఎవరనీ ఆశ్రయించవద్దనీ ఆయన సూచించారు. ఇండ్లు ఇప్పిస్తామని ఎవరైనా చెప్పినా నమ్మవద్దనీ ఆయన అన్నారు. పూర్తి పారదర్శకంగా అర్హులైన దరఖాస్తు దారులకే ఇండ్లను కేటాయిస్తామనీ, ఈవిషయంలో ఏమైనా సందేహాలుంటే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కాల్ సెంటర్ 040 24603572 కు ఫోన్ చేయవచ్చనీ, ఎవరైనా ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నా ఆ సమాచారాన్ని కూడా కాల్ సెంటర్ ద్వారా తమ దృష్టికి తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# మీ సేవా కేంద్రాలే డిజిటల్ మార్కెటింగ్ హబ్‌లు




- రాష్ట్రవ్యాప్తంగా డిజిటల్ మార్కెటింగ్ సేవల విస్తరణ
- మెటాతో కలిసి వీఎల్ఈలకు ప్రత్యేక శిక్షణ
- కొత్త పోర్టల్, టోల్‌ఫ్రీ సేవలను ప్రారంభించిన మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ ఆగస్టు 26:** తెలంగాణలోని ప్రతి మీ సేవా కేంద్రాన్ని




డిజిటల్ మార్కెటింగ్ హబ్‌గా తీర్చిదిద్దనున్నట్లు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వెల్లడించారు. స్థానిక వ్యాపారులకు డిజిటల్ ప్రచార అవకాశాలను చేరువ చేయడమే లక్ష్యంగా మీ సేవా--మెటా సంయుక్త కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్ గచ్చిబౌలిలోని షెరటాన్ హోటల్‌లో బుధవారం మీ సేవా డిజిటల్ మార్కెటింగ్ శిక్షణ రెండో దశ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి 140 మందికి పైగా మీ సేవా విలేజ్ లెవల్ ఎంటర్‌ప్రెన్యూర్లు (వీఎల్ఈలు) హాజరయ్యారు. వీరికి 'డిజిటల్ బిజినెస్ అంబాసిడర్లుగా' ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ కొత్త సాంకేతికతను స్వీకరించడంలో తెలంగాణ ఎప్పుడూ ముందుంటుందని అన్నారు. సమర్థవంతమైన పౌర సేవలను అందించడంలో రాష్ట్రం ప్రత్యేక గుర్తింపు సాధించిందని తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా 5 వేలకుపైగా మీ సేవా కేంద్రాలు ఉన్నాయని వివరించారు. వీటి ద్వారా స్వీట్ షాపుల నుంచి టెక్స్ టైల్ స్టోర్స్, నైపుణ్య వృత్తిదారులు, ఇతర చిన్న వ్యాపారులకు డిజిటల్ మార్కెటింగ్ అవకాశాలను చేరువ చేయవచ్చని వెల్లడించారు. వ్యాపారులు తమ ఆదాయాన్ని పెంచుకునేందుకు ఈ సేవ ఉపయోగపడుతుందని స్పష్టం చేశారు. మీ సేవా కేంద్రాలు పౌర సేవలకే పరిమితం కాకుండా ప్రజలకు డిజిటల్ అవగాహన కల్పించి, ఆదాయ అవకాశాలను పెంచే వేదికలుగా మారాలని తెలిపారు. కొత్త ఆలోచనలు, సేవలు, వ్యాపార అవకాశాలను తెలంగాణ ఎప్పుడూ స్వాగతిస్తుందని వెల్లడించారు. ప్రజల ఆదాయం, దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధికి ఇవి దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని తొలుత హైదరాబాద్‌లోని జీహెచ్ఎంసీ/క్యూర్ పరిధిలో పైలట్ ప్రాజెక్టుగా చేపట్టారు. సుమారు 120 మంది మీ సేవా వీఎల్ఈలకు డిజిటల్ మార్కెటింగ్, సోషల్ మీడియా ప్రకటనలపై శిక్షణ ఇచ్చారు. శిక్షణ పొందిన వారిలో 10 మందికిపైగా ఇప్పటికే ప్రత్యక్ష డిజిటల్ ప్రకటనల ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. స్థానిక వ్యాపారులకు ఇప్పటివరకు 17కుపైగా ప్రకటనలను రూపొందించి ప్రచురించారు. ఈ కార్యక్రమంతో వీఎల్ఈలకు కొత్త ఆదాయ మార్గం అందుబాటులోకి వచ్చింది. స్థానిక వ్యాపారులు వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వేదికల్లో తక్కువ వ్యయంతో తమ ఉత్పత్తులు, సేవలను ప్రచారం చేసుకునే అవకాశం ఏర్పడింది. తొలి దశలో మంచి ఫలితాలు రావడంతో ఈ కార్యక్రమాన్ని రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు విస్తరిస్తున్నారు. రెండో దశలో ప్రతి జిల్లా నుంచి నలుగురు నుంచి ఐదుగురు చొప్పున వీఎల్ఈలను ఎంపిక చేశారు. డిజిటల్ మార్కెటింగ్‌పై ప్రాథమిక అవగాహన, ఆసక్తి, స్థానిక వ్యాపారులతో సమర్థంగా సంప్రదించే సామర్థ్యాన్ని పరిగణనలోకి తీసుకుని ఎంపిక చేపట్టారు. శిక్షణ పొందిన వీఎల్ఈలు తమ జిల్లాల్లో 'డిజిటల్ బిజినెస్ అంబాసిడర్లుగా' పనిచేస్తారు. స్థానిక వ్యాపార అవసరాలను గుర్తించడం, డిజిటల్ మార్కెటింగ్ ప్రయోజనాలను వివరించడం, ప్రకటనల రూపకల్పనలో సహకరించడం, సరైన లక్ష్య వినియోగదారులను గుర్తించడం వంటి సేవలను అందిస్తారు. వ్యాపార విస్తరణలోనూ నిరంతర సహకారం అందించనున్నారు.

**మెటాతో ఎంఓయూ**

కార్యక్రమంలో ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో ఎలక్ట్రానిక్ సర్వీస్ డెలివరీ (ఈఎస్‌డీ), ఐటీ అండ్ సీ శాఖ, మెటా సంస్థ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. దీంతో





మీ సేవా డిజిటల్ మార్కెటింగ్ కార్యక్రమంలో రెండు సంస్థల భాగస్వామ్యం అధికారికంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో మీ సేవా కమిషనర్, ఈఎస్‌డీ అధికారి టి.రవికిరణ్, ఐఎఫ్ఎస్, మెటా మేనేజింగ్ డైరెక్టర్, కంట్రీ హెడ్ అరుణ్ శ్రీనివాస్, స్ట్రాటజిక్ ప్రోగ్రామ్స్ అండ్ పార్ట్‌నర్‌షిప్స్ హెడ్ దివ్య ఖేమాని వధేరా, మీడియా, ట్రావెల్ అండ్ సర్వీసెస్ ఎకోసిస్టమ్ వర్టికల్ హెడ్ రిషాద్ చిందమడ తదితరులు పాల్గొన్నారు.

**కొత్త పోర్టల్, హెల్ప్‌లైన్ ప్రారంభం**

స్థానిక వ్యాపారులు మీ సేవా ద్వారా నేరుగా డిజిటల్ మార్కెటింగ్ సహాయం కోరేలా కొత్త సదుపాయాన్ని మంత్రి శ్రీధర్‌బాబు ప్రారంభించారు.

పోర్టల్: meeseva.telangana.gov.in

టోల్‌ఫ్రీ నంబర్లు: 1100 / 1800–425–1110

ఈ సేవతో వ్యాపారులకు అందుబాటు ధరల్లో డిజిటల్ మార్కెటింగ్ అవకాశాలు లభిస్తాయి. వినియోగదారులు తమ ప్రాంతంలోని ఉత్పత్తులు, సేవలను సులభంగా గుర్తించగలుగుతారు. వీఎల్ఈలకు అదనపు ఆదాయ మార్గం ఏర్పడుతుంది. రాష్ట్రంలో డిజిటల్ వ్యాపార వ్యవస్థ మరింత బలోపేతం కానుంది. శిక్షణ పొందిన ప్రతి వీఎల్ఈ తొలుత ఒక వ్యాపారంతో పని ప్రారంభించి, ఆ తర్వాత పది, వంద వ్యాపారాలకు సేవలను విస్తరించేలా ముందుకు సాగాలని ప్రభుత్వం సూచించింది. ప్రతి జిల్లాలో శిక్షణ పొందిన డిజిటల్ మార్కెటింగ్ వీఎల్ఈలు అందుబాటులో ఉండాలన్నది లక్ష్యమని వెల్లడించింది. ప్రతి స్థానిక వ్యాపారికి తక్కువ వ్యయంతో డిజిటల్ ప్రచార సహాయం అందుబాటులోకి తేవాలని స్పష్టం చేసింది. ఈ కార్యక్రమం అమలులో భాగస్వాములైన ఈఎస్‌డీ–మీ సేవా బృందం, మెటా ప్రతినిధులు, వీఎల్ఈల సేవలను మంత్రి శ్రీధర్ బాబు అభినందించారు.

# చింతపల్లిలో స్మార్ట్ రేషన్ సందడి

## లబ్ధిదారులకు అందజేసిన సర్పంచ్ రవి నాయక్



- పేదల చేతికి స్మార్ట్ భరోసా.. ఘనంగా కార్డుల పంపిణీ

**నాగార్జునసాగర్/ పెద్దవూర భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వడ్డు:** నాగార్జునసాగర్ నియోజకవర్గం, పెద్దవూర మండలం చింతపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో చింతపల్లి గ్రామ సర్పంచ్ జాతావత్ రవి నాయక్ గారు లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను స్వయంగా పంపిణీ చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన స్మార్ట్ రేషన్ కార్డులు పేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జనపాటి ఎల్లయ్య యాదవ్ గారు, రేషన్ డీలర్ వంశీ, మాజీ సర్పంచ్ సలహాదారు సుంకిరెడ్డి సంజీవరెడ్డి గారు, వార్డు మెంబర్ ఆదెపు సైదులు, జి. వీరేష్‌తో పాటు గ్రామ నాయకులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఇన్ సర్వీస్ బిఎస్సి అగ్రికల్చర్ 5శాతం కూడా రద్దు పై

# రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించాలి

- తెలంగాణ డిప్లమా ఏఈవోల సంఘం

**భవిష్యత్తు ప్రజాపాలన/ హిమాయత్ నగర్ :** తమకు ఏకైక పదోన్నతి అవకాశం ఉన్న ఇన్ సర్వీస్ బిఎస్సి అగ్రికల్చర్ 5శాతం కోటా రద్దు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేసి, న్యాయం చేయాలని తెలంగాణ డిప్లొమా ఏఈవోల సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ప్రధానకార్యదర్శి శ్రవణ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం హైదరాబాద్ బషీరాబాగ్ లో ఎఇఒలు సయ్యద్ అక్రమ్, చెలికాని రాజు, రావుల అరుణ్, నాగరాజు, సందీప్‌తో కలిసి వారు మాట్లాడారు. డిప్లొమా ఎఇఒల ఇన్ సర్వీస్ బిఎస్సి అగ్రికల్చర్ 5శాతం కోటాను రద్దు చేస్తూ ఇటీవల జారీ చేసిన మెమో నం.3817ను వెనక్కి తీసుకోవాలని కోరారు. వ్యవసాయ శాఖలో 1976 నుంచి 50 ఏళ్లుగా ఉన్న ఇన్ సర్వీస్ బిఎస్సి అగ్రికల్చర్ 5శాతం కోటా ఒక సంఘం లాబీయింగ్‌తో తమకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. డిప్లొమా ఏఈవోలు వ్యవసాయ శాఖలో 40 ఏళ్లుగా సర్వీస్ చేసినా ఒక పదోన్నతి కూడా పొందలేని పరిస్థితి ఉన్నదన్నారు. మొన్న ప్రమోషన్ల విషయంలో జిఒ 39 తేవటం, నేడు ఇన్సర్వీస్ బిఎస్ అగ్రికల్చర్ 5శాతం కోటా రద్దు చేయడంతో డిప్లొమా ఏఈవోలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తమ విజ్ఞప్తిని సానుకూలంగా స్పందించి, బిఎస్సి అగ్రికల్చర్‌ను యథాతథంగా కొనసాగించాలని వారు కోరారు.

# శ్రీలంక-తెలంగాణ బౌద్ధ, సాంస్కృతిక, పర్యాటక బంధానికి మరింత ఊతం

- శ్రీలంక కళాకారులకు మంత్రి జూపల్లి సత్కారం.. సాంస్కృతిక మార్పిడికి ప్రోత్సాహం



**హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ ఆగస్టు 26 :** శ్రీలంక–తెలంగాణ మధ్య బౌద్ధ, సాంస్కృతిక, పర్యాటక సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, నాగపూర్ లోని దక్షిణ మధ్య సాంస్కృతిక కేంద్రం, సింగిడి సాంస్కృతిక సంస్థ సౌజన్యంతో ఇటీవల రవీంద్రభారతీలో నిర్వహించిన 4వ నృత్యంగాణ కార్యక్రమంలో శ్రీలంక సంప్రదాయ నృత్యాలను ప్రదర్శించిన కళాకారుల బృందం బుధవారం డా. బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో, మంత్రి జూపల్లి కృష్ణారావును కలిసింది. శ్రీలంక కళాకారుల బృందాన్ని ఈ సందర్భంగా సన్మానించారు.

**సాంస్కృతిక మార్పిడికి ప్రోత్సాహం**

శ్రంగిక ననయక్కర నేతృత్వంలోని శ్రీలంక కళాకారుల బృందం, సింగిడి సాంస్కృతిక సంస్థ డైరెక్టర్ విశ్వకర్మ డి.ఆర్.కే. ఆధ్వర్యంలో మంత్రి జూపల్లిని కలిసింది. శ్రీలంక సంప్రదాయ నృత్యాలను తెలంగాణ వేదికపై ప్రదర్శించడంపై మంత్రి అభినందనలు తెలిపారు. బౌద్ధం, సంస్కృతి, కళలు, వారసత్వం వంటి అంశాలు శ్రీలంక–తెలంగాణ మధ్య సుదీర్ఘ అనుబంధానికి ప్రతీకలని మంత్రి పేర్కొన్నారు. ఇరు ప్రాంతాల మధ్య సాంస్కృతిక మార్పిడి కార్యక్రమాలు మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు.

**నాగపూర్ దక్షిణ మధ్య సాంస్కృతిక కేంద్రం**

నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలను డైరెక్టర్ ఆస్తా కార్లేకర్.. మంత్రి జూపల్లి కృష్ణారావుకు వివరించారు. తెలంగాణ ప్రభుత్వం నుంచి కేంద్రానికి సహకారం అందించాలని కోరగా.. మంత్రి సానుకూలంగా స్పందించారు. దేశంలోని వివిధ ప్రాంతాలతో పాటు విదేశాలతోనూ సాంస్కృతిక సంబంధాలను మరింత బలోపేతం చేసే కార్యక్రమాలను ప్రోత్సహిస్తామని తెలిపారు. త్వరలోనే నాగపూర్‌లోని దక్షిణ మధ్య సాంస్కృతిక కేంద్రాన్ని సందర్శిస్తామని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. సాంస్కృతిక మార్పిడి, కళాకారుల పరస్పర భాగస్వామ్యం, బౌద్ధ వారసత్వం, పర్యాటక అవకాశాలపై మరింత సహకారం పెంపొందించేందుకు ఇది దోహదపడుతుందని పేర్కొన్నారు.


# యువతకు ఆదర్శం కడ్తాల్ ఎల్ఎన్ రెడ్డి

- అమెరికా 'ఆటా' పర్యటన విజయవంతమైన సందర్భంగా ఘన సన్మానం

**మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్**

**బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కంబాల పరమేష్**

**మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన :** బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కంబాల పరమేష్ ఆధ్వర్యంలో కడ్తాల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఇటీవల అమెరికాలో జరిగిన అమెరికన్ తెలుగు అసోసియేషన్ (ఆటా –వేడుకల్లో అత్యంత ఉత్సాహంగా పాల్గొని, తన పర్యటనను దిగ్విజయంగా పూర్తి చేసుకుని వచ్చిన రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు, కడ్తాల్ మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహా రెడ్డిని మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్, సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, మరియు స్థానిక బీఆర్ఎస్ నేతలతో కలిసి శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచ్ గా కేసీఆర్ నాయకత్వంలో గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి జాతీయ స్థాయిలో కడ్తాల్ గ్రామానికి గుర్తింపు తేవడంలో ఎల్ ఎన్ రెడ్డి కృషి యువతకు స్ఫూర్తి దాయకమని అన్నారు. జైపాల్ యాదవ్ మాట్లాడుతూ.. విదేశాల్లో స్థిరపడినప్పటికీ మన సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుతూ, మన ప్రాంత అభివృద్ధికి ఎల్.ఎన్. రెడ్డి లాంటి వారు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. అమెరికాలో జరిగిన ఆటా వేడుకల్లో తెలుగు కీర్తిని ఇనుమడింప జేసేలా ఆయన వ్యవహరించిన తీరు ఎంతో మందికి గర్వకారణమని అన్నారు.రెండు సంవత్సరాలకు ఒకసారి ఆటా సౌజన్యంతో మన ప్రాంతంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరమని అన్నారు. కష్టపడి పైకి వచ్చి, సమాజానికి తిరిగి ఎంతో కొంత చేయాలనే తపన ఉన్న ఎల్.ఎన్. రెడ్డి నేటి యువతకు నిజమైన ఆదర్శప్రాయుడని వారు అభివర్ణించారు. భవిష్యత్తులోనూ ఆయన మరిన్ని విజయాలు సాధించాలని, తెలుగు ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అన్మాస్పల్లి, నార్లకుంట తండా,రావిచెడ్ సర్పంచులు గోపాల్, శ్రీను నాయక్,రామచందర్‌నాయక్,మాజీ ఎంపీటీసీలు లచిరామ్ నాయక్,మంజుల చంద్రమౌళి, మాజీ సర్పంచ్ యాదయ్య,బూనాథ్ ఉప సర్పంచులు పాండునాయక్,రమణ నాయక్ ముత్యాలు, వార్డు సభ్యులు గణేష్‌గౌడ్,రవి నాయక్ బీఆర్ఎస్ నాయకులు గంప శ్రీనివాస్, లయక్ అలీ,మంగలపల్లి నర్సింహ, డా.రాజు, సతీష్,గురిగళ్ల రామచంద్రయ్య, మూఢ అశోక్ రాఘవరెడ్డి, జంగయ్య,పుట్టి శ్రీను,దాసు, మహేష్,వెంకటేష్,అంజి,పాండు,గోపాల్, లింగం,చేగురి రాములు,కుమ్మరి శ్రీశైలం, కొంగళ్ల అంజయ్య,సత్యం,వకీల్ యాదయ్య, కర్కల్ పహాడ్ యాదయ్య, మహేష్, ఊఎందర్, సతీష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## తప్పిపోయిన యువకుడిని కుటుంబ సభ్యులకు

# అప్పగించిన ఆదిబట్ల పోలీసులు

- మతిస్థిమితం సరిగ్గా లేక ఇంటి నుంచి వెళ్లిపోయిన శ్రీకాంత్.. నాలుగు రోజుల తర్వాత ఆచూకీ లభ్యం
- పెట్రోలింగ్ సిబ్బంది గుర్తింపు.. అనాథాశ్రమంలో ఆశ్రయం.. సోషల్ మీడియా ద్వారా కుటుంబ సభ్యుల గుర్తింపు

**రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన:** మతిస్థిమితం సరిగ్గా లేక ఇంట్లో ఎవరికీ సమాచారం ఇవ్వకుండా బయటకు వెళ్లిపోయిన ఓ యువకుడిని ఆదిబట్ల పోలీసులు, మాతృదేవోభవ అనాథ ఆశ్రమం నిర్వాహకుల సహకారంతో సురక్షితంగా కుటుంబ సభ్యులకు అప్పగించారు. తప్పిపోయిన వ్యక్తి ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు తీవ్రంగా ఆందోళన చెందుతున్న సమయంలో పోలీసుల చొరవతో, ఆశ్రమ నిర్వాహకుల సేవాభావంతో యువకుడు క్షేమంగా తిరిగి కుటుంబ సభ్యుల చెంతకు చేరాడు. సైదాబాద్ సుబ్రహ్మణ్యం కాలనీకి చెందిన కుతాడి మహేశ్వరి చిన్న కుమారుడు శ్రీకాంత్‌కు మతిస్థిమితం సరిగ్గా లేకపోవడంతో ఈ నెల 22న ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లిపోయాడు. కుటుంబ సభ్యులు బంధువులు, స్నేహితులు, పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా గాలించినప్పటికీ శ్రీకాంత్ ఆచూకీ లభించలేదు. దీంతో ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు సైదాబాద్ పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు చేసి, శ్రీకాంత్ కోసం గాలింపు చేపట్టాలని పోలీసులను ఆశ్రయించారు. ఇదిలా ఉండగా, మంగళవారం ఆదిబట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని తుర్కయంజాల్ ప్రాంతంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సిబ్బంది మాసిన బట్టలతో అనుమానాస్పదంగా తిరుగుతున్న యువకుడిని గమనించారు. అతడిని ఆపి వివరాలు తెలుసుకునేందుకు ప్రయత్నించగా సరైన సమాచారం చెప్పలేకపోవడంతో పోలీసులు అతడిని రక్షణగా తీసుకున్నారు. యువకుడి పరిస్థితిని గుర్తించిన పోలీసులు అతడికి తక్షణ ఆశ్రయం, భద్రత కల్పించేందుకు నాదర్‌గుల్‌లోని మాతృదేవోభవ అనాథ ఆశ్రమంలో చేర్పించారు. మాతృదేవోభవ అనాథ ఆశ్రమం నిర్వాహకులు యువకుడి వివరాలను తెలుసుకునేందుకు ప్రయత్నించడంతో పాటు, అతనికి సంబంధించిన సమాచారాన్ని సోషల్ మీడియాలో ప్రచారం చేశారు. ఈ ప్రచారం ద్వారా యువకుడి కుటుంబ సభ్యులు శ్రీకాంత్‌ను గుర్తించారు. వెంటనే మాతృదేవోభవ అనాథ ఆశ్రమం వ్యవస్థాపకుడు, అధ్యక్షుడు గట్టు గిరిని సంప్రదించి తమ కుమారుడి ఆచూకీ లభించిన విషయాన్ని నిర్ధారించుకున్నారు. అనంతరం బుధవారం ఆదిబట్ల పోలీస్ ఇన్‌స్పెక్టర్ సమక్షంలో శ్రీకాంత్‌ను అతని కుటుంబ సభ్యులకు సురక్షితంగా అప్పగించారు. దీంతో ఇన్ని రోజులుగా ఆందోళనలో ఉన్న కుటుంబ సభ్యులు తమ కుమారుడిని తిరిగి చూసుకుని ఆనందం వ్యక్తం చేశారు. యువకుడిని గుర్తించి కుటుంబ సభ్యులకు అప్పగించడంలో సహకరించిన ఆదిబట్ల పోలీసులకు, మాతృదేవోభవ అనాథ ఆశ్రమం నిర్వాహకులకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



**అభాగ్యులకు అండగా మాతృదేవోభవ ఆశ్రమం**

ఈ సందర్భంగా ఆదిబట్ల పోలీస్ ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ.. మతిస్థిమితం సరిగ్గా లేక, కుటుంబ సభ్యులకు దూరమై రోడ్డుపై తిరుగుతున్న ఎంతోమంది అభాగ్యులను మాతృదేవోభవ అనాథ ఆశ్రమం చేరదీస్తూ వారికి అవసరమైన వైద్యం, ఆహారం, ఆశ్రయం కల్పిస్తూ మానవతా దృక్పథంతో సేవలు అందించడం అభినందనీయమని అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారా కుటుంబాలకు దూరమైన వారిని తిరిగి వారి కుటుంబ సభ్యుల చెంతకు చేర్చడం ఎంతో గొప్ప మానవతా సేవ అని కొనియాడారు. మతిస్థిమితం సరిగ్గా లేని వ్యక్తులు తప్పిపోయిన సందర్భాల్లో వారి కుటుంబ సభ్యులు వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పాటు, వారి ఫోటోలు, వివరాలను సోషల్ మీడియా వేదికల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ప్రజలు కూడా రోడ్డుపై అనుమానాస్పదంగా లేదా దిక్కుతోచని స్థితిలో తిరుగుతున్న వ్యక్తులను గుర్తించినప్పుడు మానవతా దృక్పథంతో పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. మాతృదేవోభవ అనాథ ఆశ్రమం ఫౌండర్, ప్రెసిడెంట్ గట్టు గిరి మాట్లాడుతూ.. కుటుంబ సభ్యులకు దూరమై ఆపదలో ఉన్న వారికి ఆశ్రయం కల్పించడం, అవసరమైన వైద్య సహాయం అందించడం, వారి కుటుంబ సభ్యులను గుర్తించి తిరిగి అప్పగించడం తమ ఆశ్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. శ్రీకాంత్ కుటుంబ సభ్యులకు తిరిగి చేరడం ఎంతో సంతోషంగా ఉందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తామని పేర్కొన్నారు.

**కుటుంబ సభ్యుల కళ్లలో ఆనందం.. సేవా సంస్థలపై అభినందనలు**

తప్పిపోయిన యువకుడు నాలుగు రోజుల అనంతరం క్షేమంగా కుటుంబ సభ్యుల చెంతకు చేరడంతో సైదాబాద్ సుబ్రహ్మణ్యం కాలనీకి చెందిన కుటుంబ సభ్యులు ఊపిరిపీల్చుకున్నారు. ఒకవైపు పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించడం, మరోవైపు మాతృదేవోభవ అనాథ ఆశ్రమం నిర్వాహకులు మానవతా దృక్పథంతో స్పందించడం వల్లే శ్రీకాంత్ కుటుంబ సభ్యులను తిరిగి కలుసుకున్నాడని పలువురు అభినందించారు.

Edited,Printed,Published and Owend by CHITLA DIVYA ,Printed at POTHUGANTI RACHANA , G2, TSRINIVAS, ROAD NO : 4 , RANGAREDDY , Hyderabad- 500035 . Published at H.NO : 177/P , PLOT NO : 402 ANJAMMA RESIDENCY , MANIKONDA , Hyderabad - 500089, Telangana. Editor : CHITLA VIJAYKUMAR REDDY , RNI : TGTEL/26/A0153 e-mail : bhavishyatprajapalana@gmail.com , Cell : 81061 86888

## మిలాద్-ఉన్-నబీ వేడుకల్లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్, ఆగష్టు 26(భవిష్యత్తు ప్రజాపాలన):** ఇస్లాం మత ప్రవక్త హజ్రత్ మహమ్మద్ జన్మదినాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులు పవిత్రంగా జరుపుకునే మిలాద్-ఉన్-నబీ పర్వదినం సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముస్లిం సోదరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. రామంతాపూర్‌లోని కేసిఆర్ నగర్‌లో నిర్వహించిన మిలాద్-ఉన్-నబీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని ముస్లిం సోదరులతో కలిసి పర్వదిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సోదరభావం, శాంతి, సహనం, ప్రేమ, కరుణ వంటి మానవీయ విలువలను ప్రబోధించిన హజ్రత్ మహమ్మద్ ప్రవక్త బోధనలు ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని అన్నారు. ఆయన బోధనలు సమాజంలో శాంతి, ఐక్యత, పరస్పర గౌరవాన్ని పెంపొందించేందుకు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. మిలాద్-ఉన్-నబీ పర్వదినం ప్రజలందరి జీవితాల్లో శాంతి, సుఖసంతోషాలు, సౌభ్రాతృత్వం, సమృద్ధి తీసుకురావాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మైనంపల్లిలో ఇందిరమ్మ కల సాకారం లబ్ధిదారుల ఇంట ప్రారంభ సంబరం



- **పేదింటి చిరునవ్వుకు నిదర్శనం.. ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం**
- **ఎమ్మెల్యే బాలు నాయక్ సహకారంతో మైనంపల్లిలో ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవం**

**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వడ్త్య :** దేవరకొండ మండలం మైనంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. గ్రామానికి చెందిన పులిజాల సాధన - ఎల్లయ్య దంపతులకు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఆధ్వర్యంలో మంజూరైన ఇందిరమ్మ ఇంటిని నేడు గిరిజన సర్పంచుల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మైనంపల్లి సర్పంచ్ కొర్ర రాంసింగ్ నాయక్ పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులు మాట్లాడుతూ, పేదల సొంతింటి కలను నెరవేరుస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, తమకు ఇల్లు మంజూరు చేయించిన ఎమ్మెల్యే బాలు నాయక్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అంబేద్కర్, వార్డు సభ్యులు పులిజాల సంతోష్, వెంకట్, నాగరాజు, సునీత, బద్దు నాయక్, లక్ష్మీ, ప్రశాంత్ తదితర గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శాంతి, సోదరభావం వెల్లివిరియాలి




**మిలాద్-ఉన్-నబీ వేడుకల్లో ఎమ్మెల్యే నవీన్‌యాదవ్**

**రహమత్‌నగర్, ఆగస్టు 26 భవిషత్ ప్రజాపాలన :** ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం చూపిన శాంతి, సోదరభావం, కరుణ, మానవతా విలువలను ప్రతి ఒక్కరూ



ఆచరించాలని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి.నవీన్‌యాదవ్ ఆకాంక్షించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్‌నగర్‌లోని శ్రీకృష్ణవేణి టాలెంట్ హైస్కూల్ సమీపంలో బుధవారం నిర్వహించిన మిలాద్-ఉన్-నబీ పర్వదిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులను కలిసి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రవక్త మహమ్మద్ బోధనలు సమాజానికి శాంతి, ప్రేమ, సోదరభావం, మానవత్వాన్ని చాటిచెప్పే మార్గదర్శకాలని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలు పరస్పరం గౌరవించుకుంటూ ఐకమత్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతి, సామరస్యం వెల్లివిరియాలని.. మిలాద్-ఉన్-నబీ పర్వదినం ప్రతి ఒక్కరికీ శుభాలను అందించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. కార్యక్రమంలో ముస్లిం సోదరులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దివి నుంచి దిగివచ్చిన దీవులు..

కొచ్చి నగర శివార్లలోని కుంబళంగి దీవి.. పర్యాటకులకు ఎన్నో ఆసక్తికరమైన అనుభూతులను పంచుతుంది. ప్రకృతి ప్రసాదించిన సహజ సిద్ధమైన వింతలతో.. దేశంలోనే ఓ ప్రత్యేక గ్రామంగా నిలిచింది. ఈ క్రమంలోనే.. 2003 లో 'కుంబళంగి ఇంటిగ్రేటెడ్ టూరిజం విలేజ్ ప్రాజెక్ట్'ను స్థానికప్రభుత్వం ప్రారంభించింది.

**దివి నుంచి దిగివచ్చిన దీవులు..** నీటి మధ్యలోంచి సాగిపోయే రహదారులు. అక్కడక్కడా చిన్నచిన్న దీవుల్లా కనిపించే ఇండ్లు. ప్రఖ్యాత వెనిస్ నగరానికి ఏమాత్రం తీసిపోని బ్యాక్‌వాటర్ అందాలు. రాత్రిపూట నీలిరంగులో మిరుమిట్లు గొలిపే నీళ్లు. వీటన్నిటినీ చూడాలంటే.. దేశంలోనే మొదటి మాడల్ ఎకో-టూరిజం విలేజ్‌గా పేరుగాంచిన కేరళంలోని కుంబళంగి గ్రామంలో వాలిపోవాల్సిందే!

## మైసిగండిలో కనీవినీ ఎరుగని రీతిలో తీజ్ పండుగ వైభవం



- **బంజారా సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టిన అపూర్వ వేడుకలు.. వివిధ జిల్లాలు, పట్టణాలు, గ్రామాలు, తండాల నుంచి కుటుంబ సమేతంగా తరలివచ్చిన వేలాదిమంది**
- **పచ్చని తీజ్ నారు.. రంగురంగుల సంప్రదాయ వేషధారణలు.. జానపద గీతాలు, నృత్యాలతో మార్మోగిన మైసిగండి.. బంధుత్వం, ఆత్మీయత, ఐక్యతకు ప్రతీకగా నిలిచిన తీజ్ ఉత్సవం**

**రంగారెడ్డి జిల్లా,** మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన : బంజారా గిరిజన జాతి సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, జీవన విధానం, ప్రకృతితో ఉన్న అనుబంధాన్ని ప్రపంచానికి చాటిచెప్పే తీజ్ పండుగ మైసిగండిలో కనీవినీ ఎరుగని రీతిలో అత్యంత వైభవంగా జరిగింది. రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం మైసిగండి ప్రాంతం బంజారా సంస్కృతి వైభవంతో కళకళలాడింది. తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి, వివిధ పట్టణాలు, గ్రామాలు, తండాలు, జల్లెల నుంచి బంజారా సోదరులు కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, అభిమానులతో కలిసి వేలాదిగా తరలివచ్చారు. ఎక్కడ చూసినా బంజారా సంప్రదాయ వేషధారణలు, పచ్చని తోరణాలు, పూల అలంకరణలు, జానపద గీతాలు, సంప్రదాయ నృత్యాలు కనిపించడంతో



మైసిగండి ఒక మహా సాంస్కృతిక వేదికగా మారింది. తీజ్ పండుగ సందర్భంగా మైసిగండి వైపు ఉదయం నుంచే బంజారా కుటుంబాల రాక మొదలైంది. దూర ప్రాంతాల నుంచి వచ్చిన వారు ముందుగా తమ బంధువులు, స్నేహితులను కలుసుకుని ఆత్మీయంగా పలకరించుకున్నారు. చాలా కాలం తర్వాత కలుసుకున్న కుటుంబ సభ్యులు ఒకరినొకరు ఆప్యాయంగా ఆలింగనం చేసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ తీజ్ వేడుకల్లో భాగస్వాములు కావడంతో పండుగ వాతావరణం మరింత ఉత్సాహభరితంగా మారింది.

**తొమ్మిది రోజుల ఆధ్యాత్మిక సంప్రదాయం**

బంజారా జాతి తరతరాలుగా కొనసాగిస్తున్న పవిత్రమైన సాంస్కృతిక సంప్రదాయాల్లో తీజ్ పండుగకు ప్రత్యేక స్థానం ఉంది. తొమ్మిది రోజులపాటు తీజ్ నారును ఎంతో భక్తిశ్రద్ధలతో పెంచుతూ పూజలు నిర్వహించడం ఈ పండుగలో ప్రధానమైన ఆచారం. విత్తనాలను నాటి.. వాటికి నీరు అందిస్తూ.. మొలకలు ఆరోగ్యంగా పెరగాలని ఆకాంక్షిస్తూ ప్రతిరోజూ పూజలు నిర్వహిస్తారు. పచ్చగా మొలిచిన తీజ్ నారును అమ్మవారి ప్రసాదంగా భావిస్తూ పంటలు సమృద్ధిగా పండాలని, రైతుల కుటుంబాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని, వర్షాలు సమృద్ధిగా కురవాలని, ప్రకృతి సస్యశ్యామలంగా మారాలని ప్రార్థిస్తారు. ఒక చిన్న విత్తనం మొలకెత్తి పచ్చని మొక్కగా ఎదగడం ద్వారా జీవన చక్రాన్ని, ప్రకృతి శక్తిని తీజ్ పండుగ ప్రతిబింబిస్తుంది. తీజ్ అంటే బంజారా ఆత్మగౌరవం తీజ్ పండుగను కేవలం ఒక సంప్రదాయ వేడుకగా చూడలేమని.. ఇది బంజారా జాతి ఆత్మగౌరవం, అస్తిత్వం, సంస్కృతి, సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని పలువురు బంజారా నాయకులు పేర్కొన్నారు. తరతరాలుగా తమ పూర్వీకులు పాటించిన ఆచారాలను నేటి తరం కూడా అదే భక్తి, అదే ఉత్సాహంతో కొనసాగించడం బంజారా సంస్కృతి గొప్పతనానికి నిదర్శనమన్నారు. "తీజ్ మన పండుగ మాత్రమే కాదు.. మన గుర్తింపు. మన పూర్వీకుల నుంచి మనకు అందిన గొప్ప సాంస్కృతిక వారసత్వం. కాలం మారినా.. జీవన విధానాలు మారినా.. మన మూలాలను, మన సంప్రదాయాలను, మన సంస్కృతిని మరచిపోకుండా భవిష్యత్ తరాలకు అందించడమే మన బాధ్యత. మైసిగండి తీజ్ వేడుకలు బంజారా ఐక్యతకు, ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచాయి" అని పలువురు నాయకులు పేర్కొన్నారు.

**కుటుంబ బంధాలకు.. ఆత్మీయతకు వేదిక**

తీజ్ పండుగ మైసిగండిలో కుటుంబ బంధాలకు ప్రత్యేక వేదికగా నిలిచింది. తెలంగాణలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన బంజారా సోదరులు కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, అభిమానులతో కలిసి పాల్గొనడంతో మైసిగండి మొత్తం ఒక కుటుంబంలా కనిపించింది. పట్టణాల్లో ఉద్యోగాలు, వ్యాపారాలు, విద్య, ఇతర వృత్తుల్లో స్థిరపడిన వారు కూడా పండుగ సందర్భంగా తమ స్వగ్రామాలు, తండాలు, బంధువుల ప్రాంతాల నుంచి మైసిగండికి చేరుకున్నారు. విదేశాల్లో ఉన్న తమ కుటుంబ సభ్యులతో వీడియో కాల్స్ ద్వారా పండుగ ఆనందాన్ని పంచుకున్న కుటుంబాలు కూడా కనిపించాయి. ఆధునిక జీవనశైలి మధ్య కూడా తమ సంస్కృతిని, కుటుంబ బంధాలను ఎంతగా గౌరవిస్తున్నారో ఈ వేడుకలు చాటిచెప్పాయి.

**సంప్రదాయ వేషధారణలతో ప్రత్యేక ఆకర్షణ**

బంజారా మహిళలు ధరించిన సంప్రదాయ దుస్తులు, ప్రత్యేక ఆభరణాలు తీజ్ వేడుకలకు మరింత ప్రత్యేకతను తీసుకొచ్చాయి. రంగురంగుల వస్త్రాలు, అద్దాలు, పూసలు, సంప్రదాయ నగలు ధరించిన మహిళలు వేడుకల్లో పాల్గొనగా.. యువత, చిన్నారులు సైతం సంప్రదాయ దుస్తులతో సందడి చేశారు. మహిళల సమూహ నృత్యాలు, యువత ఉత్సాహం, చిన్నారుల సందడి, జానపద గీతాల ఆలాపనతో మైసిగండి పరిసర ప్రాంతాలు పండుగ శోభను సంతరించుకున్నాయి. బంజారా సంస్కృతికి ప్రత్యేకమైన నృత్యాలు, పాటలు చూసేందుకు వచ్చిన వారిని ఆకట్టుకున్నాయి.

**పాటలు.. నృత్యాలు.. జానపద కళల సందడి**

తీజ్ వేడుకల్లో సంప్రదాయ నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. జానపద గీతాల నడుమ మహిళలు, యువత సంప్రదాయబద్ధంగా నృత్యాలు చేస్తూ ఆనందాన్ని పంచుకున్నారు. తరతరాలుగా వస్తున్న జానపద కళలను నేటి తరం యువత కూడా కొనసాగించడం వేడుకల్లో ప్రత్యేకంగా కనిపించింది. పెద్దలు తమకు తెలిసిన సంప్రదాయాలను చిన్నారులకు వివరించడంతో పాటు.. తీజ్ పండుగ వెనుక ఉన్న ఆధ్యాత్మిక, సాంస్కృతిక, సామాజిక ప్రాధాన్యతను వారికి తెలియజేశారు. దీంతో వేడుకలు కేవలం వినోదానికి పరిమితం కాకుండా సాంస్కృతిక విద్యకు కూడా వేదికగా నిలిచాయి.

**ప్రకృతిని ప్రేమించే బంజారా జీవన విధానం**

తీజ్ పండుగలో ప్రకృతి పరిరక్షణకు ఎంతో లోతైన సందేశం ఉందని పలువురు పేర్కొన్నారు. విత్తనం నాటి మొలకను పెంచడం ద్వారా ప్రకృతిని గౌరవించడం, పంటలను పూజించడం, వర్షాలను కోరుకోవడం, రైతు సంక్షేమాన్ని ఆకాంక్షించడం బంజారా జీవన విధానంలో ప్రకృతికి ఉన్న ప్రాధాన్యతను తెలియజేస్తుందని అన్నారు. "విత్తనాన్ని కాపాడితేనే పంట వస్తుంది.. ప్రకృతిని కాపాడితేనే భవిష్యత్ తరాలకు జీవనం ఉంటుంది. తీజ్ పండుగ ఈ సత్యాన్ని ప్రతి తరానికి గుర్తుచేస్తుంది" అని బంజారా పెద్దలు పేర్కొన్నారు.

**వేలాదిమందితో జనసంద్రమైన మైసిగండి**

వివిధ జిల్లాల నుంచి తరలివచ్చిన బంజారా సోదరులు, మహిళలు, యువత, చిన్నారులు, వృద్ధులతో మైసిగండి పరిసరాలు కిక్కిరిసిపోయాయి. కుటుంబ సభ్యులతో కలిసి వచ్చిన ప్రతి ఒక్కరూ పండుగను ఆనందంగా జరుపుకున్నారు. బంధువులను కలుసుకోవడం, స్నేహితులను పలకరించడం, పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకోవడం, సంప్రదాయ కార్యక్రమాల్లో పాల్గొనడం వంటి దృశ్యాలు కనిపించాయి. ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, గిరిజన సంఘాల నాయకులు, బంజారా



సంఘాల ప్రతినిధులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు వేడుకల్లో పాల్గొని తీజ్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మైసిగండి తీజ్ వేడుకలు ఏటేటా మరింత విస్తృతమవుతున్నాయని, బంజారా సమాజాన్ని ఒకే వేదికపైకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని వారు పేర్కొన్నారు.

**ప్రపంచానికి చాటిచెప్పే బంజారా సంస్కృతి**

ప్రపంచీకరణ వేగంగా పెరుగుతున్న సమయంలో ప్రతి జాతి తన ప్రత్యేకమైన



సంస్కృతిని, సంప్రదాయాలను కాపాడుకోవడం అత్యంత అవసరమని పలువురు అన్నారు. బంజారా జాతికి వేల సంవత్సరాల చరిత్ర, ప్రత్యేకమైన జీవన విధానం, జానపద కళలు, సంప్రదాయ దుస్తులు, ఆచారాలు ఉన్నాయని తెలిపారు. ప్రపంచంలోని వివిధ దేశాల్లో చదువుకుంటున్న, ఉద్యోగాలు చేస్తున్న, వ్యాపారాలు నిర్వహిస్తున్న భారతీయులు, ముఖ్యంగా బంజారా సంతతికి చెందిన వారు తమ మూలాలను తెలుసుకునేలా ఇలాంటి వేడుకలు మరింత విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. మైసిగండి తీజ్ వేడుకలు బంజారా సంస్కృతి ఎంత వైవిధ్యభరితంగా,సజీవంగా ఉందో ప్రపంచానికి తెలియజేసేలా నిలిచాయని పేర్కొన్నారు.

**యువతలో సంప్రదాయాలపై కొత్త ఉత్సాహం**

ఆధునిక విద్య, సాంకేతిక పరిజ్ఞానం, ఉద్యోగాలు, ప్రపంచవ్యాప్త అవకాశాలతో యువత ముందుకు సాగుతున్నప్పటికీ.. తమ సంస్కృతి, సంప్రదాయాలను మరచిపోకుండా వాటిని గౌరవించడం తీజ్ వేడుకల్లో స్పష్టంగా కనిపించింది. ఉన్నత విద్యను అభ్యసిస్తున్న యువత, వివిధ రంగాల్లో ఉద్యోగాలు చేస్తున్న యువకులు, యువతులు సైతం సంప్రదాయ దుస్తులతో వేడుకల్లో పాల్గొని తమ సంస్కృతిపై గర్వాన్ని చాటుకున్నారు. చదువుతో ప్రపంచాన్ని తెలుసుకోవాలి.. కానీ మన మూలాలను మాత్రం మరచిపోకూడదు అనే సందేశాన్ని మైసిగండి తీజ్ వేడుకలు అందించాయి. ఆధునికతతో పాటు సంప్రదాయాలను కలుపుకుంటూ ముందుకు సాగుతున్న బంజారా యువతకు ఈ వేడుకలు స్ఫూర్తిగా నిలిచాయి.

**శాంతిభద్రతలకు ప్రత్యేక ఏర్పాట్లు**

తీజ్ పండుగకు భారీగా ప్రజలు తరలిరావడంతో పోలీసులు ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టారు. మహిళలు, చిన్నారులు, వృద్ధులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రధాన రహదారులపై వాహనాల రాకపోకలను పర్యవేక్షిస్తూ ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టారు. పోలీసు సిబ్బంది, నిర్వాహకుల సమన్వయంతో వేడుకలు ప్రశాంతంగా, సంతోషకరమైన వాతావరణంలో కొనసాగాయి.

**తరతరాలకు అందించాల్సిన అమూల్య వారసత్వం**

తీజ్ పండుగ ద్వారా బంజారా సమాజం తన సంస్కృతిని కేవలం ప్రదర్శించడం మాత్రమే కాకుండా.. భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యతను కూడా గుర్తుచేసుకుంది. పిల్లలకు పండుగ ప్రాధాన్యతను వివరించడం, యువతను సంప్రదాయ కార్యక్రమాల్లో భాగస్వాములను చేయడం ద్వారా సాంస్కృతిక వారసత్వ పరిరక్షణకు బాటలు వేస్తున్నారు. మైసిగండి తీజ్ పండుగలో కనిపించిన ప్రతి దృశ్యం బంజారా సంస్కృతిలోని ఒక ప్రత్యేక కోణాన్ని ఆవిష్కరించింది. పచ్చని తీజ్ నారు ప్రకృతిని గుర్తుచేస్తే.. సంప్రదాయ నృత్యాలు కళా వైభవాన్ని చాటాయి. కుటుంబాల కలయిక బంధుత్వాన్ని ప్రతిబింబిస్తే.. వేలాదిమంది ఒకే వేదికపై చేరడం సామాజిక ఐక్యతకు నిదర్శనంగా నిలిచింది.

**మైసిగండి నుంచి ప్రపంచానికి ఒక గొప్ప సందేశం**

మైసిగండి తీజ్ పండుగ తెలంగాణ బంజారా సంస్కృతి వైభవానికి అద్దం పట్టింది. వివిధ జిల్లాలు, పట్టణాలు, గ్రామాలు, తండాల నుంచి కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, అభిమానులతో కలిసి తరలివచ్చిన వేలాదిమంది బంజారా సోదరులతో మైసిగండి పండుగ సందడితో మార్మోగింది. బంజారా సంస్కృతి అంటే కేవలం సంప్రదాయ దుస్తులు, నృత్యాలు, పాటలు మాత్రమే కాదు.. కుటుంబ బంధాలు, ప్రకృతిపై ప్రేమ, పంటలపై గౌరవం, పెద్దల పట్ల మర్యాద, సమాజం పట్ల బాధ్యత, తరతరాల వారసత్వాన్ని కాపాడాలనే సంకల్పం కూడా. ఈ విలువలన్నింటినీ ఒకే వేదికపై ఆవిష్కరించిన మైసిగండి తీజ్ వేడుకలు నిజమైన సాంస్కృతిక పండుగగా నిలిచాయి.

**మైసిగండి తీజ్.. బంజారా గుండెల్లో నిండిన సంస్కృతి వైభవానికి ప్రతిరూపం.**

తరాలు మారినా.. కాలం మారినా.. బంజారా ఆచారాలు మారకూడదనే సంకల్పానికి ప్రతీక. ప్రపంచం నలుమూలల ఉన్న బంజారా సోదరులను తమ మూలాలతో కలిపే ఆత్మీయ బంధానికి ప్రతీక.ప్రకృతిని గౌరవిస్తూ.. సంప్రదాయాలను కాపాడుతూ.. ఐక్యతతో ముందుకు సాగాలనే సందేశాన్ని అందించిన మహా సాంస్కృతిక వేడుక.మైసిగండి తీజ్ పండుగకు భవిష్యత్‌లో మరింత విస్తృతమైన గుర్తింపు లభించాలని, తెలంగాణ బంజారా సంస్కృతి వైభవం దేశ, విదేశాల్లో మరింతగా పరిచయం కావాలని, రాబోయే తరాలు ఈ గొప్ప వారసత్వాన్ని గర్వంగా కొనసాగించాలని బంజారా సమాజం ఆకాంక్షించింది.

## క్యాప్సికమ్‌ను ఆహారంలో భాగం చేసుకుంటే కలిగే అద్భుతమైన లాభాలివే.. రంగులోనే ఉన్నదంతా..?

మనం ఆహారంగా తీసుకునే ఆకుపచ్చ క్యాప్సికమ్‌తో పోలిస్తే ఎరుపు, పసుపు క్యాప్సికమ్‌లలో యాంటీ ఆక్సిడెంట్లు, కెరోటినాయిడ్లు, పాలీఫినాల్స్ వంటి రక్షణాత్మక పోషకాలు అధికంగా ఉంటాయి. ఇవి శరీరంలోని కణాలను ఆక్సిడేటివ్ నష్టం నుంచి కాపాడటంలో సహాయపడతాయని పరిశోధనలు సూచిస్తున్నాయి.అందుకే క్యాప్సికమ్‌ను సరైన పద్ధతిలో ఆహారంలో చేర్చుకోవడం దీర్ఘకాలిక ఆరోగ్యానికి ప్రయోజనకరంగా ఉంటుంది. క్యాప్సికమ్ పచ్చి రంగు నుంచి పసుపు, ఎరుపు రంగులకు మారే కొద్దీ అందులోని యాంటీ ఆక్సిడెంట్ సమ్మేళనాలు పెరుగుతాయి. ముఖ్యంగా ఎరుపు క్యాప్సికమ్‌లో క్యాప్సాంథిన్, క్యాప్సోరుబిన్ వంటి కెరోటినాయిడ్లు ఉంటాయి. ఇవి కణాలను ఆక్సిడేటివ్ ఒత్తిడి నుంచి రక్షించడంలో, కణాల్లో జరిగే నష్టాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. పసుపు క్యాప్సికమ్‌లో ల్యూటిన్, వైయోలాక్సాంతిన్ వంటి కెరోటినాయిడ్లు ఉంటాయి. ఇవి కణజాల ఆరోగ్యాన్ని కాపాడటంతో పాటు శరీర రోగనిరోధక వ్యవస్థకు మద్దతు ఇస్తాయి.

**అనేక యాంటీ ఆక్సిడెంట్లు..**




ఎరుపు, పసుపు క్యాప్సికమ్‌లను కలిపి తీసుకోవడం ద్వారా వివిధ రకాల యాంటీ ఆక్సిడెంట్లను శరీరానికి అందించవచ్చు. క్యాన్సర్‌ను నేరుగా నివారించే ఆహారంగా క్యాప్సికమ్‌ను పరిగణించకూడదు. అయితే ఇందులోని యాంటీఆక్సిడెంట్లు, మొక్కల నుంచి లభించే రక్షణాత్మక సమ్మేళనాలు ఆరోగ్యకరమైన ఆహారంలో భాగంగా కణాల రక్షణకు తోడ్పడతాయి. క్యాప్సికమ్‌లోని పోషకాలను ఎక్కువగా పొందాలంటే వంట విధానంపైనా దృష్టి పెట్టాలి. క్యాప్సాంథిన్, లైకోపీన్, బీటా కెరోటిన్ వంటి కొన్ని కెరోటినాయిడ్లు కొవ్వులో కరిగేవి. అందువల్ల కొద్దిగా ఆరోగ్యకరమైన నూనె లేదా నెయ్యితో క్యాప్సికమ్‌ను తేలికగా వేయించడం వల్ల శరీరంలో వాటి శోషణ మెరుగు పడుతుంది. అయితే క్యాప్సికమ్‌ను ఎక్కువసేపు ఉడికించడం లేదా అధిక ఉష్ణోగ్రత వద్ద వండటం మంచిది కాదు. ఇందులోని విటమిన్ సి నీటిలో కరిగిపోయే స్వభావం కలిగి ఉండటంతో పాటు వేడికి సున్నితంగా ఉంటుంది. ఎక్కువసేపు ఉడికించినప్పుడు విటమిన్‌సి కొంతమేర తగ్గిపోతుంది. అందువల్ల క్యాప్సికమ్‌ను తక్కువ సమయంలో స్టిర్ ఫ్రై చేయడం, తేలికగా ఆవిరిపై ఉడికించడం లేదా సలాడ్‌లలో పచ్చిగా తీసుకోవడం మంచిదని నిపుణులు చెబుతున్నారు.

# తెలంగాణలో ఆయిల్‌పామ్‌కు భారీ ప్రోత్సాహం

- వరి సాగుకు లాభదాయక ప్రత్యామ్నాయంగా ఆయిల్‌పామ్
- సూర్యాపేటలో ఇంటిగ్రేటెడ్ ఆయిల్‌పామ్ హబ్ ఏర్పాటుకు రిలయన్స్ ఆసక్తి
- కోదాడ-హుజూర్‌నగర్ నుంచే ఆయిల్‌పామ్ విస్తరణకు శ్రీకారంగ్
- ఖమ్మం, కొత్తగూడెం జిల్లాలనూ అనుసంధానిస్తూ భారీ ప్రణాళిక
- తోటల నుంచి ప్రాసెసింగ్, రిఫైనరీ, అనుబంధ పరిశ్రమల వరకు సమగ్ర వ్యవస్థ
- ఎల్‌నినో పరిస్థితులు.. జలాశయాలకు అనిశ్చిత ప్రవాహాల నేపథ్యంలో పంటల వైవిధ్యీకరణకు ప్రాధాన్యం
- రైతుకు ఆదాయం.. సాగునీటిపై ఒత్తిడి తగ్గింపు.. రాష్ట్రానికి పారిశ్రామిక ప్రగతి

**నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి**



**హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ ఆగస్టు 26:** నీటిని అధికంగా వినియోగించే వరి సాగుపై ఆధారపడటాన్ని క్రమంగా తగ్గిస్తూ, రైతులకు స్థిరమైన, లాభదాయకమైన ప్రత్యామ్నాయ పంటలను అందించే దిశగా తెలంగాణ ప్రభుత్వం ఆయిల్‌పామ్ సాగుకు భారీ ప్రోత్సాహం ఇవ్వాలని నిర్ణయించింది. ఆయిల్‌పామ్ తోటల విస్తరణతో పాటు ప్రాసెసింగ్, రిఫైనింగ్, అనుబంధ పరిశ్రమలను ఒకే గొలుసులో అనుసంధానిస్తూ సమగ్ర 'ఫార్మ్ టు ఇండస్ట్రీ' ఆయిల్‌పామ్ వ్యవస్థను నిర్మించేందుకు ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేస్తోంది. ఈ దిశగా రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఖేతన్ మోదీ నేతృత్వంలోని ఉన్నతస్థాయి ప్రతినిధి బృందం బుధవారం రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కోదాడ ఎమ్మెల్యే ఎన్. పద్మావతి రెడ్డితో విస్తృతంగా చర్చించారు. రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ వైస్ ప్రెసిడెంట్ అర్పన్ బసు, స్టేపుల్స్ విభాగం అధిపతి సంజీవ్ గిరి, ఉద్యానవన శాఖ డైరెక్టర్ షేక్ యాస్మిన్ బాషా, ఇతర ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, "రైతును వరి సాగు నుంచి మరో పంటవైపు మళ్లించాలంటే కేవలం సూచనలు సరిపోవు. ప్రత్యామ్నాయ పంట వరికంటే మెరుగైన ఆదాయం ఇవ్వాలి. మార్కెట్‌పై భరోసా ఉండాలి. పంట చేతికొచ్చిన వెంటనే కొనుగోలు, ప్రాసెసింగ్‌కు వ్యవస్థ సిద్ధంగా ఉండాలి. అప్పుడే పంటల వైవిధ్యీకరణ విజయవంతమవుతుంది" అని స్పష్టం చేశారు.

### కోదాడ-హుజూర్‌నగర్ నుంచే తొలి అడుగు

సూర్యాపేట జిల్లాలో, ముఖ్యంగా ఒకదానికొకటి ఆనుకొని ఉన్న కోదాడ-హుజూర్‌నగర్ ప్రాంతాన్ని ఆయిల్‌పామ్ ప్లాంటేషన్-ప్రాసెసింగ్ క్లస్టర్‌కు ప్రారంభ కేంద్రంగా పరిశీలించాలని రిలయన్స్ ప్రతినిధులకు ఉత్తమ్ సూచించారు. తదుపరి దశలో ఖమ్మం, కొత్తగూడెం జిల్లాలను కూడా అనుసంధానించడం ద్వారా విస్తృతమైన ముడిసరుకు సేకరణ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే అవకాశాలను అధ్యయనం చేయాలని పేర్కొన్నారు. ఆయిల్‌పామ్ తోటల విస్తరణ, ఫ్రెష్ ఫ్రూట్ బంచెస్ లభ్యత, ప్రాసెసింగ్ సామర్థ్యం, క్రూడ్ పామ్ ఆయిల్ , పామ్ కెర్నల్ ఆయిల్ ఉత్పత్తి, పామ్ గింజల పెంకులు తదితర ఉప ఉత్పత్తుల వినియోగంతో పాటు భవిష్యత్తులో సబ్బులు, ఇతర పామ్ ఆధారిత వినియోగ, పారిశ్రామిక ఉత్పత్తుల తయారీ వరకు సమగ్ర వ్యవస్థ ఏర్పాటుపై చర్చించినట్లు మంత్రి తెలిపారు.

### వరి ఒక్కటే కాదు.. రైతుకు లాభం ఇచ్చే ప్రత్యామ్నాయం కావాలి

తెలంగాణలో సాగునీటి సదుపాయాలు విస్తరించడంతో పెద్దఎత్తున వరి సాగవుతోంది. సాగులో అలవాటు, ప్రభుత్వ కొనుగోలు వ్యవస్థపై ఉన్న భరోసా కారణంగా అనేక ప్రాంతాల్లో వరి ప్రధాన పంటగా మారింది. అయితే విస్తృతమైన వరి సాగు సాగునీటి వనరులపై తీవ్ర ఒత్తిడిని పెంచడంతో పాటు ప్రతి ఏటా లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు, రవాణా, మిల్లింగ్, నిల్వ వంటి భారీ బాధ్యతను ప్రభుత్వంపై మోపుతోంది. ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితులు, వర్షపాతంలో అనిశ్చితి ఈ అవసరాన్ని మరింత స్పష్టంగా చేస్తున్నాయని సమావేశంలో అభిప్రాయపడ్డారు. ఈ ఏడాది నాగార్జునసాగర్‌కు ఆశించిన స్థాయిలో ప్రవాహాలు రాకపోవడం, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు (SRSP)తో పాటు పలు మధ్యతరహా ప్రాజెక్టుల్లోనూ నీటి లభ్యత పరిమితంగా ఉండటం వంటి పరిస్థితుల నేపథ్యంలో నీటి వినియోగ సామర్థ్యం కలిగిన, రైతుకు గిట్టుబాటు ఆదాయం అందించే పంటల వైపు వ్యవసాయాన్ని వైవిధ్యీకరించాల్సిన అవసరం ఉందని మంత్రులు పేర్కొన్నారు.

### 3.12 లక్షల ఎకరాలకు చేరిన ఆయిల్‌పామ్

జాతీయ వంటనూనెల మిషన్-ఆయిల్‌పామ్ అమలులో తెలంగాణ దేశంలో వేగంగా ముందుకు సాగుతున్న రాష్ట్రాల్లో ఒకటిగా నిలిచింది. సమావేశంలో వెల్లడించిన గణాంకాల ప్రకారం ప్రస్తుతం రాష్ట్రంలో 3,12,275 ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగవుతుండగా, 65,691 మంది రైతులు ఈ పంటను సాగు చేస్తున్నారు. అమలుకు ముందు రాష్ట్రంలో సుమారు 46,325 ఎకరాల్లో మాత్రమే ఆయిల్‌పామ్ ఉండగా, మిషన్ కింద అదనంగా 2,65,950 ఎకరాలు సాగులోకి వచ్చాయి. ఇందుకోసం ఇప్పటివరకు సుమారు రూ.515.84 కోట్లు వ్యయం చేశారు. ముఖ్యంగా 2023 డిసెంబర్ తర్వాత ఆయిల్‌పామ్ విస్తరణ మరింత వేగం పుంజుకుంది. అప్పటి నుంచి సుమారు 1.29 లక్షల ఎకరాలు కొత్తగా సాగులోకి రాగా, దాదాపు రూ.388.99 కోట్లు ఖర్చు చేశారు. 2026-27 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు మరో 21,230 ఎకరాలు ఆయిల్‌పామ్ సాగులోకి వచ్చాయి.

### సూర్యాపేటకు ఖమ్మం, కొత్తగూడెం అనుసంధానం

ప్రస్తుతం సూర్యాపేట జిల్లాలో సుమారు 5,753 ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగవుతోంది. అయితే భారీ ఇంటిగ్రేటెడ్ ప్రాసెసింగ్ యూనిట్‌కు అవసరమైన ఫ్రెష్ ఫ్రూట్ బంచెస్‌ను ఒక్క జిల్లా నుంచే సమకూర్చడం సాధ్యం కాకపోవచ్చని సమావేశంలో అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో సూర్యాపేటతో పాటు ఖమ్మం, కొత్తగూడెం తదితర అనుకూల జిల్లాల నుంచి ముడిసరుకును సమీకరించే అవకాశాలను అధ్యయనం చేయాలని రిలయన్స్‌ను ప్రభుత్వం కోరింది. ఆయిల్‌పామ్ తోటల వయస్సు, ఉత్పాదకత, భవిష్యత్ ఉత్పత్తి, సాగు విస్తరణ అవకాశాలు, రవాణా సదుపాయాలు, కలెక్షన్ సెంటర్లు, నర్సరీలు, పామ్ కెర్నల్స్, షెల్స్ లభ్యత తదితర అంశాలను అధ్యయనం చేసిన అనంతరం ప్రతిపాదిత పరిశ్రమ సామర్థ్యం, స్థలాన్ని రిలయన్స్ నిర్ణయించనుంది.

### తోట నుంచి పరిశ్రమ వరకు.. దశలవారీ పెట్టుబడులు

ముందుగా ఆయిల్‌పామ్ తోటలు, ముడిసరుకు వనరులను బలోపేతం చేసి, అందుబాటులోకి వచ్చే ఖీఖీదీకు అనుగుణంగా ప్రాసెసింగ్ సామర్థ్యాన్ని ఏర్పాటు చేయాలని సమావేశంలో చర్చించారు. తోటలు పరిపక్వత సాధించి ఉత్పత్తి పెరిగే కొద్దీ పరిశ్రమ సామర్థ్యాన్ని కూడా దశలవారీగా విస్తరించవచ్చని భావిస్తున్నారు. భవిష్యత్తులో క్రూడ్ పామ్ ఆయిల్, పామ్ కెర్నల్ ఆయిల్, షెల్స్ తదితర ఉప ఉత్పత్తుల ప్రాసెసింగ్‌తో పాటు సబ్బులు, ఇతర పామ్ ఆధారిత వినియోగ వస్తువులు, పారిశ్రామిక ఉత్పత్తులను తయారు చేసే సమగ్ర ఆయిల్‌పామ్ పారిశ్రామిక సముదాయంగా దీనిని తీర్చిదిద్దే అవకాశాలను పరిశీలిస్తున్నారు.

### 30 ఏళ్ల వరకు రైతుకు ఆదాయం

వాణిజ్య నూనె పంటల్లో ఎకరానికి అత్యధిక నూనె దిగుబడి ఇచ్చే పంటల్లో ఆయిల్‌పామ్ ఒకటని అధికారులు వివరించారు. ఒకసారి తోట స్థిరపడిన తర్వాత దాదాపు 30 సంవత్సరాల పాటు రైతుకు ఆదాయాన్ని అందించే సామర్థ్యం దీనికి ఉందని పేర్కొన్నారు. సమావేశంలో ఇచ్చిన ప్రజెంటేషన్ ప్రకారం ఒక టన్ను నూనె ఉత్పత్తికి దాదాపు 0.625 ఎకరాల ఆయిల్‌పామ్ సాగు సరిపోతుందని, సంప్రదాయ నూనెగింజల పంటలతో పోలిస్తే భూ వినియోగ సామర్థ్యం గణనీయంగా ఎక్కువగా ఉంటుందని వివరించారు.

### రైతుకు ఆదాయం.. నీటికి పొదుపు.. రాష్ట్రానికి పరిశ్రమ

ఆయిల్‌పామ్ ఆధారిత సమగ్ర వ్యవస్థ బలోపేతమైతే రైతులకు స్థిరమైన ఆదాయం లభించడంతో పాటు సాగునీటి వనరులపై ఒత్తిడి తగ్గుతుందని, ప్రతి ఏటా ప్రభుత్వం ఎదుర్కొంటున్న భారీ ధాన్యం కొనుగోలు, రవాణా, మిల్లింగ్, నిల్వ భారాన్ని క్రమంగా తగ్గించేందుకు దోహదపడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ప్రస్తుతం తెలంగాణ ఆయిల్‌పామ్ కార్యక్రమంతో 14 కంపెనీలు అనుసంధానమై ఉన్నాయి. జిల్లాల వారీగా ఆయిల్‌పామ్ విస్తీర్ణం, ఉత్పత్తి, సబ్సిడీలు, కంపెనీలకు కేటాయించిన ప్రాంతాలు, భవిష్యత్ ఖీఖీదీ లభ్యతకు సంబంధించిన తాజా సమాచారాన్ని రిలయన్స్‌కు అందించాలని అధికారులను ఆదేశించారు. రిలయన్స్ ప్రతినిధి బృందం త్వరలో కోదాడ, హుజూర్‌నగర్, సూర్యాపేట, ఖమ్మం, కొత్తగూడెం ప్రాంతాల్లో పర్యటించి ఆయిల్‌పామ్ తోటలు, ప్రాసెసింగ్ కేంద్రాల ఏర్పాటుకు ఉన్న అవకాశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రతిపాదనలు సిద్ధం చేయనుంది. ఈ ప్రణాళిక కార్యరూపం దాల్చితే కోదాడ-హుజూర్‌నగర్-సూర్యాపేట ప్రాంతం తెలంగాణలో విస్తృతమైన 'ఫార్మ్ టు ఇండస్ట్రీ ఆయిల్‌పామ్ కారిడార్'కు కేంద్రబిందువుగా అవతరించే అవకాశం ఉంది. రైతులకు వరికి గిట్టుబాటు ప్రత్యామ్నాయాన్ని అందించడంతో పాటు, దేశం వంటనూనెల దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించే జాతీయ లక్ష్యంలో తెలంగాణ మరింత కీలక పాత్ర పోషించనుంది.

# జూబ్లీహిల్స్ సొసైటీని ఉత్తమ సొసైటీగా తీర్చిదిద్దే అవకాశం ఇవ్వండి

## సొసైటీ సభ్యులకు విజ్ఞప్తి చేసిన సీనయ్య ప్యానల్..




**ఖైరతాబాద్, ఆగస్టు 26(భవిష్యత్ ప్రజాపాలన):** జూబ్లీహిల్స్ కోపరేటివ్ సొసైటీని దేశంలోనే ఉత్తమ సొసైటీగా తీర్చిదిద్దే అవకాశం ఇవ్వాలని సొసైటీ ఎన్నికల్లో సీనయ్య గ్రోత్ అండ్ గవర్నెన్స్ ప్యానెల్ పేరుతో బరిలో ఉన్న సీనయ్య సొసైటీ సభ్యులకు విజ్ఞప్తి చేశారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పద్మారెడ్డి తో కలిసి ఆయన మాట్లాడారు. ఎంతో ఘనమైన చరిత్ర ఉన్న సొసైటీలో రాజకీయాలు పెరిగిపోవడంతో కనీస సౌకర్యాలు కల్పించుకోలేని దుస్థితి ఏర్పడిందని అన్నారు. సభ్యులలో కొందరు ఇతర సభ్యులను కనీసం మనుషుల్లా చూసే పరిస్థితి లేకపోవడం మరింత ఆవేదన కలిగించే అంశం అన్నారు. ఎన్నో ఒడిదుడుకుల అనంతరం ఈనెల 30న భారతీయ విద్యాభవన్‌లో ఎన్నికల నిర్వహించుతున్నట్లు తెలిపారు. సాంప్రదాయ ప్యానల్ లకు అతీతంగా తాము 15 మందితో ఎన్నికల్లో బరిలో దిగుతున్నట్లు చెప్పారు. అన్ని వర్గాలకు చెందిన వారికి ప్యానెల్ లో అవకాశం కల్పించినట్లు చెప్పారు. ఎంతో చరిత్ర ఉన్న జూబ్లీహిల్స్ కో ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీని అన్ని రకాలుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా బరిలో దిగుతున్న తమను ఆశీర్వదించాలని సొసైటీ సభ్యులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మురళీకృష్ణ, అరుణశ్రీ, దుర్గా స్రవంతి రాజ్, అనిల్ కొల్లి, అనిల్ రెడ్డి, వినోద్ కుమార్ రెడ్డి, ఆజాద్ బాబు, డా. జ్యోతి ప్రసాద్, డా.నాయుడు, ప్రవీణ్ రెడ్డి, రత్నవలి, ప్రవీణ్ రెడ్డి, శ్రీనివాసరావు, రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# మీలాద్-ఉన్-నబీ వేడుకలకు ఘన ఏర్పాట్లు








- ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు

**జూబ్లీహిల్స్, ఆగస్టు 26 భవిషత్ ప్రజాపాలన :** మీలాద్-ఉన్-నబీ పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీనగర్ కాలనీ, వెంకట్రావునగర్, రహమత్‌నగర్ డివిజన్లలో ఘనంగా ఏర్పాట్లు చేశారు. శ్రీనగర్ కాలనీ డివిజన్‌లో మాజీ ప్రజాప్రతినిధి ఆధ్వర్యంలో, వెంకట్రావునగర్ డివిజన్, రహమత్‌నగర్‌లో



ముక్తార్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమాల్లో ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి, వెంకట్రావునగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ దేదీప్య విజయ్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు మీలాద్-ఉన్-నబీ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధించిన శాంతి, సోదరభావం, కరుణ, మానవతా విలువలు సమాజానికి ఆదర్శప్రాయమని నాయకులు పేర్కొన్నారు. ప్రజలంతా పరస్పర గౌరవంతో, ఐకమత్యంతో జీవించాలని ఆకాంక్షించారు. మీలాద్-ఉన్-నబీ పర్వదినం ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, శాంతి, సామరస్యాన్ని నింపాలని కోరుకున్నారు.

# తీజ్ పండుగ వేడుకలకు మైసిగండి ముస్తాబు

- భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదుచౌహాన్‌కు వివిధ వర్గాల ప్రముఖుల ప్రత్యేక శుభాకాంక్షలు
- గిరిజన బంజారా సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టిన తీజ్ పండుగ.. ఘనంగా వేడుకలు

**మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన:** గిరిజన బంజారా సమాజం సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలకు ప్రతీకగా నిలిచే తీజ్ పండుగను మైసిగండి ప్రాంతంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధలతో కొనసాగిన తీజ్ పండుగ వేడుకలు మైసిగండి పరిసర ప్రాంతాల్లో పండుగ వాతావరణాన్ని నింపాయి. బంజారా మహిళలు, యువతులు సంప్రదాయ దుస్తులు ధరించి తీజ్ వేడుకల్లో పాల్గొనగా.. యువతీ యువకుల నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సంప్రదాయ ఆచారాలతో ప్రాంతమంతా సందడిగా మారింది. తీజ్ పండుగ సందర్భంగా భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదుచౌహాన్‌కు వివిధ ప్రాంతాలకు చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగస్తులు, అధికారులు, బంజారా ప్రముఖులు, యువజన నాయకులు, సామాజిక కార్యకర్తలు ప్రత్యేకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పలువురు నాయకులు, ప్రముఖులు మర్యాదపూర్వకంగా దూదుచౌహాన్‌ను కలిసి తీజ్ పండుగ శుభాకాంక్షలు అందజేశారు. బంజారా సమాజం తరతరాలుగా కాపాడుకుంటూ వస్తున్న సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో తీజ్ పండుగలు కీలక పాత్ర పోషిస్తున్నాయని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా దూదుచౌహాన్ మాట్లాడుతూ తీజ్ పండుగ కేవలం ఒక పండుగ మాత్రమే కాదని, బంజారా జాతి ఆత్మగౌరవానికి, సంస్కృతికి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే గొప్ప పండుగ అని అన్నారు. నేటి ఆధునిక ప్రపంచంలో యువత తమ మూలాలను, సంస్కృతిని, సంప్రదాయాలను మరచిపోకుండా వాటిని గౌరవించి ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. బంజారా సమాజం యొక్క ప్రత్యేకతను ప్రపంచానికి చాటి చెప్పే విధంగా తీజ్ వంటి పండుగలను ఐక్యతతో, సంప్రదాయబద్ధంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. మైసిగండిలో నిర్వహిస్తున్న తీజ్ వేడుకలకు వివిధ జిల్లాల నుంచి, గ్రామాల నుంచి, పట్టణాల నుంచి బంజారా కుటుంబాలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. సంప్రదాయ దుస్తుల్లో మహిళలు, యువతులు నిర్వహించిన నృత్యాలు, పాటలు, సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పచ్చని తోరణాలు, రంగురంగుల అలంకరణలు, సంప్రదాయ వాయిద్యాల నినాదాలు, బంజారా కళాకారుల ప్రదర్శనలతో మైసిగండి ప్రాంతం పండుగ శోభను సంతరించుకుంది. బంజారా సంస్కృతి అంటేనే రంగులు, ఆచారాలు, ఆత్మీయత, ఐక్యతకు ప్రతిరూపం అన్నట్టుగా తీజ్ వేడుకల్లో ప్రతి దృశ్యం కనిపించింది. పెద్దలు సంప్రదాయాలను వివరిస్తూ యువతకు అవగాహన కల్పించగా, యువత తమ




సంస్కృతిని గర్వంగా ప్రదర్శిస్తూ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఒకే వేదికపై వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు కలుసుకోవడం ద్వారా బంజారా సమాజంలో ఐక్యత, సోదరభావం మరింత బలపడింది.

### యువతకు సంస్కృతి పట్ల అవగాహన అవసరం

ప్రపంచ దేశాల్లో వివిధ రంగాల్లో చదువుకుంటూ, ఉద్యోగాలు చేస్తూ ముందుకు సాగుతున్న బంజారా యువత తమ మూలాలను గుర్తుంచుకోవాలని పలువురు నాయకులు సూచించారు. ప్రపంచం ఎంత ఆధునికంగా మారినా మన సంస్కృతి, మన సంప్రదాయం, మన ఆచారాలే మన అస్థిత్వానికి గుర్తింపు అని వారు పేర్కొన్నారు. తీజ్ పండుగ వంటి సాంస్కృతిక వేడుకలు యువతలో తమ సమాజం పట్ల గౌరవం, బాధ్యత, ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు. మైసిగండిలో జరుగుతున్న తీజ్ పండుగ వేడుకలు బంజారా సంస్కృతి వైభవాన్ని ప్రతిబింబించేలా సాగుతున్నాయని, దేశంలోని వివిధ ప్రాంతాలతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న బంజారా యువత ఈ వేడుకలను చూసి తమ సంస్కృతి పట్ల మరింత గర్వపడేలా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. తీజ్ పండుగ సందర్భంగా భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదుచౌహాన్‌ను కలిసి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపిన వారిలో వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, నాయకులు, అధికారులు, ఉద్యోగస్తులు, బంజారా సంఘాల ప్రతినిధులు, యువజన నాయకులు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా దూదుచౌహాన్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ బంజారా సమాజం మరింత అభివృద్ధి చెందాలని, యువత విద్య, ఉద్యోగ, సామాజిక రంగాల్లో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. మైసిగండి తీజ్ పండుగ వేడుకలు బంజారా సంస్కృతి వైభవాన్ని ప్రపంచానికి చాటిచెప్పే సాంస్కృతిక వేదికగా నిలిచాయని, ఈ పండుగ ద్వారా ఐక్యత, సంప్రదాయం, ఆత్మగౌరవం, సోదరభావం మరింత బలపడాలని పలువురు ఆకాంక్షించారు.

# వర్షాల కోసం పాండవుల బండకు మహర్దశ..

## వరద పాశం పోసేందుకు ముమ్మర ఏర్పాట్లు!





- పాండవుల బండ వద్ద శుభ్రత పనులు షురూ.. 30న వరద పాశం కార్యక్రమం
- చినుకు కోసం జాతరకు సిద్ధమవుతున్న మైనంపల్లి
- మైనంపల్లి పాండవుల బండ వద్ద వరద పాశం పోసే కార్యక్రమానికి ఏర్పాట్లు ముమ్మరం

**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వడ్త్య :** ఉమ్మడి గ్రామపంచాయతీ మైనంపల్లి పరిధిలోని చారిత్రాత్మక పాండవుల బండ వద్ద వర్షాలు సమృద్ధిగా కురవాలని కోరుతూ నిర్వహించే వరద పాశం పోసే కార్యక్రమానికి ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయి. ఈ నెల 30వ తేదీ ఆదివారం నాడు నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి సంబంధించి గుట్ట వద్ద శుభ్రత, చదును పనులను ట్రాక్టర్ల సహాయంతో చేపిస్తున్నారు. పనులను సర్పంచ్ రాంసింగ్ నాయక్, మోహన్ లాల్ నాయక్ స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ప్రతి ఏటా ఈ ప్రాంత ప్రజలు వర్షాలు బాగా కురవాలని, పంటలు సమృద్ధిగా పండాలని పాండవుల బండ వద్ద ప్రత్యేక పూజలు చేసి వరద పాశం పోయడం ఆనవాయితీగా వస్తోంది. ఈ సారి కూడా భారీ ఎత్తున భక్తులు హాజరయ్యేలా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు.

# ఎడమామె అంటే ఏంటో తెలుసా.. ఆరోగ్యానికి ఇది ఎంతలా ఉపయోగపడుతుందంటే..

ఎడమామె సాధారణ స్నాక్‌లకు ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయంగా ఉపయోగపడుతుంది. ఇందులో ప్రోటీన్, ఫైబర్ వంటి ముఖ్యమైన పోషకాలు ఉండటంతో పాటు, ఎక్కువసేపు కడుపు నిండిన భావన కలిగిస్తుంది. అందుకే వారానికి కొన్ని సార్లు ఎడమామెను ఆహారంలో భాగంగా చేర్చుకోవచ్చని పోషకాహార నిపుణులు సూచిస్తు న్నారు. ఎడమామెలో అధిక నాణ్యత కలిగిన ప్రోటీన్ ఉంటుంది. శరీరానికి అవసరమైన తొమ్మిది ఎసెన్షియల్ అమైనో ఆమ్లాలు ఇందులో లభిస్తాయి. ముఖ్యంగా శాకాహారం తీసుకునే వారికి మొక్కల ఆధారిత ప్రోటీన్‌కు ఇది మంచి వనరుగా ఉపయోగ పడుతుంది. రోజువారీ ఆహారంలో తగినంత ప్రోటీన్ అందుకోవడానికి ఎడమామెను స్నాక్‌గా లేదా భోజనంలో భాగంగా తీసుకోవచ్చు.

**ఫైబర్ అధికం..** ఎడమామెలో ఫైబర్ కూడా సమృద్ధిగా ఉంటుంది. ఒక కప్పు ఎడమామెలో సుమారు 8-9 గ్రాముల ఫైబర్ లభిస్తుంది. ఇది జీర్ణవ్యవస్థ ఆరోగ్యానికి, పేగుల్లోని మంచి బ్యాక్టీరియా సమతుల్యతను కాపాడుకోవడానికి సహాయపడుతుంది. అలాగే మలబద్ధకం సమస్యను తగ్గించడంలో కూడా ఫైబర్ ఉపయోగపడుతుంది. ఎడమామెకు గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. అందువల్ల రక్తంలో చక్కెర స్థాయిలు ఒక్కసారిగా పెరగ కుండా ఉండేందుకు ఇది సహాయ పడుతుంది. ముఖ్యంగా పీసీవోఎస్ లేదా మధుమేహం ఉన్నవారు తమ ఆహారంలో తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ కలిగిన ఆహారాలను చేర్చుకోవడం ద్వారా రక్తంలోచక్కెర నియంత్రణకు తోడ్పడుతుంది.

# డీసీసీ అధ్యక్షుడి ఎంపికకు క్షేత్రస్థాయి అభిప్రాయాల సేకరణ



**భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి - ఆగస్టు 26, చేవెళ్ల నియోజకవర్గం :** రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడి ఎంపిక ప్రక్రియలో భాగంగా ఏఐసీసీ సూచనల మేరకు సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం ద్వారా క్షేత్రస్థాయి నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను సేకరిస్తున్నట్లు కర్ణాటక ఎమ్మెల్సీ, ఏఐసీసీ కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా పరిశీలకులు పి.వి. మోహన్ తెలిపారు. రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో, చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పామేన భీమ్ భరత్ పాల్గొనగా, మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని బాగిచా ఫామ్‌హౌస్‌లో చేవెళ్ల నియోజకవర్గ స్థాయి సంస్థాగత సంప్రదింపుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పి.వి. మోహన్ మాట్లాడుతూ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ నాయకత్వం, ఆలోచనలు, మార్గదర్శకత్వంలో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడమే సంఘటన్ సృజన్ అభియాన్ ప్రధాన లక్ష్యమన్నారు. పార్టీ కోసం నిరంతరం పనిచేసే కార్యకర్తలు, ప్రజాసేవలో నైతిక విలువలు, కాంగ్రెస్ సిద్ధాంతాలపై స్పష్టమైన లక్ష్యం, ఎన్నికలు, సంస్థాగత నిర్మాణంపై సమర్థవంతమైన వ్యూహం కలిగిన నాయకత్వం ద్వారానే పార్టీ మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, ప్రజాస్వామ్య విలువలను కాపాడటం, అన్ని వర్గాలను కలుపుకొని ముందుకు సాగడమే కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలని తెలిపారు. సంఘటన్ సృజన్ అభియాన్ ద్వారా బూత్ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ నిర్మాణాన్ని పటిష్టం చేసి, ప్రజలతో నిరంతరం అనుసంధానమయ్యే బలమైన సంస్థాగత వ్యవస్థను ఏర్పాటు చేయడమే లక్ష్యమన్నారు. డీసీసీ నూతన అధ్యక్షుడి ఎంపికలో క్షేత్రస్థాయి నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలకు పూర్తి ప్రాధాన్యత ఇస్తామని, అందరినీ కలుపుకొని పనిచేసే, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉండే, పార్టీని సమర్థవంతంగా ముందుకు నడిపించే నాయకత్వాన్ని పారదర్శక విధానంలో ఎంపిక చేస్తామని స్పష్టం చేశారు. సమావేశానికి టీపీసీసీ పరిశీలకులు,సత్తుపల్లి శాసన సభ్యురాలు డా.మట్టా రాగమయి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఇ.వి. శ్రీనివాస్ రావు తదితరులు హాజరయ్యారు. డీసీసీ అధ్యక్ష పదవికి పోటీలో ఉన్న అభ్యర్థులు సమావేశంలో పాల్గొని తమ అభిప్రాయాలను, పార్టీ అభివృద్ధికి సంబంధించిన సూచనలను వెల్లడించారు. కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి రాంరెడ్డి, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు సత్యనారాయణ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్, జనార్ధన్ రెడ్డి, రాష్ట్ర మైనారిటీ నాయకులు అశ్వక్, రాష్ట్ర నాయకులు ఉదయ్ మోహన్ రెడ్డి, మొయినాబాద్ మున్సిపల్ చైర్మన్ షాబాద్ సోనియా దర్శన్, శంకర్‌పల్లి మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్, చేవెళ్ల మున్సిపల్ చైర్మన్ దేవర సమత వెంకట్‌రెడ్డి, మొయినాబాద్ మాజీ మండల అధ్యక్షులు మానయ్య, మొయినాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు సత్యనారాయణ, మొయినాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు విక్రమ్ రెడ్డి, శంకర్‌పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లారం వెంకట్ రెడ్డి, శంకర్‌పల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మడపతి చంద్ర మౌళి, జిల్లా లైబ్రరీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్యగౌడ్,శంకర్‌పల్లి మండల సేవాదళ్ అధ్యక్షులు ఎం.డి.నసీరుద్దీన్‌తో పాటు ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు,జిల్లా ఉపాధ్యక్షులు, జిల్లా కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.





# బంజారా సంస్కృతి ఉట్టిపడేలా తీజ్ సంబరాలు..

## దేవరకొండలో సందడి చేసిన BRS నేత భీల్యా నాయక్



- **ఎర్ర తలపాగాల నడుమ బంజారా జోష్.. తీజ్ ఉత్సవాల్లో BRS రాష్ట్ర నాయకులు**

**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వద్య :** దేవరకొండ పట్టణంలో బంజారా సంప్రదాయం ఉట్టిపడేలా తీజ్ వేడుకలు ఘనంగా జరిగాయి. రామ్ రామ్ బంజారా సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఋణ కళ్యాణ మండపం వద్ద నిర్వహించిన తీజ్ ఉత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా BRS పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యా నాయక్ హాజరయ్యారు. వేడుకల్లో భాగంగా బంజారా సంఘం కమిటీ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా బంజారా యువత ఎర్ర తలపాగాలు ధరించి, సంత్ సేవాలాల్ జెండాలతో పెద్ద ఎత్తున తరలివచ్చారు. సంప్రదాయ దుస్తుల్లో మహిళలు పాల్గొని వేడుకకు మరింత శోభ తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో రామ్ రామ్ బంజారా సంఘం నాయకులు, యువకులు, పెద్ద ఎత్తున బంజారా సమాజ ప్రజలు పాల్గొన్నారు.

# తండా నుండి అమెరికా దాకా చెదరని బంజారా తీజ్ ఎమోషన్!



- **ఓల్డీలో పచ్చదనం.. బంజారా గుండెల్లో అస్తిత్వం.. దేవరకొండలో అంబరాన్నంటిన తీజ్ సంబరాలు**
- **తొమ్మిది రోజులు తల్లిలా పెంచి.. కన్నీళ్లతో సాగనంపే పండుగే తీజ్**
- **తండా నుంచి అమెరికా దాకా ఒకే పాట - దేవరకొండలో మార్మోగిన తీజ్ సంబరాల మీద స్పెషల్ స్టోరీ**

**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వద్య :** గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టేలా దేవరకొండ పట్టణంలో తీజ్ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. రామ్ రామ్ బంజారా సేవా సంఘ్ ఆధ్వర్యంలో స్థానిక టీటీడీ కళ్యాణ మండపంలో గత తొమ్మిది రోజులుగా నిర్వహించిన తీజ్ వేడుకలు బుధవారం అంబరాన్నంటాయి.

**మొలకలతో ముడిపడిన ఆచారం:**

బంజారా భాషలో తీజ్ అంటే గోధుమ మొలక. దీన్నే కజల్ తీజ్, శీతలా భవానీ తీజ్ అని కూడా అంటారు. పెళ్లికాని ఆడపిల్లలు తండా నాయక్ అనుమతితో వెదురు బుట్టల్లో గోధుమలు నాటి టోక్రీగా పిలుస్తారు. తొమ్మిది రోజులు ప్రాణంగా పెంచి, 9వ రోజు తీజ్ వాయా రోజున కన్నీళ్లతో నీటిలో కలిపే సంప్రదాయం బంజారాల్లో ఉంది. ఒకప్పుడు కేవలం తండాల్లోనే జరిగే ఈ పండుగ ఇప్పుడు హైదరాబాద్, వరంగల్, హన్మకొండ లాంటి సిటీల్లోనే కాకుండా అమెరికాలోని New Jerseyలో ROAR సంస్థ ఆధ్వర్యంలో, UKలో NBC-UK ఆధ్వర్యంలో, అలాగే కెనడా, ఆస్ట్రేలియా, దుబాయ్‌లో కూడా ఘనంగా జరుపుకోవడం విశేషం.

**దేవరకొండలో సందడి:**

ఈ వేడుకల్లో భాగంగా చిన్నారులు, యువతులు సంప్రదాయ కాళ్లీ, ఘాగ్రా, వెండి నగలతో ముస్తాబై టోక్రీ మొలకలను తలపై ఎత్తుకొని జానపద గీతాలు, నృత్యాలతో పట్టణ పురవీధుల్లో ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యా నాయక్, నేనావత్ కిషన్ నాయక్ హాజరయ్యారు. నిర్వాహకులు వారిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. బంజారా యువకులు ఎర్ర తలపాగాలతో, సేవాలాల్ మహారాజ్ జెండాలతో పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఇది కేవలం ఎంటర్టైన్మెంట్ కాదు.. ఇది బంజారా ఎమోషన్, అస్తిత్వం అని నిర్వాహకులు తెలిపారు.


# బడంగ్‌పేట్‌లో వైభవంగా శ్రీలక్ష్మి కన్వెన్షన్ హాల్ ప్రారంభం

- **అత్యాధునిక సౌకర్యాలతో శుభకార్యాలకు సరికొత్త వేదిక**
- **ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే నారాయణరెడ్డి, కేకే వై.టి. ఆచారి, నిర్వాహకులు సూరిశెట్టి శ్రీనివాస్, ఎండీ ఖాజా బి. వెంకట్, ఎండీ మూసా**

**మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం పరిధిలోని:** బడంగ్‌పేట్ ప్రాంత ప్రజలకు శుభకార్యాలు, వివాహ వేడుకలు, కుటుంబ సమ్మేళనాలు, ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలను నిర్వహించుకునేందుకు అత్యాధునిక సౌకర్యాలతో కూడిన మరో ప్రతిష్టాత్మక వేదిక అందుబాటులోకి వచ్చింది. బడంగ్‌పేట్‌లో ఏర్పాటు చేసిన సీ.కే.ఆర్-కే.టీ.ఆర్ శ్రీలక్ష్మి కన్వెన్షన్ హాల్ యూనిట్-4 ప్రారంభోత్సవ కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. కన్వెన్షన్ హాల్ ప్రారంభోత్సవానికి బడంగ్‌పేట్ ఎమ్మెల్యే నారాయణరెడ్డి, కేకే వై.టి. ఆచారి తదితర ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కన్వెన్షన్ హాల్‌ను పరిశీలించిన ప్రముఖులు అక్కడ ఏర్పాటు చేసిన ఆధునిక సౌకర్యాలను అభినందించారు. కార్యక్రమాన్ని నిర్వాహకులు సూరిశెట్టి శ్రీనివాస్, ఎండీ ఖాజా బి. వెంకట్, ఎండీ మూసా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

**అన్ని శుభకార్యాలకు అనువైన వేదిక**

శ్రీలక్ష్మి కన్వెన్షన్ హాల్ యూనిట్-4ను ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని విశాలమైన ప్రాంగణంతో తీర్చిదిద్దారు. వివాహాలు, నిశ్చితార్థాలు, రిసెప్షన్లు, పుట్టినరోజు వేడుకలు, కుటుంబ కార్యక్రమాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సామాజిక సమావేశాలు, వ్యాపార సమావేశాలు నిర్వహించుకునేందుకు అనువైన వసతులను ఏర్పాటు చేశారు. ప్రీమియం హాల్-1, ప్రీమియం హాల్-2తో పాటు అతిథులకు అనుకూలమైన వాతావరణం, విశాలమైన ప్రవేశ మార్గం, వాహనాల పార్కింగ్ సౌకర్యం, కార్యక్రమాలకు అనుగుణంగా అలంకరణ చేసుకునే అవకాశం వంటి సదుపాయాలను అందుబాటులోకి తీసుకొచ్చారు.





**పరిసర ప్రాంతాల ప్రజలకు ప్రయోజనం**

బడంగ్‌పేట్‌తో పాటు బాలాపూర్, మీర్‌పేట్, మహేశ్వరం, ఎల్బీనగర్ పరిసర ప్రాంతాల ప్రజలకు ఈ కన్వెన్షన్ హాల్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. శుభకార్యాల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా హాల్‌ను రూపొందించినట్లు చెప్పారు. కార్యక్రమానికి వచ్చే అతిథులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడంతో పాటు వేడుకలను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో ఆనందంగా నిర్వహించుకునేలా ఏర్పాట్లు చేసినట్లు వివరించారు.

**వేడుక అంటే జ్ఞాపకం**

“శుభకార్యం ఒక రోజు జరిగే కార్యక్రమం కావచ్చు.. కానీ ఆ వేడుకలో మిగిలే జ్ఞాపకాలు జీవితాంతం నిలిచిపోతాయి. అందుకే ప్రతి కుటుంబానికి ఆత్మీయత, సౌకర్యం, ఆనందాన్ని అందించేలా కన్వెన్షన్ హాల్‌ను తీర్చిదిద్దాం” అని నిర్వాహకులు తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా నాణ్యమైన సేవలను అందించడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలు తమ శుభకార్యాలను సౌకర్యవంతంగా నిర్వహించుకునేలా సహకారం అందిస్తామని తెలిపారు.

**నిర్వాహకుల కృషికి అభినందనలు**

శ్రీలక్ష్మి కన్వెన్షన్ హాల్ యూనిట్-4ను అందుబాటులోకి తీసుకురావడంలో సూరిశెట్టి శ్రీనివాస్, ఎండీ ఖాజా బి. వెంకట్, ఎండీ మూసా చేసిన కృషిని పలువురు అభినందించారు. బడంగ్‌పేట్ ప్రాంతంలో ప్రజల అవసరాలను గుర్తించి ఆధునిక సౌకర్యాలతో కన్వెన్షన్ హాల్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు, సామాజిక ప్రముఖులు, బంధుమిత్రులు, స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరై నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.

**ప్రజల వేడుకలకు కొత్త చిరునామా**

శ్రీలక్ష్మి కన్వెన్షన్ హాల్ యూనిట్-4 ప్రారంభంతో బడంగ్‌పేట్ ప్రాంతంలో శుభకార్యాలకు మరో ఆధునిక వేదిక అందుబాటులోకి వచ్చినట్లయింది. నూతన సౌకర్యాలు, విశాలమైన ప్రాంగణం, పార్కింగ్ వసతి, వివిధ రకాల కార్యక్రమాలకు అనుకూలమైన హాళ్లతో ప్రజలకు మరింత చేరువ కానుంది. “ప్రజల ఆనందంలో భాగస్వాములై.. ప్రతి శుభకార్యాన్ని మధుర జ్ఞాపకంగా మార్చడమే మా లక్ష్యం” అని నిర్వాహకులు సూరిశెట్టి శ్రీనివాస్, ఎండీ ఖాజా బి. వెంకట్, ఎండీ మూసా తెలిపారు.

# ఉద్యమకారులకు పెన్షన్ ఆదేశాలు రావడం చారిత్రాత్మకం



- **తొలి ఉద్యమకారుల విజయోత్సవ సభలో జస్టిస్ చంద్రకుమార్**

**భవిష్యత్తు ప్రజాపాలన / హిమాయత్ నగర్ :** న్యాయ రంగంలో హైకోర్టులది ప్రత్యేక పాత్ర అని,తెలంగాణ హైకోర్టు ఉద్యమకారులకు పెన్షన్ ఆదేశాలు జారీ చేయడం వారి త్యాగానికి ప్రతీక అని జస్టిస్ చంద్రకుమార్ అన్నారు. ప్రొఫెసర్ ననుమాస స్వామి అధ్యక్షత వహించిన తొలి ఉద్యమకారుల విజయోత్సవ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన ప్రసంగించారు. తెలంగాణ చరిత్రలో సాయుధ పోరాటం నుండి తెలంగాణ సాధన పోరాటం వరకు ఎన్నో పోరాటాలు సాగినా తెలంగాణ పోరాటం కోసం ఉద్యమించిన ఉద్యమ కారులకు హై కోర్ట్ న్యాయమే చేసిందన్నారు.తొలి ఉద్యమంలో పోలీసు కాలుపుల్లో 369 మంది చనిపోవడం మలి ఉద్యమంలో 1200 మంది ఆత్మబలి దానాలు చేసుకోవడం జరిగింది కానీ పోరాడిన ఉద్యమకారులకు ఏమి మేలు జరగలేదనిరాష్ట్రం ఏర్పడిందనేది వాస్తమే కానీ సత్యం కాదు.కానీ పెన్షన్ సాధించుకోవడం నిజమైన విజయ మన్నాడు పాశం యాదగిరి. హైకోర్టు నుండి ఆదేశాలు పొందిన ఉద్యమకారులకు హైడ్రా సేకరించిన భూములను కేటాయిస్తే ఉద్యమ కారుల త్యాగాలకు ప్రతిఫలం లభించిన ట్లైతదన్నారు మాడభూషి శ్రీధరా చార్యులు. ఆత్మీయ ప్రసంగంలో తెలంగాణ విట్టల్ మాట్లాడుతూ పోరాటానికి ఫలితంగానే సమున్నత న్యాయస్థానం 49 మంది తొలి తెలంగాణ ఉద్యమకారులకు పెన్షన్ ఆదేశాలు అందించడం ఒక చారిత్రక ఘట్టంగా నిలిచిందన్నారు. ఒకేఒక్కడు ననుమాసస్వామి న్యాయవాదిగా వాదించి ఉద్యమకారులకు పెన్షన్,భూమి,రిజర్వేషన్లు సాధించడం అపూర్వమైన విషయమన్నారు.మరో వక్త మంద ఐలయ్య మాట్లాడుతూ కాసు బ్రహ్మానందరెడ్డి పార్కులో తెలంగాణ అమరుల విగ్రహాలు స్థాపిస్తేనే నిజమైన నివాళి అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో 49 మంది పెన్షన్స్ పొందిన ఉద్యమకారులకు దుశ్శాసలువాలతో చీఫు అధినేత ననుమాస సుభాష్ కుమార్ దుశ్శాసలువాలతో సత్కరించారు.



## డయాబెటిస్ లేకపోయినా షుగర్ లెవల్స్ పెరుగుతాయా..

# నిపుణులు ఏం చెబుతున్నారు..?

భోజనం చేసిన తర్వాత రక్తంలో చక్కెర స్థాయిలు కొంత పెరగడం సహజమే. అయితే అది ఎంత మేర పెరిగింది, ఎంతసేపు ఎక్కువగా ఉంది, ఎంత తరచూ జరుగుతోంది, ఆ తర్వాత మళ్లీ సాధారణ స్థాయికి వస్తుందా అనే విషయాలను పరిశీలించడం ముఖ్యం. ఒక్కసారి బ్లడ్ షుగర్ పెరిగినంత మాత్రాన డయాబెటిస్ ఉందని నిర్ధారించలేం. ఆహారం, శారీరక శ్రమ, నిద్ర, ఒత్తిడి వంటి అనేక అంశాలు రక్తంలో గ్లూకోజ్ స్థాయిలని తాత్కాలికంగా ప్రభావితం చేస్తాయి. మనం కార్బొహైడ్రేట్లు ఉన్న ఆహారం తీసుకున్నప్పుడు జీర్ణవ్యవస్థ వాటిని గ్లూకోజ్‌గా విడగొడుతుంది. ఈ గ్లూకోజ్ రక్తంలోకి చేరడంతో బ్లడ్ షుగర్ పెరుగుతుంది. దీనికి ప్రతిస్పందనగా క్లోమం ఇన్సులిన్‌ను విడుదల చేస్తుంది. ఇన్సులిన్ రక్తంలోని గ్లూకోజ్‌ను కండరాలు, ఇతర కణజాలాల్లోకి చేరేలా చేస్తుంది. సాధారణంగా డయాబెటిస్ లేని వారిలో ఈ ప్రక్రియ కొంత సమయం తర్వాత రక్తంలో చక్కెరను సాధారణ స్థాయికి తీసుకువస్తుంది.

**ఆహారాలను బట్టి మార్పులు..**

అయితే ప్రతి ఆహారం రక్తంలో చక్కెరను ఒకే విధంగా పెంచదు. తెల్ల బియ్యం, ఆలుగడ్డలు, చక్కెర కలిగిన పానీయాలు, స్వీట్లు వంటి ఆహారాలు గ్లూకోజ్‌ను వేగంగా పెంచుతాయి. మరోవైపు కూరగాయలు, ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు, అధిక ఫైబర్ ఉన్న కార్బొహైడ్రేట్లతో కూడిన ఆహారం రక్తంలో గ్లూకోజ్ పెరుగుదల వేగాన్ని తగ్గిస్తుంది. తీసుకునే ఆహారం పరిమాణం కూడా ఇందులో కీలక పాత్ర పోషిస్తుంది. తీవ్రమైన ఒత్తిడి ఉన్న సమయంలో కూడా బ్లడ్ షుగర్ తాత్కాలికంగా పెరుగుతుంది.

# ‘టాక్సిక్’ దూకుడు..

## మధ్యాహ్నానికే ‘ధురంధర్‘ను దాటేసిన యశ్ మూవీ

యశ్ నటించిన ‘టాక్సిక్’కు ఆరంభంలో ఎదురైన విమర్శలు, ఆన్‌లైన్ ట్రోలింగ్ నేడు బాక్సాఫీసు ప్రభంజనానికి ఏమాత్రం అడ్డుకాలేదు. బుధవారం ఉదయం నుంచే సినిమా థియేటర్ల వద్ద సందడి కనిపించింది. మధ్యాహ్నానికి ముందే రణ్‌వీర్ సింగ్ ‘ధురంధర్’ తొలిరోజు భారత్‌లో నెట్ వసూళ్లను ‘టాక్సిక్’ దాటేసింది.

ఓనం సెలవును టార్గెట్ చేస్తూ ‘టాక్సిక్’ ప్రేక్షకుల ముందుకొచ్చింది. సినిమా హింస, రొమాంటిక్ సన్నివేశాలపై విడుదలకు ముందు చర్చ జరిగినా ప్రేక్షకుల స్పందన మాత్రం బలంగా కనిపించింది. ఉదయం షోలకే పలు ప్రాంతాల్లో థియేటర్లు కళకళలాడాయి.

‘సాక్‌నిల్క్’ లెక్కల ప్రకారం బుధవారం మధ్యాహ్నం 12.40 గంటలకు ‘టాక్సిక్’ ఇండియా నెట్ వసూళ్లు రూ.31.76 కోట్లకు చేరాయి. 9,003 షోల ద్వారా ఈ మొత్తం వచ్చింది. ఇండియా గ్రాస్ రూ.37.48 కోట్లుగా నమోదైంది.

కన్నడ 2డీ వెర్షన్ 77.69 శాతం ఆక్యుపెన్సీతో ముందుంది. తెలుగు వెర్షన్ 57.08 శాతం, తమిళం 45.25 శాతం, మలయాళం 40.13 శాతం, హిందీ




37.85 శాతం ఆక్యుపెన్సీ నమోదు చేశాయి.

రణ్‌వీర్ సింగ్ నటించిన ‘ధురంధర్’ తొలిరోజు ఇండియాలో రూ.28.60 కోట్ల నెట్, రూ.33.60 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించింది. ‘టాక్సిక్’ ఉదయం షోలతోనే ఆ మార్కును అధిగమించింది.

యశ్ ‘కేజీఎఫ్: చాప్టర్ 2’ తర్వాత వస్తున్న సినిమా కావడంతో దీనిపై భారీ అంచనాలు ఉన్నాయి. తొలి రోజు ప్రపంచవ్యాప్తంగా రూ.100–120 కోట్ల వసూళ్లు సాధించొచ్చని ట్రేడ్ వర్గాలు అంచనా వేశాయి. ఆ స్థాయికి చేరితే అతిపెద్ద ఇండియన్ ఓపెనర్లలో ఒకటిగా నిలుస్తుంది. రూ.100 కోట్ల మార్కును దాటితే ‘కేజీఎఫ్: చాప్టర్ 2’ తర్వాత ఆ ఘనత సాధించిన రెండో కన్నడ చిత్రంగా నిలుస్తుంది.



# గర్భంతోనూ జిమ్‌లో సమంత.

గర్భధారణ సమయంలో తన ఫిట్‌నెస్ రొటీన్ ఎలా మారిందో నటి సమంత వెల్లడించింది. జిమ్‌లో వర్కౌట్ చేస్తున్న ఫొటోలు, వీడియోలను సోషల్ మీడియాలో పంచుకుంది. ఇన్నాళ్లూ శరీరాన్ని మరింతగా శ్రమ పెట్టేలా శిక్షణ తీసుకున్నానని.. ఇప్పుడు శరీరం చెప్పేది వినడం నేర్చుకుంటున్నానని తెలిపింది.

సమంత ఎన్నో ఏళ్లుగా శక్తిని పెంచే వ్యాయామాలు చేస్తున్నట్లు చెప్పింది. గర్భధారణ సమయంలోనూ వ్యాయామం కొనసాగించేందుకు వైద్యుడి అనుమతి తీసుకున్నానని తెలిపింది. తన ట్రైనర్‌కు గర్భధారణ సమయంలో వ్యాయామాలపై ప్రత్యేక శిక్షణ ఉందని వెల్లడించింది. తన శరీరం, గత అనుభవం, గర్భధారణ పరిస్థితికి తగ్గట్టుగా వర్కౌట్స్‌లో మార్పులు చేసినట్లు వివరించింది.

ప్రతి ఒక్కరి గర్భధారణ ఒకేలా ఉండదని సమంత చెప్పింది. తన వర్కౌట్స్‌ను ఇతరులు అనుసరించొద్దని సూచించింది. వ్యాయామం చేసే ముందు వైద్యుడిని సంప్రదించాలని.. నిపుణులైన ట్రైనర్ సాయం తీసుకోవాలని కోరింది..తాను పంచుకున్న వీడియోలో ఛాతీకి సంబంధించిన వ్యాయామం చేసింది. అయితే గతంలోలా ఎక్కువ బరువు ఎత్తడంపై కాకుండా.. శరీరం ఇచ్చే సంకేతాలను గమనించడంపైనే ఇప్పుడు దృష్టి పెట్టినట్లు చెప్పింది. కొన్ని రోజులు వ్యాయామాన్ని తగ్గిస్తున్నానని తెలిపింది.

కొన్ని రోజులైతే వర్కౌట్ మొత్తం నేలపై పడుకోవడంతోనే పూర్తవుతోందని సమంత సరదాగా వ్యాఖ్యానించింది. ఇన్నేళ్లుగా తన శరీరాన్ని మరింత పని చేయడానికి సిద్ధం చేశానని.. ఇప్పుడు తక్కువ పని చేయమని శరీరం అడిగినప్పుడు దాన్ని గౌరవించడం నేర్చుకుంటున్నానని పేర్కొంది.

చిన్న ప్రాణాన్ని మోస్తున్న సమయంలో లక్ష్యాలు కూడా మారిపోతాయని సమంత అభిప్రాయపడింది. తన శరీరం ఇప్పటివరకు చేసిన పనుల్లో ఇదే అత్యంత బలమైన పని కావచ్చని పేర్కొంది. సమంత 2026 జూన్‌లో తన గర్భధారణ విషయాన్ని బహిరంగంగా వెల్లడించింది. భర్త రాజ్ నిడిమోరుతో కలిసి తొలి బిడ్డకు స్వాగతం పలకబోతున్నట్లు ప్రకటించింది.




# యంగ్ హీరోల కొత్త ట్రెండ్‌లోకి కార్తికేయ!

టాలీవుడ్‌లో హీరోలు కేవలం యాక్టింగ్‌కే రిమితం కాకుండా కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం వంటి విభాగాల్లోనూ తమదైన ముద్ర వేయాలని చూస్తున్న ట్రెండ్ క్రమంగా బలపడుతోంది. ఒకప్పుడు హీరోగా కెరీర్‌లో సెటిలైన తర్వాతే డైరెక్షన్ వైపు అడుగులు పడేవి. కానీ ఇప్పుడు యంగ్ హీరోలు తమకు నచ్చిన కథలను తామే చెప్పాలనే ఆలోచనతో కెమెరా వెనక్కి వెళ్లేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఈ మారుతున్న ట్రెండ్‌లో ఇప్పుడు కార్తికేయ కూడా చేరబోతున్నారనే వార్త ఆసక్తిని పెంచుతోంది. నటుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న కార్తికేయ, ఇకపై కేవలం హీరోగా మాత్రమే కాకుండా సినిమా మేకింగ్‌లోని ఇతర విభాగాలపైనా దృష్టి పెట్టబోతున్నారనే డిస్కషన్ మొదలైంది. ముఖ్యంగా కథను సెలెక్ట్ చేసుకోవడం నుంచి దాన్ని తెరపైకి తీసుకురావడం వరకు మొత్తం క్రియేటివ్ రెస్పాన్సిబులిటీ తీసుకోవాలనే ఆలోచన యంగ్ హీరోల్లో పెరుగుతున్న నేపథ్యంలో కార్తికేయ డెసిషన్ కూడా అదే దిశలో కనిపిస్తోంది. ఇప్పటికే టాలీవుడ్‌లో నటుల నుంచి డైరెక్టర్లుగా మారిన ఉదాహరణలు చాలానే ఉన్నాయి. ఎన్టీఆర్, కృష్ణ, విజయ నిర్మల వంటి దిగ్గజాల నుంచి అవసరాల శ్రీనివాస్, విశ్వక్‌సేన్ వంటి సమకాలీన నటుల వరకు పలువురు యాక్టింగ్‌తో పాటు దర్శకత్వ బాధ్యతలు కూడా చేపట్టారు. అయితే ప్రస్తుత తరం హీరోలలో ఈ ఆలోచనకు మరో కొత్త కోణం కనిపిస్తోంది. తమ మార్కెట్‌కు తగ్గ కథ కోసం ఎదురు చూడటం కంటే, తమకు నమ్మకం ఉన్న కథను తామే డెవలప్ చేసి ఆడియన్స్ ముందుకు తీసుకురావాలనే ప్రయత్నం పెరుగుతోంది. దీనికి మరిన్ని ఎగ్జాంపుల్స్ కూడా కనిపిస్తున్నాయి. ఆల్రెడీ కిరణ్ అబ్బవరం డైరెక్టర్ గా మారి సినిమా చేస్తుండగా, ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని కూడా ఇదే బాటలో వెళ్తూ, తన స్వీయ దర్శకత్వంలో నటిస్తున్నారు. సుమారు రెండు దశాబ్దాల నటనా ప్రయాణం తర్వాత రామ్ డైరెక్షన్ లోకి అడుగుపెడుతున్నారు. యాక్టర్ గా సంపాదించిన ఎక్స్‌పీరియెన్స్‌ను ఇప్పుడు డైరెక్టర్ గా ఉపయోగించుకోవాలనే ప్రయత్నం ఈ మారుతున్న ఆలోచనా విధానానికి అద్దం పడుతోంది.

# కృతి సనన్ డ్రెస్‌పై దుమారం..

## రాఖీ యాడ్ ను వెనక్కి తీసుకున్న జ్యువెల్లరీ బ్రాండ్



ప్రముఖ జ్యువెలరీ బ్రాండ్ ‘జీవ‘ తన రక్షాబంధన్ వాణిజ్య ప్రకటనను అన్ని మీడియా వేదికల నుంచి ఉపసంహరించుకుంది. బాలీవుడ్ నటి కృతి సనన్ నటించిన ఈ యాడ్‌లో ఆమె ధరించిన దుస్తులు, ప్రచార కాన్సెప్ట్‌పై తీవ్ర విమర్శలు వెల్లువెత్తడంతో సంస్థ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ వివాదంపై ‘జీవ‘ బుధవారం ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఒక ప్రకటన విడుదల చేసింది. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల పట్ల తమకు అపారమైన గౌరవం ఉందని సంస్థ పేర్కొంది. కుటుంబ సభ్యులతో కలిసి పండుగ జరుపుకోవడంతో పాటు, పెంపుడు జంతువులతోనూ ఆ అనుబంధాన్ని పంచుకోవాలనే ఉద్దేశంతోనే ఈ ప్రచారాన్ని రూపొందించినట్లు వివరించింది. అయితే, ఇది అనుకోకుండా కొందరి మనోభావాలను దెబ్బతీసిందని అంగీకరించింది. అందరి అభిప్రాయాలను గౌరవిస్తూ సదరు ప్రకటనను ఉపసంహరించుకుంటున్నట్లు వెల్లడించింది.సుమారు 36 సెకన్ల నిడివి ఉన్న ఈ వీడియోలో కృతి సనన్, బ్రాలెట్ తరహా బ్లౌజ్‌తో కూడిన ఇండో–వెస్ట్రన్ దుస్తుల్లో కనిపించారు. తన సోదరుడికి, ఒక పెంపుడు శునకానికి ఆమె రాఖీ కడుతున్నట్లు అందులో చూపించారు. ఆమె వస్త్రధారణతో పాటు, రక్షాబంధన్ సంప్రదాయంలో పెంపుడు జంతువును భాగం చేయడంపై సామాజిక మాధ్యమాల్లో అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి.ఈ ప్రకటనపై నటి, బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ ఘాటుగా విమర్శలు గుప్పించారు. ‘లోదుస్తులు ధరించి సోదరుడికి రాఖీ కడతారా?‘ అని ప్రశ్నిస్తూ, ఇది ఉద్దేశపూర్వకంగా అసభ్యంగా ఉందని వ్యాఖ్యానించారు. నెటిజన్ల నుంచి కూడా పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో, సదరు జ్యువెల్లరీ బ్రాండ్ ఈ ప్రకటనను వెనక్కి తీసుకుంది.

# గోల్డెన్ గ్లోబ్ అవార్డును పగలగొట్టి అబద్ధం చెప్పా: ఇయాన్ మెక్‌కెల్లెన్



దిగ్గజ నటుడు సర్ ఇయాన్ మెక్‌కెల్లెన్ తన కెరీర్‌లో అందుకున్న ఏకైక గోల్డెన్ గ్లోబ్ అవార్డుకు సంబంధించి తాను చెప్పిన ఒక అబద్ధాన్ని తాజాగా వెల్లడించారు. ప్రమాదవశాత్తు ఆ పురస్కారం మెమొంటో విరిగిపోవడంతో, అది కనిపించడం లేదని నిర్వాహకులకు అబద్ధం చెప్పినట్లు ఆయన అంగీకరించారు. 1997లో “రస్పుటిన్: డార్క్ సర్వెంట్ ఆఫ్ డెస్టినీ“ చిత్రంలో అద్భుత నటనకు గానూ మెక్‌కెల్లెన్ ఉత్తమ సహాయ నటుడిగా గోల్డెన్ గ్లోబ్ అవార్డును దక్కించుకున్నారు. త్వరలో ప్రసారం కానున్న ‘టీ విత్ జూడీ డెంజ్ ఫీచరింగ్ సర్ ఇయాన్ మెక్‌కెల్లెన్‘ అనే ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ఈ ఆసక్తికర సంఘటనను గుర్తుచేసుకున్నారు. దీనికి సంబంధించిన ఒక వీడియో క్లిప్ ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది.“ఆ గోల్డెన్ గ్లోబ్ ప్రతిమను ఎలా తయారు చేశారో తెలుసుకోవాలనే కుతూహలంతో దాని కింద ఉన్న ఒక స్క్రూను విప్పాను. వెంటనే ఆ పురస్కారం ముక్కలైపోయింది. దాన్ని నేను తిరిగి అమర్చలేకపోయాను. అదే సమయంలో నా పేరును ఆ ప్రతిమపై చెక్కడం కోసం దానిని తిరిగి పంపాలని నిర్వాహకులు కోరారు. దాంతో అది కనిపించడం లేదని వారికి అబద్ధం చెప్పాల్సి వచ్చింది“ అని మెక్‌కెల్లన్ వివరించారు.మెక్‌కెల్లెన్ తన సుదీర్ఘ కెరీర్‌లో అందుకున్న ఏకైక గోల్డెన్ గ్లోబ్ పురస్కారం ఇదే కావడం విశేషం. ఇదే కార్యక్రమంలో పాల్గొన్న మరో ప్రముఖ నటి డేమ్ జూడీ డెంజ్ కూడా తన ఆస్కార్ అవార్డుకు సంబంధించిన ఒక పొరపాటును పంచుకున్నారు. స్కై ఆర్ట్స్ ఛానల్‌లో ఈ కార్యక్రమం త్వరలో ప్రసారం కానుంది.



# నా అంత సాధించాక మాట్లాడండి..

## శత్రువులకు క్వీన్ మాస్ వార్నింగ్!

నటి, బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ తనపై విమర్శలు గుప్పిస్తున్న పలువురు బాలీవుడ్ ప్రముఖులపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సోమవారం స్టిల్ ఫోటోగ్రాఫర్లతో మాట్లాడిన కంగన .. కెరీర్‌లో ఎలాంటి విజయం సాధించని వారు తనకు నీతులు చెప్పాల్సిన అవసరం లేదని తేల్చి చెప్పారు. గత కొన్ని నెలలుగా తనపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న తోటి నటీనటులు, ప్రముఖులకు గట్టి కౌంటర్ ఇచ్చారు. ఆశుతోష్ రాణా, సోనూ సూద్, రాఖీ సావంత్, తాప్సీ పన్నులను పేరుపేరునా ప్రస్తావిస్తూ కంగనా అసహనం వ్యక్తం చేశారు. నన్ను కుక్కలా మొరుగుతానని ఆశుతోష్ రాణా అంటారు. ఎలా నడుచుకోవాలో నేర్చుకోవాలని సోనూ సూద్ సలహాలు ఇస్తారు. రాఖీ సావంత్ నా వ్యక్తిత్వాన్ని ఉద్దేశించి అసభ్యకర వ్యాఖ్యలు చేస్తుంది. ఇక తాప్సీ పన్ను అయితే నా తల్లిదండ్రులు.. నా పెంపకం.. నా నేపథ్యాన్ని వరుసగా అవమానిస్తూనే ఉంది! అని కంగనా మండిపడ్డారు తమ కెరీర్‌లో తాను సాధించిన విజయంలో కనీసం 1 శాతం కూడా సాధించలేని వారి ఉచిత సలహాలు వినేందుకు తాను సిద్ధంగా లేనని కంగనా స్పష్టం చేశారు. నా లైఫ్‌లో నేను సాధించిన విజయంలో ఒక శాతం కూడా సాధించని వారి జ్ఞానాన్ని నేను వినను. పరిశ్రమలో విఫలమై.. ఆదరణ లేని కొందరు వ్యక్తులు ఎప్పుడూ నన్ను తిడుతూనే ఉంటారు. వారు మీడియా దృష్టిని ఆకర్షించడానికే ఇదంతా చేస్తున్నారు. ముందు నా స్థాయికి ఎదగండి.. ఆ తర్వాత మాట్లాడండి. నాకంటే ఎక్కువ విజయం సాధించిన వారు చెబితేనే నేను వింటాను.. ఇక సహించేది లేదు! అని వ్యాఖ్యానించారు.జెన్ జెడ్ .జంతర్ మంతర్ వద్ద జరిగిన విద్యార్థుల నిరసనలపై కంగనా చేసిన కామెంట్లు తీవ్ర వివాదాస్పదమైన సంగతి తెలిసిందే. ఆ సమయంలో కొంతమంది యువకులను, మహిళలను –జనరేషన్ గట్టర్– అని కంగనా సంబోధించడాన్ని సోనూ సూద్ తప్పుపట్టారు. అదేవిధంగా తాప్సీతోనూ కంగనకు పాత విభేదాలు మళ్లీ మొదలయ్యాయి. గతంలో 2014లోనే భారత్‌కు నిజమైన స్వాతంత్ర్యం వచ్చిందని కంగనా అన్న మాటలపై రాఖీ సావంత్ పంచ్ లు విసిరారు.

Edited,Printed,Published and Owend by CHITLA DIVYA ,Printed at POTHUGANTI RACHANA , G2, TSRINIVAS, ROAD NO : 4 , RANGAREDDY , Hyderabad- 500035 . Published at H.NO : 177/P , PLOT NO : 402 ANJAMMA RESIDENCY , MANIKONDA , Hyderabad - 500089, Telangana. Editor : CHITLA VIJAYKUMAR REDDY , RNI : TGTEL/26/A0153 e-mail : bhavishyatprajapalana@gmail.com , Cell : 81061 86888